


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 23 ఫిబ్రవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 120

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ చతుర్దశి మ.3.19, ఆశ్లేష రా.7.22 వర్జ్యం ఉ.7.21 నుంచి 9.05 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.49 నుంచి 9.35 వరకు తిరిగి మ.12.38 నుంచి 1.24 వరకు

## రైతు సంక్షేమమే
# మా లక్ష్యం

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ


5లో

- చెరుకు కొనుగోలు ధరల పెంపు ● కేంద్ర మంత్రి వర్గం ఆమోదం
- వ్యవసాయం కర్షకులకు లాభసాటిగా మారాలి ● దేశ వ్యాప్త అన్నదాతల డిమాండ్‌లను పరిష్కరిస్తాం ● కేంద్ర నిర్ణయంతో కోట్లాది మంది రైతులకు ప్రయోజనం

దేశంలోని రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. చెరకు కొనుగోలు ధరల పెంపుదలకు కేంద్ర మంత్రివర్గం నుంచి ఆమోదం లభించిన నేపథ్యంలో మోదీ ఈ విధంగా వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్నదాతలకు సంబంధించి ప్రతి డిమాండ్‌ను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ నేపథ్యంలోనే చరిత్రాత్మక నిర్ణయం వెలువడింది. చెరకు కొనుగోలు ధర పెంపునకు ఆమోదం లభించింది. దీంతో కోట్లాది మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది అని మోదీ పోస్టు చేశారు ఈ పెంపుదలతో కోట్లాది మంది చెరకు రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.

## పుతిన్ లాంటి వారితోనే
# అణుయుద్ధం





- అమెరికా అధ్యక్షుడు బైడెన్ తీవ్ర వ్యాఖ్యలు ● ప్రతిపక్ష నాయకుడు నావల్‌నీ నన్ను బాధ్యుడిని చేయటమేంటి
- అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ భగ్గుమన్న బైడెన్

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి నోరు జారారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ( ను అసభ్య పదజాలంతో దూషించారు. ఆయన వల్ల అణుయుద్ధం రూపంలో మానవాళి మనుగడకు ముప్పు పొంచి ఉందన్నారు. బుధవారం శాన్‌ఫ్రాన్సిస్కోలో విలేకరుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు.

వివరాలు-6లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు


5లో

- 535 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 162 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 3 శాతానికి పైగా లాభపడ్డ హెచ్‌సీఎల్

## చంద్రబాబును అన్యాయంగా జైల్లో పెట్టారు


2లో

- మనస్తాపంతో ఆయన అభిమానుల గుండెలు ఆగాయి ● బాధిత కుటుంబ సభ్యుల ఓదార్చేందుకే నిజం గెలవాలి కార్యక్రమం

## మేడారం జాతరకు గుర్తింపు సాధ్యం కాదు


3లో

- మేడారం జాతరకు వచ్చిన కిషన్ రెడ్డి ● సమ్మక్క-సారలమ్మల దర్శనం ● నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పణ ● జాతీయ పండుగ విధానం ఎక్కడా లేదని వెల్లడి

## మేడారంలో కీలక ఘట్టం : మంత్రి సీతక్క


3లో

- చిలకలగుట్ట దిగిన సమ్మక్క ● భక్తులతో కిటకిటలాడుతున్న మేడారం జాతర ● చిలకలగుట్ట దిగి గద్దెల వద్దకు బయలుదేరిన సమ్మక్క ● వనం వీడి జనంలోకి వచ్చిన సమ్మక్కకు స్వాగతం పలికిన మంత్రి

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## తాగునీటి ఎద్దడికి చెక్


3లో

- వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా కార్యాచరణ ప్రణాళిక ● నాగార్జున సాగర్ నుంచి ఏపీ సాగు నీటికి నీరు తరలించకుండా చూడాలి ● అవసరమైన తాగు నీటి విడుదలకు కేఆర్ఎంబికి లేఖ రాయండి
- పంచాయతీరాజ్, పట్టణాభివృద్ధి, పురపాలక,నీటిపారుదల ● శాఖలు కలిసి పని చేయాలి ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## రెవిన్యూ శాఖకు మంత్రి షాక్


3లో

- సచివాలయ విభాగంలో మంత్రి పొంగులేటి ఆకస్మిక తనిఖీ ● సమయపాలన పాటించని సిబ్బందిపై గుస్సా
- అలక్ష్యం చేస్తే చర్యలు తప్పవు అంటూ హెచ్చరిక

## మరో రెండింటికి
# సర్కారు పచ్చజెండా

- గ్యారంటీలకు రంగం సిద్ధం ● 27 లేదా 29వ తేదీన ప్రారంభం
- గృహ జ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలకు ఏర్పాట్లు ● విధి విధానాలపై కేబినేట్ సబ్ కమిటీతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

గృహ జ్యోతి, రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకు వెంటనే సన్నాహాలు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27వ తేదీ లేదా 29వ తేదీన ఈ రెండు పథకాలను ప్రారంభించాలని సూచనప్రాయంగా నిర్ణయించారు.


3లో

## అంతా ఇంతే!




అది కట్ చేస్తే మన ఉద్యోగం 'కట్' అవుతుందట

## మెగా డీఎస్సీతో దగా

- ముఖ్యమంత్రి, మంత్రులు సచివాలయానికి ఎందుకు రారు
- జగన్ వైఎస్ఆర్ వారసుడినని ఎలా ప్రకటించుకుంటారు?
- వైఎస్ వారసత్వం అంటే ఇదేనా ● ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ● కాంగ్రెస్ చలో సెక్రటేరియట్‌లో ఉద్రిక్తత
- మెగా డీఎస్సీకి మద్దతుగా ఛలో సెక్రటేరియట్ చేపట్టిన ఏపీ కాంగ్రెస్ ● కరకట్ట వద్ద వైఎస్ షర్మిల అరెస్ట్



7లో

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు


3లో

- సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం వేగవంతం చేయాలి
- కొత్తగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించేందుకు టెక్నికల్ కమిటీని నియమించాలి : మంత్రి దామోదర్ రాజనర్సింహ

## త్వరలో ఉమ్మడి మేనిఫెస్టో

- టీడీపీ-జనసేన కలయికను ఓర్వలేక జగన్ రెడ్డి దుష్ప్రచారం
- ఇరుపార్టీల నేతలు, కార్యకర్తలు అధికార పార్టీ దుష్ప్రచారాలు సమర్థవంతంగా తిప్పికొట్టాలి ● ప్రజల కోసం రాష్ట్రం కోసమే టీడీపీ-జనసేనలు కలిశాయనే వాస్తవం గుర్తెరిగి సంయమనంతో వ్యవహరించాలి ● టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు

నేడు టీడీపీ-జనసేన రాష్ట్రస్థాయి తొలి సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. సమావేశంలో పలు అంశాలపై చర్చ జరిగింది.


2లో

## నీటి వాటాలో రాజీపడం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్: కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో మనకు తీవ్ర అన్యాయం జరగడానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాకు రావాల్సిన వాటా విషయంలో రాజీపడేది లేదని మంత్రి జూపల్లి స్పష్టంచేశారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటా గురించి సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడుతుందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యమని, మన ప్రాజెక్టు ను కేఆర్ఎంబీకి అప్పగించబోమని అసెంబ్లీ తీర్మానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కృష్ణా జలాల వాటాను 299: 512 టీఎంసీలుగా 2015 నుంచి 2023 వరకు ఒప్పుకొని ఇప్పుడు తాము చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు 50:50 నీటి వాటాపై పోరాడాలని మాకు నీతులు చెవుతున్నారని ధ్వజమెత్తారు. ఏపీ కేటాయింపును మించి వాడుకుందని, ఈ 299 టీఎంసీలను కూడా తొమ్మిదిన్నర ఏండ్లలో ఏ సంవత్సరం కూడా పూర్తిగా వినియోగించు కోలేకపోవడానికి గత ప్రభుత్వం కారణం కాదా అని ప్రశ్నించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో మన రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరగడానికి కారణం కేసీఆరేనని మంత్రి జూపల్లి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎక్కువ నీళ్లు వాడుకుంటున్నా.. అప్పట్లో కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. రైతులపాలిట కేసిఆర్, ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నేతలు ద్రోహులుగా నిలిచిపోతారని విమర్శించారు. కృష్ణా జలాల వినియోగ సామర్థ్యం పెంచటంలో గత కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల దక్షిణ తెలంగాణ దారుణంగా మోసపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధుల కేటాయింపులోనూ వివక్ష చూపారని, ఇతర ప్రాజెక్ట్ ల కింద కాలువల పనులను చేపట్టకపోవడం, ప్రాజెక్టులను పూర్తిచేయకపోవడం మూలంగా జిల్లా ప్రజలకు సాగునీరు ఇస్తామన్న ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయని దుయ్యబట్టారు. కాల్వలు, పిల్ల కాల్వల పనులను కూడా పూర్తి చేయలేద్ని, ఇప్పటివరకు చివరి ఆయకట్టుకు నీరందించలేకపోయారని అన్నారు. చేసిందంత చేసి బీఆర్ఎస్ నేతలు ఉమ్మి పాల్మూర్ జిల్లా సాగునీటిపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు.



# త్వరలో ఉమ్మడి మేనిఫెస్టో

**● టీడీపీ-జనసేన కలయికను ఓర్వలేక జగన్ రెడ్డి దుష్ప్రచారం ● ఇరుపార్టీల నేతలు, కార్యకర్తలు అధికార పార్టీ దుష్ప్రచారాలు సమర్థవంతంగా తిప్పికొట్టాలి ● ప్రజలకోసం..రాష్ట్రం కోసమే టీడీపీ-జనసేనలు కలిశాయనే వాస్తవం గుర్తెరిగి సంయమనంతో వ్యవహరించాలి ● 28న తాడేపల్లి గూడెం సమీపంలో ఇరుపార్టీలు భారీ స్థాయిలో ఉమ్మడి సభ ● సభకు రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి జగన్ రెడ్డి వెన్నులో వణుకు పుట్టించాలి ● టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు**



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : నేడు టీడీపీ-జనసేన రాష్ట్రస్థాయి తొలి సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. సమావేశంలో పలు అంశాలపై చర్చ జరిగింది. దేశ చరిత్రలో తొలిసారి ఇంత చెత్త ముఖ్యమంత్రిని, ఇంత దుర్మార్గమైన ముఖ్యమంత్రిని చూస్తున్నామని సమావేశంలో పాల్గొన్న నేతలందరూ అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచే జగన్ ఒక సైకోలా వ్యవహరిస్తూ రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశాడు. మొత్తం వ్యవస్థల్ని నాశనం చేశాడు. రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులు, ప్రజలు స్వేచ్ఛగా వ్యవహరించకుండా నియంత్రత్వ చర్యలకు పాల్పడ్డాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలపై దాడులకు పాల్పడి, వారి ఆస్తులు దోచుకొని, తిరిగి వారిపైనే తప్పుడు కేసులుపెట్టించి చిత్రహింసలకు గురిచేశాడు. తన అరాచకత్వాన్ని ప్రశ్నించిన వారిని చంపించాడు. ఈ పరిస్థితులన్నీ చూశాక తెలుగుదేశంపార్టీ జనసేన 5 కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జగన్ రెడ్డికి వ్యతిరేకంగా చేతులు కలిపాయి. జగన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి కాకూడదు అన్న ఉద్దేశంతోనే రెండుపార్టీలు కలిసి ముందు కు సాగుతున్నాయి. ఈ ముఖ్యమంత్రి, ఈ ప్రభుత్వం చేస్తున్న దమనకాండపై ఇరుపార్టీలు ఎప్పటినుంచో కలిసి పోరాడుతున్నాయన్నారు.

***28న తాడేపల్లిగూడెం పక్కనున్న పత్తిపాడులో ఇరుపార్టీల ఉమ్మడిసభ :*** త్వరలోనే రాష్ట్రంలో ఎన్నికల సంగ్రామం మొదలవుతోంది. ఈ నేపథ్యంలో ఇరుపార్టీల అధినేతలు రాష్ట్రప్రజలకు ఒక ఉమ్మడి సందేశం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. దానిలో భాగంగా రాష్ట్రచరిత్రలో గతంలో ఎన్నడూ జరగనివిధంగా నభూతో అన్న రీతిలో ఈ నెల 28వ తేదీన తాడేపల్లి గూడెం పక్కన పత్తిపాడు గ్రామంలో తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి సభను నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చాము. ఈ సభ నిర్వహణకు ఇరుపార్టీల నేతలం అంగీకరించాం. ఇరుపార్టీల వైపు నుంచి మొత్తం 12 మంది సభ్యులు సభా నిర్వహణ ఏర్పాట్లు చేస్తారు. ఈ సమావేశానికి తరలి రావాలని టీడీపీ-జనసేన కుటుంబ సభ్యులకు, జగన్ రెడ్డి బాధితులైన రాష్ట్ర ప్రజలకు ఆహ్వానం పలుకుతున్నాం. భారీసంఖ్యలో తరలివచ్చి, సభను విజయవంతం చేయాలని, మన రెండు పార్టీల సభతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు పుట్టేలా చేయాలని కోరుతున్నాం. టీడీపీ జనసేన ఉమ్మడి మేనిఫెస్టో, సీట్ల కేటాయింపుపై ఇరుపార్టీల అధినేతలే త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తారు. ఇరుపార్టీల సమన్వయ సమావేశంలో టీడీపీ-జనసేన పార్టీల కలయికను స్వాగతిస్తూ, జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం మీడియాపై చేస్తున్న దాడుల్ని నిరసిస్తూ తీర్మానం చేశారు. టీడీపీ జనసేన ఉమ్మడి మేనిఫెస్టోపై కూడా ఇరుపార్టీల అధ్యక్షులు వీలైనంత త్వరలోనే ప్రకటన చేస్తారు. ఇక సీట్ల సర్దుబాటుపై కూడా టీడీపీ జనసేన పార్టీల అధినేతలే అంతిమంగా నిర్ణయిస్తారు. వారి నుంచి ఉమ్మడి ప్రకటన వెలువడే వరకు ఇరుపార్టీల నేతలు, కార్యకర్తలు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కలిసి పనిచే యాలని కోరుతున్నాం. మాకూటమి ఏర్పాటును జీర్ణించుకోలేకనే సీట్ల కేటాయింపులో అభిప్రాయబేధాలు ఉన్నట్టు టీడీపీ-జనసేన పార్టీల మధ్య తగవులు పెట్టడానికి జగన్ రెడ్డి, అతని నీలి..కూలిమీడియా ప్రయత్నిస్తున్నాయి. ఈ వాస్తవాన్ని ఇరుపార్టీల శ్రేణులు గ్రహించి, జాగరూకతతో వ్యవహరించాలని, అధికారపార్టీ దుష్ప్రచారాలు నమ్మి ఆవేశకావేశాలకు లోనుకావద్దని కోరుతున్నాం. చంద్రబాబు పవన్ కల్యాణ్ లు 5 కోట్లమంది ప్రజల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని పనిచేస్తున్నారనే వాస్తవాన్ని అంద రూ గ్రహించాలి. ఈ సమావేశంలో టీడీపీ జనసేన కలయికను స్వాగతిస్తూ ఒక తీర్మానం చేస్తే, జగన్మోహన్ రెడ్డి అతని ప్రభుత్వం మీడియాపై చేస్తున్న దాడుల్ని నిరసిస్తూ, ప్రజలకోసం రాష్ట్రభవిష్యత్ కోసం పాటుపడుతున్న మీడియాసంస్థలకు , ప్రజలకు అండగా నిలవాలని మరో తీర్మానం చేశాం. జగన్ రెడ్డి మీడియాపై చేస్తున్న దాడి, ముమ్మాటికీ ప్రజాస్వామ్యంపై చేస్తున్న దాడే. మరలా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడే వరకు, రామరాజ్యం వచ్చేవరకు ప్రజలందరూ టీడీపీ-జనసేన పక్షానే నిలవాలని అచ్చెన్నాయుడు కోరారు.

## ఓటు చీలనివ్వకూడదనే పొత్తులు

### జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి :ప్రతిపక్ష ఓటు చీలనివ్వకూడదనే ఉద్దేశ్యంతో పొత్తులు పెట్టుకున్నామని జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. సమన్వయం లోపం లేకుండా రెండు పార్టీలు ఎన్నికలు వెళ్లబోతున్నాయని అన్నారు. టీడీపీ - జనసేన పార్టీలు కలిసి పని చేయాల్సి ఉంటుందని, అవసరమైతే త్యాగాలు కూడా చేయక తప్పదని చంద్రబాబు - పవన్ సూచిస్తున్నారని ప్రస్తావించారు. ఈ నెల 28వ తేదీన జరిగే సభ ఉమ్మడి సభలో రెండు పార్టీల నేతలు పాల్గొంటారని, బై బై వైసీపీ అనేది ఓ నినాదంగా మారాలని కేడర్‌కు సూచించారు. రెండు నెలల్లో వైసీపీ విముక్త రాష్ట్రంగా మారుతుందని నాదెండ్ల మనోహర్ ఆశాభావం వ్యక్తం చేశారు. యువత, మహిళలు, రైతులకు సంబంధించిన ముఖ్యమైన అంశాలతో కూడిన మేనిఫెస్టో రూపొందిస్తామని, అభ్యర్థుల విషయంలో త్వరలోనే క్లారిటీ వస్తుందని తెలిపారు. రెండు పార్టీల మధ్య ఎలాంటి గ్యాప్ లేదని, జరగాల్సిన కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయని ఆయన క్లారిటీ ఇచ్చారు.

### పాఠ్య ప్రణాళికలు కలిగి ఉంటే

## బోధనలో నూతనత్వం



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని 1000 ప్రభుత్వ పాఠశాలలల్లో సీబీఎస్ఈ అమలు అవుతుందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గురువారం సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయంలో సీబీఎస్ఈ పదో తరగతి పాఠ్య ప్రణాళిక మాడ్యూళ్లు (కరదీపికలు) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ సీబీఎస్ఈ నిబంధనల ప్రకారం రూపొందించిన పాఠ్యప్రణాళికలు కలిగి ఉంటే బోధనలో నూతనత్వం సంతరించుకుంటుందన్నారు. ఈ పాఠ్య ప్రణాళికలు 2020 నాటి జాతీయ విద్యా విధానంని సమర్థవంతంగా అమలు చేయడానికి నిర్మాణాత్మక బోధనా సూత్రాల ఆధారంగా రూపొందించారని అన్నారు. జాతీయ పాఠ్యప్రణాళిక ఫ్రేమ్‌వర్క్ పాఠశాల విద్యలో వివరించిన పాఠ్య లక్ష్యాలు, సామర్థ్యాలు, అభ్యాసన ఫలితాలను ప్రతిబింబించేలా ఈ పాఠ్యప్రణాళికలు ఉన్నాయన్నారు. ఈ మాడ్యూళ్లను అభివృద్ధి చేయడానికి (సెంటర్ ఫర్ రిసెర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీస్) సహకారమందించినందుకు ఆ బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్, ఇంటర్మీడియెట్ కమీషనర్ సెక్రటరీ సౌరభ్ గౌర్ , సెంటర్ ఫర్ రిసెర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీస్ స్టేట్ లీడ్ ఉషాకుమారి, మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ మార్తాల వెంకటకృష్ణారెడ్డి, పాఠశాల విద్య డైరెక్టర్ పి.పార్వతి, సమగ్ర శిక్షా ఏఎస్పీడీ డా. కె.వి శ్రీనివాసులురెడ్డి, ఏపీఆర్ఈఐ సొసైటీ కార్యదర్శి నరసింహారావు, పదో తరగతి పరీక్షల విభాగం సంచాలకులు దేవానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్దిష్ట అభ్యసన వైకల్యం కోసం ఛేంజ్‌ఇంక్ సంస్థతో ఒప్పందం : సహిత విద్యలో భాగంగా ఆర్పీడబ్ల్యూడీ (రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజబిలిటీస్)- 2016 ప్రకారం 21 రకాల వైకల్యాలను గుర్తించి ప్రత్యేక అవసరాల గల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. పిల్లల్లో వైకల్యాలను గుర్తించడానికి కష్టతరమైన నిర్దిష్ట అభ్యసన వైకల్యం (స్పెసిఫిక్ లెర్నింగ్ డిజిబిలిటీ) కోసం ఛేంజ్‌ఇంక్ సంస్థతో ఒప్పందం గురువారం సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సమక్షంలో మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ శోభిక ఎస్.ఎస్, ఛేంజ్‌ఇంక్ సంస్థ ప్రతినిధి పూర్ణిత నంబియార్ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నారు.

# చంద్రబాబును అన్యాయంగా జైల్లో పెట్టారు

**● మనస్తాపంతో ఆయన అభిమానుల గుండెలు ఆగాయి ● బాధిత కుటుంబ సభ్యుల ఓదార్చేందుకే నిజం గెలవాలి కార్యక్రమం ● చేయి చేయి కలిపి తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళ్లాలి ● వారు కష్టాల్లో ఉంటే ఎంతదూరమైనా వెళ్తా ● ఓటింగ్ పారదర్శకంగా జరిగేలా చూసుకోవాలి ● వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో మనం గెలుస్తాం ● చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి**



చిత్తూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అన్యాయంగా 53 రోజులు జైల్లో పెట్టారని ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఆరోపించారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా పాకాల మండలం దామలచెరువుకు నారా భువనేశ్వరి చేరుకున్నారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆయన సతీమణి పులివర్తి సుధారెడ్డి, తనయుడు పులివర్తి వినీల్, తెలుగుదేశం, జనసేన పార్టీ నేతలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. దామలచెరువు మొదటి క్రాస్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నారా భువనేశ్వరి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్యాయంగా చంద్రబాబు నాయుడును జైల్లో పెట్టారని, బెయిల్ పై బయటకు వచ్చినప్పటి నుంచి ఒక్క ఆధారాన్ని కూడా బయటపెట్టలేక పోయారని పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ తో చాలా మంది ఆయన అభిమానులు మనస్తాపం చెందారన్నారు. కొందరి గుండెలు ఆగాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పటానికి నిజం గెలవాలి కార్యక్రమం చేపట్టానన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఈ 5సంలుగా బాధలు పడ్డారు. పడుతూనే ఉన్నారన్నారు. టీడీపీ కార్యకర్తలపై కేసులు పెట్టటం, ఆస్తులు బలవంతంగా రాసుకోవటం పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. చాలా మంది కార్యకర్తలను చంపేశారని, రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న ధ్యాసే లేదని విమర్శించారు. చేయి చేయి కలిపి తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళదామని పిలువునిచ్చారు.



టీడీపీ కార్యకర్తలు నా బిడ్డలు : తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు నా బిడ్డలు..వారు కష్టాల్లో ఉంటే వారికి అండగా నిలబడేందుకు ఎంత దూరమైనా వెళ్తానని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటనలో భాగంగా పార్టీ కార్యకర్త జయప్రకాష్ కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందించారు. అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనస్తాపానికి గురై చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవాలని నా భర్త నన్ను కోరారు. వెంటనే ఏమీ ఆలోచించకుండా నిజం గెలవాలి పేరుతో నా బిడ్డల కుటుంబాలకు వెళ్లాలని నిశ్చయించుకున్నా. నా సన్నిహితులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు ఇంటింటికీ ఎలా తిరుగుతావ్. క్లస్టర్ గా ఏర్పాటుచేసి అందర్నీ అక్కడికి పిలిపించి చెక్కులు ఇస్తే సరిపోతుందని నాకు సలహా ఇచ్చారు. కానీ నా బిడ్డల కుటుంబాలు బాధలో ఉన్నారు. వారిని నేనే నేరుగా వెళ్లి కలిసి మీకు నేనున్నానంటూ ధైర్యం చెప్పాలని నిర్ణయించుకున్నా. అందుకే మీ ముందుకు ధైర్యంగా వచ్చాను. పార్టీ బిడ్డలు నాకు ముందు, వెనుక ఉండి నన్ను నడిపిస్తున్నారు. నాకు ఇంక భయమేంటి?. అరాచక ప్రభుత్వంపై రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో యుద్ధానికి పార్టీ కార్యకర్తలు సై అంటే సై అనేలా రెడీగా ఉండాలి. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పార్టీ జెండాను ఎగరేయడమే లక్ష్యంగా ముందుకెళ్లాలి. ప్రతి కార్యకర్త ఓట్లు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఓటింగ్ పారదర్శకంగా జరిగేలా చూసుకోవాలి. వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో మనం గెలుస్తాం. చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని భువనేశ్వరి అన్నారు.

### ఏజెంట్ల చేతిలో మోసపోయి యుద్ధరంగంలో

## చిక్కుకున్న తెలంగాణ యువకులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దుబాయ్‌కి చెందిన ఫైజల్‌ఖాన్, ముంబయికి చెందిన సుఫియాన్, పూజాలు అనే ఏజెంట్లు 12మంది అమాయక యువకులను ఉద్యోగం పేరుతో నమ్మించి రష్యా పంపించి, అక్కడి నుంచి ఉక్రెయిన్ యుద్ధ రంగంలోకి దింపారని ఏఐఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఆరోపించారు. ఏజెంట్లను నమ్మి మోసపోయిన వారిలో తెలంగాణకు చెందిన ఇద్దరు యువకులు కూడా ఉన్నారని అన్నారు. ఇక్కడి ఏజెంట్లకు తోడుగా రష్యాలో ఉన్న రమేశ్, మోయిన్ అనే వ్యక్తులకు ఈ మోసంలో ప్రమేయం ఉందని అన్నారు. మోసపోయిన నిరుద్యోగులను సురక్షితంగా ఇండియా తీసుకొచ్చేందుకు ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని అసదుద్దీన్ ఒవైసీ విజ్ఞప్తి చేశారు. రష్యాలో బిల్డింగ్ సెక్యూరిటీ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వీరందరిని ఏజెంట్లు మోసగించారని, బాధిత కుటుంబాలు ఈ విషయాన్ని తనకు చెప్పాయని, ఈ మేరకు మంత్రి జైశంకర్‌తో పాటు రష్యాలో భారత రాయబారికి కూడా లేఖలు రాశానని వివరించారు. బాధితుల్లో ఇద్దరు తెలంగాణవారు కాగా మిగతా వ్యక్తులు కర్ణాటక, గుజరాత్, కశ్మీర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందినవారని పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడారు.


**REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

Repco Home Finance

**తెనాలి బ్రాంచ్ :** దివ్య సాయి ఆర్కేడ్, 1వ అంతస్తు, డోర్ నెం. 1-1-89, ముని స్వామి నాయుడు స్ట్రీట్, బుర్రిపాలెం రోడ్,జెండా చెట్టు దగ్గర, తెనాలి, గుంటూరు జిల్లా., తెనాలి - 522201

**ఇ-వేలం విక్రయ ప్రకటన**

రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తుల విక్రయం.
సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద

అయితే **రుణగ్రహీత: శ్రీ పసుపులేటి గోవర్ధన్,** S/o. శ్రీ సుబ్రహ్మణ్యం మరియు సహ **రుణగ్రహీత: శ్రీమతి పసుపులేటి సునీత,** W/o. శ్రీ పసుపులేటి గోవర్ధన్, ఇక్కడ షెడ్యూల్‌లో మరింత పూర్తిగా వివరించబడిన స్థిరాస్తి యొక్క తనఖాపై **రెప్కో హెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్, తెనాలి బ్రాంచ్** నుండి డబ్బు తీసుకున్నారు. రుణగ్రహీతలు లోన్ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, కంపెనీ **30.03.2023**న సర్ఫేసీ చట్టం, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం **డిమాండ్ నోటీసును** జారీ చేసింది. **29.03.2023** నాటికి **రూ.21,84,5751** ఉన్న **లోన్ అకౌంట్ నంబర్ 2481860000068** ద్వారా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఖర్చులతో కలిపి చెప్పిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించవలసిందిగా వారిని కోరడమైనది.

**రుణగ్రహీత ం సహ రుణగ్రహీతలు & హామీదారు** పేర్కొన్న డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా కంపెనీకి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, **23.08.2023**న చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం పొసెషన్ నోటీసును జారీ చేయడం ద్వారా కంపెనీ ఇక్కడ షెడ్యూల్‌లో మరింత పూర్తిగా వివరించిన సురక్షిత ఆస్తిని స్వాధీనం చేసుకుంది.

రుణగ్రహీతలు బకాయిలను పూర్తిగా చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూర్డ్ క్రెడిటార్, రెప్కో హెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్షన్ 13(4) ప్రకారం కింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని "ఎక్కడ ఉన్నట్లే" మరియు "షరతు ఉన్నట్లే"లో విక్రయించాలని నిర్ణయించింది.) కంపెనీకి బకాయిల బకాయిల రియలైజేషన్ కోసం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) రూల్స్ 2002లోని రూల్స్ 8 & 9తో పాటు చట్టం యొక్క చదువబడిన **రుణగ్రహీత 16.02.2024** నాటికి **లోన్ ఖాతా** నం. **2481860000068**కి చెల్లించాల్సిన బకాయిలు **రూ.25,06,161/-.**

**ఇ-వేలం తేదీ/సమయం : 28-03-2024, సమయం : 11.00 a.m 12.00 p.m**
5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో

**ఇ-టెండర్లు సమర్పించుటకు ఆఖరి తేదీ మరియు సమయం: 27-03-2024 సా॥ 4.00 గం॥లు**

**ఆస్తి వివరణ:** గుంటూరు జిల్లా, తెనాలి జిల్లా రిజిస్ట్రార్, తెనాలి మున్సిపల్ టౌన్ సర్వే, తెనాలి విలేజ్, డి.నెం. 420/5, 420/6, 420/7 మరియు 420/8, 47.89 చ.గజాల విస్తీర్ణం = 40.04 చ.మీ. ఇంటి స్థలం, మొత్తం 1016.4 చ.గజాల విస్తీర్ణంలో అవిభక్త మరియు పేర్కొనబడని ప్రాంతం, డోర్ నెం.29-1-1కి సమీపంలో, తూర్పు:30 అడుగుల వెడల్పు బజార్:103'-0"దక్షిణం:గోలిదొంక రోడ్ :90'-00", పశ్చిమం:ఎదర శాంత కుమారి భూమి:100'-0", ఉత్తరం:జెట్టి శివరామల భూమి:90'-0",

**బి షెడ్యూల్ :** ఐశ్వర్య టవర్స్ మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం.403, 1026 చ.అ., సాధారణ ప్రాంతంతో సహా RCC రూఫ్ అపార్ట్‌మెంట్ మరియు 100 చ.అ. అన్ని సౌలభ్యం హక్కులతో కార్ పార్కింగ్, 1వ అంశంలో మొదలైనవి: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమరకు: ఓపెన్ టు స్కై, ఉత్తరానికి: ఓపెన్ టు స్కై,

**రిజర్వ్ ధర : రూ. రూ. 31,35,000/- EMD (రిజర్వ్ ధరలో 10%) రూ. 3,13,500/-** కనీస బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం రూ. 25,000/-


ఇ-వేలం ప్రక్రియ కోసం, దయచేసి M/s కేన్‌బ్యాంక్ కంప్యూటర్ సర్వీసెస్ లిమిటెడ్ (CCSL) శ్రీ ప్రతాప్ కంజిలాల్ - 9832952602, శ్రీ DD పఖారే - 8898418010 ని కలవండి

ఆస్తిని తనిఖీ చేయడానికి ఉద్దేశించిన బిడ్డర్లు బ్రాంచ్ హెడ్, రెప్కో హెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్, తెనాలి బ్రాంచ్‌ని అన్ని పని దినాలలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల మధ్య సంప్రదించవచ్చు. సంప్రదింపు నెం.08644-224748, 7306113343

తేది : 21.02.2024

అధీకృత అధికారి
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,


# ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్: ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టుకు ప్రాధాన్యతనిచ్చి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి గురువారం అధికారులను ఆదేశించారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని తన ఛాంబర్‌లో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.

సమీక్షా సమావేశంలో ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కె.రాజగోపాల్‌రెడ్డి, బాలునాయక్, జయవీర్ రెడ్డి, బి.లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, ఈఎన్సీ, ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టు ఏజెన్సీలు పాల్గొన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై అధికారులు పవర్ పాయింట్‌లో వివరణ ఇచ్చారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఎస్ఎల్‌బీసీ టన్నెల్, డిండి ప్రాజెక్టు పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులు, కాంట్రాక్టు ఏజెన్సీలను ఆదేశించారు. 44 కి.మీ టన్నెల్ పనుల్లో 9 కి.మీ పనులు జరగాల్సి ఉంది. సొరంగానికి ఇరువైపులా పనులు వెంటనే చేపట్టాలి. రెండేళ్లలో పనులు పూర్తి చేస్తామని ఏజెన్సీలు తెలిపాయి. ఆ మేరకు నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. పనులకు సంబంధించి అన్ని రకాల సమస్యలు, సాంకేతిక పనులు పూర్తి చేసేందుకు అధికారుల బృందంతో కమిటీ వేయాలని నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. డిండి, పెండ్లి పాకాల రిజర్వాయర్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. దాదావు 95 శాతం పనులు పూర్తయ్యాయని, భూసేకరణకు మరో రూ.90 కోట్లు అవసరమన్నారు.

### మేడారం జాతర సందర్భంగా

## శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సుప్రసిద్ధ మేడారం జాతర కోలాహలంగా సాగుతోంది. ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరిగే ఈ మహాజాతరకు భక్తులు దేశంలోని అనేక ప్రాంతాలనుంచి తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం జాతర సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి చారిత్రక ప్రతీకలుగా, సబ్బండ వర్గాలకు ఇలవేల్పులుగా సమ్మక్క-సారలమ్మ పూజలు అందుకుంటున్నారని కొనియాడారు. రెండేళ్లకోసారి జరిగే మేడారం జాతర ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిచెందిందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కొనసాగిన ఆత్మగౌరవ పోరాటంలో సమ్మక్క-సారలమ్మ అందించిన స్ఫూర్తి ఇమిడి ఉందని కేసీఆర్ పేర్కొన్నారు. సమైక్య పాలకుల ఏలుబడిలో ఒకప్పుడు కల్లోలిత ప్రాంతంగా అలజడులకు గురైన గోదావరి లోయ పరీవాహక ప్రాంతం నేడు సాగునీటి జీవజలంతో సస్యశ్యామలమై ప్రజల జీవితాల్లో సాంత్వన నింపిందని తెలిపారు.



# రెవిన్యూ శాఖకు మంత్రి షాక్

● సచివాలయ విభాగంలో ఆకస్మిక తనిఖీ
● సమయపాలన పాటించని సిబ్బందిపై గుస్సా
● అలక్ష్యం చేస్తే చర్యలు ఉంటాయ్ అంటూ హెచ్చరిక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర సచివాలయంలో గురువారం రెవెన్యూ విభాగంలో ఆకస్మిక తనిఖీలు చేశారు.రెవెన్యూశాఖ విభాగంలో ఉదయం 11.40 వరకు పూర్తిస్థాయిలో ఉద్యోగులు తమ తమ విధులకు హాజరు కాకపోవడంతోమంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. కొంతమంది ఉద్యోగులు ముందస్తు సమాచారం లేకుండా ఆఫీసుకు రాకపోవడం, మరి కొంతమంది సమయానికి రాకపోవడం బాధ్యతరాహిత్యం అన్నారు. ఉన్నతాధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.హాజరు పట్టికలు పరిశీలించారు. రెవెన్యూ విభాగంలోని ఐదు సెక్షన్లో ఏ సెక్షన్ లో కూడా పూర్తిస్థాయిలో ఉద్యోగులు సమయానికి హాజరు కాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన అధికారులు విధుల్లో అలక్ష్యం వహిస్తే తగు చర్యలు ఉంటాయని మంత్రి ఈ సందర్భంగా హెచ్చరించారు.ప్రజా పాలనలో రెవెన్యూశాఖ కీలకపాత్ర వహిస్తుండగా ఇతర విభాగాలకు ఆదర్శంగా ఉండాల్సిన సచివాలయ అధికారులు, సిబ్బంది.తమ విధుల్లో నిర్లక్ష్యంగా ఉండడం పట్ల మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు.. అధికారులు సిబ్బంది సమయపాలన పాటించి నిజాయితీ నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు.

# 2గ్యారంటీలకు రంగం సిద్ధం

● మరో రెండింటికి సర్కారు పచ్చజెండా ● 27 లేదా 29వ తేదీన ప్రారంభం ● గృహ జ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలకు ఏర్పాట్లు ● విధి విధానాలపై కేబినెట్ సబ్ కమిటీతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: గృహ జ్యోతి, రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకు వెంటనే సన్నాహాలు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27వ తేదీ లేదా 29వ తేదీన ఈ రెండు పథకాలను ప్రారంభించాలని సూచనప్రాయంగా నిర్ణయించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులందరికీ లబ్ధి జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి కేబినేట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందించే మహాలక్ష్మి, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచే పథకాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఇప్పుడు మరో రెండు గ్యారంటీలుగా గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేయాలని సీఎం నిర్ణయించారు. ఈ రెండు పథకాల అమలుకు సంబంధించిన ఏర్పాట్లు, అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు. ప్రజా పాలన దరఖాస్తుదారుల్లో అర్హులందరికీ రూ.500కు గ్యాస్ సిలిండర్ అందించాలని సీఎం అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని నేరుగా లబ్ధిదారుల ఖాతాకు బదిలీ చేయాలా.. ఏజెన్సీలకు చెల్లించాలా..? అందుకు ఉన్న అడ్డంకులు, ఇబ్బందులు, సాధ్యాసాధ్యాలపై సివిల్ సప్లయిస్, ఆర్థిక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాగైనా సరే లబ్ధిదారుడు రూ.500 చెల్లిస్తే సిలిండర్ ఇచ్చేటట్లు చూడాలని, ప్రజలకు అనువైన విధానాన్నిఅనుసరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. అవసరమైతే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే ఏజెన్సీలతో చర్చలు జరపాలని సూచించారు. ప్రభుత్వం తరఫున చెల్లించాల్సిన సబ్సిడీ నిధులను వెంట వెంటనే వారికి చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అనుమానాలు అపోహలకు తావు లేకుండా గృహ జ్యోతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని సీఎం విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. తెల్ల రేషన్ కార్డు ఉండి, 200 యూనిట్ల లోపు గృహ విద్యుత్తు వినియోగించే వారందరికీ ఈ పథకం వర్తింపజేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారం నుంచి విద్యుత్తు బిల్లు జారీ చేసేటప్పుడు అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు జారీ చేయాలని సూచించారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల్లో కార్డు నెంబర్లు, కనెక్షన్ నెంబర్ల తప్పుల కారణంగా జీరో బిల్లుకు అర్హత కోల్పోయిన వారెవరైనా ఉంటే.. సవరించుకునే అవకాశమివ్వాలని సీఎం సూచించారు. విద్యుత్తు బిల్లు కలెక్షన్ సెంటర్లు, సర్వీస్ సెంటర్లన్నింటా ఈ సవరణ ప్రక్రియను చేపట్టాలని చెప్పారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలందరికీ తెలిసేలా విద్యుత్తు శాఖ తగినంత ప్రచారం కూడా చేపట్టాలన్నారు. తప్పులను సవరించుకున్నఅర్హులందరికీ తదుపరి నెల నుంచి ఈ పథకం వర్తింపజేయాలని చెప్పారు. అర్హులందరికీ ఈ పథకంలో లబ్ధి జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని సీఎం స్పష్టం చేశారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వారుంటే ఎంపీడీవో, తహసీల్దార్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, సివిల్ సప్లయిస్ కమిషనర్ డీఎస్ చౌహన్, ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ రిజ్వీ, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

● సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం వేగవంతం చేయాలి ● త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తేవాలి ● కొత్తగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించేందుకు టెక్నికల్ కమిటీని నియమించాలి : మంత్రి దామోదర్ రాజనర్సింహ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి . దామోదర రాజనర్సింహ హైదరాబాదులోని డా. బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో వైద్య, ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా వరంగల్ లో 2100 బెడ్స్ సామర్థ్యంతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హైదరాబాద్ లోని అల్వాల్ లో నిర్మిస్తున్న 1200 బెడ్స్ సామర్థ్యం కలిగిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఎల్బీనగర్ లో నిర్మిస్తున్న 1000 బెడ్స్ సామర్థ్యం గల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, సనత్ నగర్ లో నిర్మిస్తున్న 1000 బెడ్స్ సామర్థ్యం కలిగిన సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ల నిర్మాణ పనుల పురోగతి తో పాటు ఎర్రమంజిల్ లోని హాస్పిటల్ 2వేల బెడ్స్ సామర్థ్యం తో నిర్మిస్తున్న విస్తరణ పనుల పురోగతిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో కొత్తగా నిర్మిస్తున్న ఆసుపత్రుల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న , శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పనుల పురోగతిపై చర్చించారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆస్పత్రిలో నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే తక్షణం ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. వివిధ జిల్లాల నుండి హైదరాబాద్ నగరానికి మెరుగైన వైద్య సేవల కోసం వచ్చే రోగులకు అంధించే చికిత్సలపై టెక్నికల్ కమిటీని నియమించాలని ఆదేశించారు. టెక్నికల్ కమిటీ సూచించిన విధంగా ఆయా ఆస్పత్రులలో స్పెషాలిటీ సేవలను, చికిత్సలు అందించేలా చర్యలు చేపట్టాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర వైద్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా చోగ్తు, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ లు డా. వాణి, డా. శివరాం ప్రసాద్, వైద్య శాఖ ఉన్నతాధికారులు, గణపతి రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, కన్సల్టెంట్లు, పాల్గొన్నారు.

# మేడారంలో సమ్మక్కకు స్వాగతానికి సన్నాహాలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మేడారం సమక్క – సారలమ్మ మహా జాతర కీలక ఘట్టానికి చేరిందని మంత్రి సీతక్క తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కోయ పూజారులు ఉపవాసం ఉండి పూజా కార్యక్రమాలు చేస్తారని తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి చిలకలగుట్టలో పూజలు ప్రారంభమవుతాయన్నారు. సమ్మక్క వచ్చే ముందు జిల్లా ఎస్పీ శబరీష్ రెండు రౌండ్లు కాల్పులు జరిపి సమ్మక్కకు స్వాగతం పలుకుతారన్నారు. కంకవణాల మధ్య ఉండే సమ్మక్కకు ఆమె వచ్చే ముందు నీడ ఏర్పాటు కోసం కంకవణం స్థాపన చేస్తామని తెలిపారు. ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు రివ్యూ చేసుకుంటున్నామన్నారు. తల్లులకు ఘనస్వాగతం పలుతామని... ఘనంగా సాగనంపుతామని మంత్రి సీతక్క వెల్లడించారు.

# తెలంగాణ వచ్చినా గిరిజనుల బతుకులు మారలేదు

● ధరణి గిరిజన కళ్ళల్లో మట్టి కొట్టింది
● పారిశుద్ధ్య కార్మికుల కాలు కడిగిన గొప్ప నేత ప్రధాని నరేంద్ర మోడీ ● బిజెపి ప్రజలకు అండగా ఉంటుంది ● ఉద్యమకారుల పక్షాన నేను హామీ ఇస్తున్నాను ● ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేసీఆర్ ధరణి పేరిట గిరిజనుల కళ్లలో మట్టి కొట్టిందని బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. అదిలాబాద్ జిల్లాలో నిర్వహించిన బిజెపి విజయసంకల్ప యాత్రలో పాల్గొని ఆయన ప్రసంగించారు.జల్, జంగిల్, జమీన్ పేరుతో పోరాటం చేసిన అడవి బిడ్డ కొమరం భీమ్. ఆయన వారసత్వంతో అడవిని నమ్ముకుని చెట్టు, పుట్టను నమ్ముకుని పోడు వ్యవసాయం చేసే గిరిజనుల పొట్ట కొట్టాడు కేసీఆర్. అందుకే నేను కనీసం ఈ ప్రభుత్వమైనా పోడు భూములకు పట్టాలివ్వాల్సిందిగా కోరుతున్నాను. 13 వ కాలమ్ తీసివేయడం వల్ల గిరిజనులకు భూమిపై హక్కులు లేకుండా పోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని రద్దు చేస్తానంది. ఆ మాటపై నిలబడి గిరిజనులను గోస పెట్టకుండా వారికి పూర్తి హక్కులు కల్పించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాను. వారు తాతల కాలం నుండి ఆ భూములను అనుభవిస్తున్నారు. కానీ ధరణిలో పేర్లు లేకపోవడం వల్ల వారికి రుణాలు రావడం లేదు. పోడు భూములకు పట్టాలిచ్చి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఆ భూములకు రైతు బంధు రావడం లేదు. నీళ్లు రావడం లేదు. ప్రభుత్వాలు మారినా గిరిజనుల బతుకులు మారటం లేదు. గత ప్రభుత్వం ఇచ్చిన పంటలకు నీళ్లు ఇస్తానన్న హామీ నిలబెట్టుకోలేదు. గత ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులకు కాలువలు తవ్వలేదు. దీనితో వారికి నీరు రావడం లేదు. ప్రాజెక్టులు కట్టానని, ఇక్కడి ప్రజలందరికీ ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తానని నమ్మబలికాడు. కేసీఆర్కు ప్రజలు ఇచ్చిన దెబ్బకు దిమ్మ తిరిగిందని,. ప్రజలు కాంగ్రెస్ను గెలిపించారు. వారి ఆరు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చారన్నారు.ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఖజానా ఖాళీ అయ్యిందని తెలుసు. అయినా అధికార కాంక్షతో రెండు లక్షలు రుణమాఫీ చేస్తానని వంచిస్తున్నాడన్నారు.కానీ కేంద్ర ప్రభుత్వం అలా కాదు. నరేంద్రమోదీ ప్రభుత్వం ఒక్కొక్క యూరియా బస్తాకు కోరమండల్ బస్తాలపై 9 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తోంది. రైతులకు సంవత్సరానికి రెండుసార్లు 18 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తోంది. ఎరువులు సరిపోవడం లేదని, రామగుండంలోని ఎరువుల కర్మాగారాన్ని తిరిగి తెరిపించిన మీ బిడ్డ నరేంద్ర మోదీ. ఇప్పటి వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలేవీ నిలబెట్టుకోలేదు. ప్రతీ పల్లెటూరులో సర్పంచ్లను అడగండి అసలైన నిధులు ఎక్కడ నుండి వస్తున్నాయో. అన్నీ కేంద్రప్రభుత్వం నుండి వస్తున్నాయి. ప్రధాని మోదీ ఎప్పుడూ తాను ఇచ్చానని చెప్పరు. తాను ప్రజలకు సేవకుడిననే చెప్పుకుంటారు. పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగిన ప్రధాని నరేంద్రమోదీ మాత్రమే.మీ ఉద్యమకారుల పక్షాన నేను ఎల్లప్పుడూ మీవెంటే ఉంటానని మాట ఇస్తున్నాను. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఈటల ఉన్నాడని గుర్తు పెట్టుకోండని అన్నారు.

# తెలంగాణలో 14 లోక్‌సభ సీట్లను గెలుస్తాం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తన జీవితమంతా కష్టాలతోనే గడిచిపోయిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు అలా రాసిపెట్టి ఉందని అన్నారు. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందనే ఆనందంలో తన ఓటమి బాధను మర్చిపోయానని చెప్పారు. తాను ఏ బాధ్యతను నిర్వహిస్తానో ఆ బాధ్యత తనకు తప్పకుండా వస్తుందని... కొంత టైమ్ పట్టినా రావాల్సిన బాధ్యత వస్తుందని అన్నారు. పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని ఐదేళ్లుగా అడుగుతున్నానని చెప్పారు. సీఎం రేవంత్ ఆధ్వర్యంలో అందరం కలసి పని చేసి 14 లోక్ సభ సీట్లను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ పీఎం కావడానికి 14 ఎంపీలను ఇస్తామని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు తనను పిలిచి రాహుల్ సభను పెడదామని అడిగారని... దీంతో, తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఉన్న సమయంలో కేసీఆర్ సొంత జిల్లాలో లక్ష మందితో సభ పెట్టానని తెలిపారు. తన దూకుడును హరీశ్ రావు తట్టుకోలేక పోయారని... తనను టార్గెట్ చేసి జైల్లో వేయించారని చెప్పారు. బీఆర్ఎస్ లో చక్రం తిప్పే హరీశ్ జిల్లాలో తన మార్క్ ను చూపించానని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం సంతోషంగా ఉందని చెప్పారు.



# తాగునీటి ఎద్దడికి చెక్

● వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా కార్యాచరణ ప్రణాళిక ● నాగార్జున సాగర్ నుంచి ఏపీ సాగు నీటికి నీరు తరలించకుండా చూడాలి ● అవసరమైన తాగు నీటి విడుదలకు కేఆర్ఎంబీకి లేఖ రాయండి ● పంచాయతీరాజ్, పట్టణాభివృద్ధి, పురపాలక,నీటిపారుదల ● శాఖలు కలిసి పని చేయాలి ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: వేసవి కాలంలో తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, ఇందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షాభావంతో జలాశయాలు డెడ్స్టోరేజీకి చేరుకున్న నేపథ్యంలో తాగు నీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఉత్తమ్కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్రెడ్డితో కలిసి సాగు నీరు,పట్టణాభివృద్ధి, పురపాలక, పంచాయతీరాజ్, తాగు నీటి సరఫరా శాఖల అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. తొలుత రాష్ట్రంలో జలాశయాల్లో నీటి నిల్వలు, తాగు నీటికి అవసరమైన నీటి పరిమాణంపై అధికారులు గణాంకాలు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ నగరాలు/పట్టణాలు, పల్లెలు,తండాలు, గూడేలు, ఎస్సీ కాలనీలు అనే తేడా లేకుండా ప్రతి నివాస ప్రాంతానికి తాగు నీరు అందేలా సాగు నీరు, పట్టణాభివృద్ధి, పురపాలక, పంచాయతీరాజ్, తాగు నీటి సరఫరా శాఖల సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. తాగు నీటి కోసమంటూ నాగార్జున సాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్ 9 టీఎంసీలకుపైగా నీరు తీసుకుపోతోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అంత పెద్ద మొత్తంలో తాగు నీరు ఎక్కడ వినియోగిస్తున్నారని, సరైన గణాంకాలు తీసుకొని ఇతర అవసరాలకు నీరు తీసుకుపోకుండా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నుంచి తాగు నీటికి నీరు తీసుకోవాలంటే కృష్ణా నది యాజమాన్య బోర్డుకు (కేఆర్ఎంబీ) లేఖ రాయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఎంత నీరు అవసరమో సమగ్రంగా సమీక్షించి వెంటనే కేఆర్ ఎంబీకి లేఖ రాయాలని ముఖ్యమంత్రి సూచించారు. గతంలో ఏప్రిల్ నెలాఖరు, మే నెలలో వచ్చిన వర్షాలతో జూరాలకు నీరు రావడంతో ఇబ్బంది రాలేదని, లేకుంటే నారాయణపూర్ జలాశయం నీరు విడుదల కోరుతూ కర్ణాటకను అభ్యర్థించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. గతంలో ఎప్పుడైనా అలా తీసుకున్నారా అని ముఖ్యమంత్రి ప్రశ్నించగా మూడేళ్ల క్రితం తీసుకున్నామని తెలిపారు. అయితే దానిని చివరి అవకాశంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ముందుగా కేఆర్ఎంబీకి లేఖ రాయాలని సూచించారు. నూతన పథకాలు వచ్చిన తర్వాత గతంలో ఉన్న అనేక నీటి వనరులను వదిలేశారని, ప్రస్తుతం వాటిని వినియోగంలోకి తెచ్చే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈసందర్భంగా కాగ్నా నదిని ముఖ్యమంత్రి ఉదాహరించారు. కాగ్నా నుంచి తాండూర్, కొడంగల్ నియోజకవర్గాలకు నీరు వినియోగించుకునే అవకాశం ఉందని, మిషన్ భగీరథ వచ్చిన తర్వాత దానిని వదిలేశారని, అటువంటివి రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో ఉంటాయని వాటిని వినియోగించుకోవాలన్నారు. అలాగే అవసరమైన చోట తాగు నీటి బోర్లు, బావులు, మోటార్లకు మరమ్మతులు చేయించాలని, ఇందుకు ఎమ్మెల్యేలకు కేటాయించిన ఏసీడీపీ నిధుల నుంచి రూ.కోటి, అవసరమైతే అంతకన్నా ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు. తాను ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించినప్పుడు అనేక గ్రామాల్లో తాగు నీటి సరఫరా లేదని, మిషన్ భగీరథ ద్వారా 99 శాతం ఇళ్లకు నీళ్లు ఇచ్చామని గత ప్రభుత్వం కేంద్రానికి తప్పుడు నివేదికలు ఇచ్చినందునే జల్ జీవన్ మిషన్ కింద రాష్ట్రానికి నిధులు రావడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. ఈసందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ పరిధిలో సిబ్బందికి వేతనాలు ఇవ్వడం లేదనే వార్తలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. గత రెండేళ్లుగా జీతాలు ఇవ్వడం లేదని అధికారులు తెలిపారు. వేతన బకాయిలపై ఆరా తీసిన ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయి సిబ్బందికి వేతనాలు అందేలా ఆర్థిక శాఖ నుంచి నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. తాము నిధులు విడుదల చేస్తామని వాటిని బడా బాబులకు ఇవ్వకుండా క్షేత్ర స్థాయి సిబ్బందికి అందేలా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు.జీహెచ్ఎంసీ పరిధిలోనూ, గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోనూ తాగు నీటికి ఎటువంటి సమస్య లేకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పెద్దగా ఇబ్బందులు లేవని, ఏదైనా కొరత ఏర్పడితే ఎల్లంపల్లి, నాగార్జున సాగర్ నుంచి కొంతమేర తెప్పించుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నగరంలోని నీటి అవసరాలపై సూక్ష్మ స్థాయి (మైక్రోలెవల్)లో సమీక్షించి తగిన ప్రణాళిక రూపొందించుకోవాలని సీఎం సూచించారు. నగరంలో కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్ల రాకపోకలకు పోలీసుల నుంచి కొంత ఇబ్బంది ఉందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వేసవి పూర్తయ్యే వరకు తాగు నీటి ట్యాంకర్ల రాకపోకల విషయంలో పోలీసుల నుంచి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# బిజెపిని ఓడిద్దాం-మాదిగలను గెలిపిద్దాం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించి మాదిగలను గెలిపించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. గురువారం మాదిగల జోడోయాత్రలో భాగంగా ఆదిలాబాద్ చేరుకొగా, ఆదిలాబాద్ హరిజనవాడ లో యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ బిజెపి నాయకుల విషపు మాటలు విని తెలంగాణ సమాజం బిజెపి పార్టీకి ఓటు వేస్తే తెలంగాణ రాష్ట్రం మత కల్లోలాలతో, కింది జాతుల అనుచివేతతో రాష్ట్రం తీవ్ర సంక్షోభంలోకి వెళుతుందని బిజెపి పార్టీకి ఓటు వేయకుండా బీజేపీ పార్టీని ఓడించి ఈ సబ్బండా కులాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలను గెలిపించాలని పిలువునిచ్చారు. బిజెపి రిజర్వేషన్లకు వ్యతిరేకమని ప్రభుత్వ రంగాలను ప్రైవేటు పరం చేసి ఈ రిజర్వేషన్లు దాదాపు తగ్గించిందని ఆరోపించారు.మళ్లీ బిజెపి పార్టీకి ఓటు వేస్తే ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు జీవనం కొనసాగించడానికి ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వదని అలాంటి బీజేపీని ఓటు ద్వారానే బుద్ధి చెప్పాలని డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద సామాజిక వర్గమైన మాదిగలు బిజెపి పార్టీని ఓడించడమే 30 ఏళ్ల వర్గీకరణకు మాదిగలు ఇచ్చే సంపూర్ణ మద్దతు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, జనాభా దామాషా ప్రకారం ఎస్సి రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని అన్నారు. మాదిగలపై ఎంతైనా ఉంది అని బిజెపిని తెలంగాణ రాష్ట్రం నుంచి తన్ని తరిమి కొట్టాలని పిలువునిచ్చారు.

Repco Home Finance

## REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

రాజమండ్రి బ్రాంచ్: నెం. 7-24-3, సరోజినీ దేవి కాంప్లెక్స్,
అడ్డివికొండవారి వీధి, టి.నగర్, రాజమండ్రి - 533101

### ఇ-వేలం విక్రయ ప్రకటన

రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తుల విక్రయం.
సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద

కాగా **రుణగ్రహీత: శ్రీ సీసాల సత్యనారాయణ**, S/o. శ్రీ సీసాల సత్యనారాయణ, **సహ రుణగ్రహీత: శ్రీమతి సీసాల పరమేశ్వరి**, W/o. శ్రీ సత్యనారాయణ, **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** నుండి డబ్బు తీసుకున్నారు, రాజమండ్రి బ్రాంచ్ ఇక్కడ షెడ్యూల్‌లో మరింత పూర్తిగా వివరించిన స్థిరాస్తి తనఖాకి వ్యతిరేకంగా, కంపెనీ **10-05-2023**న SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) కింద నోటీసులో, **09-05-2023**న **రుణ ఖాతా నం. 1401870001493 ద్వారా రూ.18,81,401/-**గా ఉన్నందున తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఖర్చులతో పాటు పేర్కొన్న తేదీ నుండి 60 రోజులలోపు.పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ **డిమాండ్ నోటీసును** జారీ చేసింది.

**రుణగ్రహీత, సహ రుణగ్రహీతలు & హామీదారు** పేర్కొన్న డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా కంపెనీకి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, చట్టంలోని సెక్షన్ 13 (4) ప్రకారం 15-12-2023న ఇక్కడ షెడ్యూల్‌లో మరింత పూర్తిగా వివరించిన సురక్షిత ఆస్తిని కంపెనీ స్వాధీనం చేసుకుంది.

రుణగ్రహీతలు బకాయిలను పూర్తిగా చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూర్డ్ క్రెడిటార్, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, షెడ్యూల్‌లోని ఐటం 2లోని కింద పేర్కొన్న సురక్షిత ఆస్తిని "ఎక్కడ ఉన్నట్లే" మరియు "షరతు ఉన్నట్లే"లో విక్రయించాలని నిర్ణయించింది. చట్టంలోని సెక్షన్ 13(4) కింద కంపెనీకి బకాయిలు చెల్లించడం కోసం సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (అమలు) రూల్స్ 2002లోని రూల్స్ 8 & 9తో చదువబడిన **రుణగ్రహీత రుణ ఖాతా నెం.1401870001493**లో **17-02-2024** నాటికి ఉన్న బకాయిలు **రూ.21,16,226/-**.

**ఇ-వేలం తేది/సమయం : 05-04-2024, సమయం : 11.00 a.m సా॥ 12.00 p.m**
(5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)

**ఇ-టెండర్లు సమర్పించుటకు ఆఖరి తేది మరియు సమయం: 04-04-2024 సా॥ 4.00 గం॥లు**

**ఆస్తి వివరణ: ఎ-షెడ్యూల్**: తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం సబ్-రిజిస్ట్రీ, సీతానగరం మండలం, చినకొండేపూడి గ్రామ పంచాయతీ పరిమితులు, చినకొండేపూడి గ్రామం తాలూకా, R.S.నెం.524/5, 524/6, 524/74A, 524/74A, 524/524 /7B, 524/7C, 524/8, దీని మధ్యలో ac. 0.57 సెంట్ల స్థలం 774 చదరపు గజాల ఖాళీ స్థలంలో స్టిల్ట్+G+4 పై అంతస్తులు, నిర్మాణంలో ఉన్న నివాస ఫ్లాట్‌లు "శ్రీనివాసం" పేరుతో మరియు శైలిలో ఉన్నాయి: తూర్పు : పెరిచేరియా ధర్మ తేజ యొక్క సైట్, మరియు పశువులు కానీ కోసూరి వెంకటరాజు తదితరులకు చెందినది. దక్షిణం: జాయింట్ పాసేజ్ వే, పశ్చిమం: సైటు మరియు రైస్ మిల్ ఆఫ్ పెరిచెరియా భారతీదేవి, ఉత్తరం: స్థలం కోసూరి సూర్యకాంతం మరియు ఇతరులకు చెందినది మరియు గాజుల వీర వెంకట సత్యనారాయణకు చెందిన స్థలం పై సరిహద్దులలో 774 చదరపు గజాలలో అవిభక్త, పేర్కొనబడని మరియు అసమాన ఉమ్మడి భాగస్వామ్యం 35.18 చదరపు గజాలు లేదా 29.413 చదరపు మీటర్ల స్థలం.

**B-షెడ్యూల్**: A-షెడ్యూల్ ప్రాపర్టీ పైన ఉన్న మొత్తానికి పైగా స్టిల్ట్+G+4 "శ్రీనివాసం" పేరుతో మరియు స్టైల్‌తో నిర్మాణంలో ఉన్న పై అంతస్తుల రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్, దీనిలో 1264 చ.అడుగుల ప్లింత్‌తో గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్‌లో ఫ్లాట్ నెం.104 ప్రాంతం (సాధారణ ప్రాంతాలు, బాల్కనీలు మరియు కార్ పార్కింగ్‌తో సహా) సరిహద్దులుగా: తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పశ్చిమం : ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, సాధారణ ప్రాంతాలు, బాల్కనీలు, కార్ పార్కింగ్ మరియు సాధారణ ప్రాంతాలు, బాల్కనీ, కారు మరియు స్కూటర్ కోసం పార్కింగ్ మరియు తలుపులు, అల్మీరాలు, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ మరియు మోటారులో ఉమ్మడి హక్కులతో సహా పైన పేర్కొన్న సరిహద్దులలో 1264 చ.అడుగుల ప్లింత్ ఏరియా ఫ్లాట్. మరియు ఈజిమెంటరీ హక్కులు.

**రిజర్వ్ ధర : రూ. రూ. 30,00,000/- EMD (రిజర్వ్ ధరలో 10%) రూ. 3,00,000/-** కనీస బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం రూ. 25,000/-

ఇ-వేలం ప్రక్రియ కోసం, దయచేసి M/s కేన్‌బ్యాంక్ కంప్యూటర్ సర్వీసెస్ లిమిటెడ్ (CCSL) శ్రీ ప్రతాప్ కంజిలాల్ - 9832952602, శ్రీ DD పఖారే - 8898418010 ని కలవండి

**ఆస్తిని తనిఖీ చేయడానికి ఉద్దేశించిన బిడ్డర్లు బ్రాంచ్ హెడ్, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచ్, అన్ని పని దినాలలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల మధ్య సంప్రదించవచ్చు. సంప్రదింపు నంబర్లు 08832441091 & 9390662666.**

**తేది: 21-02-2024**

అధీకృత అధికారి
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

స్వాతంత్ర్యానంతరం దేశంలో పేదరికం, అసమానతలు తొలగడం కోసం రిజర్వేషన్ల పేరుతో మొదలైన పార్టీలకు ఓటు బ్యాంకులుగా అంచలంచెలుగా రచించిన విన్యాసాల్ని ఉచిత పథకాలు విశ్వరూపం దాల్చి కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు లక్షలకోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా, ఆర్థిక మాంద్యంతో అల్లాడిపోతున్నా, రూపాయి విలువ పడిపోతున్నా, అధికార అందలాన్ని కాపాడుకోవడం కోసం అమలు చేయక తప్పనిసరి పరిస్థితి. ఎవరు అధికారంలోకి రావాలన్నా 'అంతకు మించి' అనాల్సివస్తోంది. పది సంవత్సరాల పాటు రిజర్వేషన్లు కొనసాగిస్తే పేదరికం పోతుందన్న ఆనాటి పెద్దల ఆలోచనలు క్రియాశూన్యతతో ఈ దేశంలో నలభై శాతం జనాభా ఇంకా కటిక పేదరికంలోనే మగ్గుతున్నారు. నాణ్యతలేని సరుకులు అరకొరగా చౌకడిపోల ద్వారా దేశవ్యాప్తంగా పంపిణీ జరుగుతున్నా అది పేదరికాన్ని రూపుమాపలేదు. చౌక డిపోలద్వారా కొన్ని ఉచితంగాను, కొన్ని అతి తక్కువ ధరల్లోను నాణ్యమైన సరుకులు నిబద్ధతతో పంపిణీ జరిగి ఉన్నట్లయితే ప్రజలకు ఆర్థిక స్వావలంబన ఏర్పడి నేడు ఉచితాలకు ఎగబడే పరిస్థితి ఉండేది కాదు. స్వాతంత్ర్యానంతర 75 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో ఎక్కువ కాలం పరిపాలించిన కాంగ్రెస్ 'గరీబీ హటావో' '20 సూత్రాలు' లాంటి నినాదాలు కాగితాలకు పరిమితమైన దేవతా వస్త్రాలే. ఉపాధి, ఉద్యోగాల కల్పనపై ఏ ప్రభుత్వాలు సరైన దృష్టి సారించలేదు. సుదీర్ఘ కాలం తర్వాత కేంద్రంలో బి.జె.పి ప్రభుత్వము, అనేక రాష్ట్రాలలోని ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాక టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ప్రభుత్వ విధి విధానాలు, ప్రభుత్వాల బడ్జెట్ కేటాయింపులు, అధికారపు అలసత్వాలు, ప్రచారార్భాటాలు ప్రజలందరికీ పూర్తిగా

## రాజకీయ పార్టీల ఉనికికి శ్వాసనందిస్తున్నఉచిత పథకాలు

అవగాహన అవుతున్నాయి. ప్రభుత్వాలకు జవాబుదారీతనం తప్పనిసరి అయింది. జాతీయస్థాయిలో కూడా కేంద్ర ప్రభుత్వ మనుగడకు కూడా ఉచితాలు తప్పనిసరైనాయి. ప్రభుత్వాలనుంచి ఎంతో ఆశిస్తున ప్రజలకు ఆంధ్ర ప్రదేశ్‌లో రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత కొత్త ఆలోచనలతో ఉచిత పథకాలనేవి చాలావరకు చేరువ చేశారు. ప్రభుత్వం పూనుకుంటే ప్రజలు ఏమేరకు లబ్ధిపొందగలరో అందరికీ అర్థమయింది. కానీ ఉచిత పథకాలకు అలవాటు పడ్డ ప్రజలు ఉపాధికల్పను ప్రశ్నించడం మానేశారు. తాత్కాలిక ప్రయోజనాలకోసం అర్రులు చాస్తున్నారు. దిగువ మధ్యతరగతి కుటుంబాల వారంతా కుటుంబ పోషణకు దాదాపు ఉచితాలమీదనే ఆశపెట్టుకుని బ్రతుకుతున్నారు. కాబట్టి ఏ ప్రభుత్వం ఏర్పడితే తమకు ఉచిత పథకాల లబ్ధి చేకూరుతుందో అని మాత్రమే ప్రజలు ఆలోచిస్తున్నారు. పస్తుతము ఆంధ్రప్రదేశ్‌లో రికార్డు స్థాయిలో రెండు లక్షల యాభైవేలకోట్ల రూపాయలు పైన పేదల ఖాతాల్లో నేరుగా జమ అయి బిలో ప్రావర్టీ వర్గాలవారు బాగా లబ్ధి పొందారు. ఢిల్లీ, కర్ణాటక, తెలంగాణా, తమిళనాడు ఇలా ఇంకా దేశంలోని చాలా రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్‌లోని పథకాలను అధ్యయనం చేసి వాటిని అమలు చేసి అధికార పీఠాన్ని సుస్థిరం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల మనసుల్లో నాటుకుపోయిన ఈ అనుచిత లబ్ధి ఆలోచనను ఒడిసి పట్టిన రాజకీయ పార్టీలు ఉచిత వరాల జల్లులకు గ్యారంటీ పత్రాలు ముద్రించి మరీ ప్రజలకు నమ్మకం కలిగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల సమయంలో ఒకళ్ళకు మించి మరొకరు ఇస్తున్న హామీలు సహేతుకమైనవేనా, ఆచరణ సాధ్యమైనవేనా, వీటిని ప్రోత్సహించాల్సిన అవసరముందా అన్న ప్రశ్నలు పక్కనబెడితే ఏ పార్టీ అయినా"అంతకు మించి" అనే హామీ ఇవ్వగలిగితేనే మనుగడ సాగిస్తుందనే విషయం అందరు రాజకీయ నాయకులు గ్రహించారు.

# ఏపీలో మరో కూటమి ఏర్పడబోతోందా?

■ పలు పక్షాలతో కాంగ్రెస్ సారథ్యంలో కూటమి ఏర్పాటు కు అవకాశం ■ చాపకింద నీరులా సాగుతున్న ప్రయత్నాలు ■ షర్మిల చేరిన తరువాత కాంగ్రెస్‌లో కనిపిస్తున్న జోష్ ■ కాంగ్రెస్ కూటమివైపు చూస్తున్న ఉభయ కమ్యూనిస్టులు, చిన్న పార్టీలు ■ అన్న జగన్‌పై ఏకంగా యుద్ధాన్ని ప్రకటించిన షర్మిల ■ మరోవైపు సీట్ల పంపకం దిశగా జనసేన - తెలుగుదేశం పార్టీలు ■ పొత్తుల కోసం తహతహలాడుతున్న కమలనాథులు



జె. కామేశ్వరరావు
9949912714

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ప్రధాన పార్టీలు ఎన్నికల వ్యూహాలను రచిస్తున్నాయి. అధికార వైసీపీని గద్దె దించడమే లక్ష్యంగా ఇప్పటికే టీడీపీ, జనసేన కూటమిగా ఏర్పడ్డాయి. ఇందులో బీజేపీ కూడా చేరేందుకు సిద్ధమవుతోంది. మరో రెండు, మూడు రోజుల్లో కూటమిలో చేరడంపై స్పష్టత రానుంది. ఆ తరువాత సీట్లను మూడు పార్టీలు పంచుకోనున్నాయి. ఇప్పటికే ఒక కూటమి ఏర్పాటు కాగా.. మరో కూటమి ఏర్పాటుకు రాష్ట్రంలో చాప కింద నీరులా ప్రయత్నాలు సాగుతున్నాయి. దేశంలో ప్రధాని మోదీని గద్దె దించేందుకు ఇండియా పేరుతో కూటమిగా ఏర్పడ్డ పార్టీలు.. ఇక్కడ మరో కూటమికి ప్రయత్నిస్తున్నట్టు చెబుతున్నారు. రాష్ట్రంలో ఏర్పాటు కాబోయే మరో కూటమికి కాంగ్రెస్ పార్టీ సారథ్యం వహించనున్నట్టు చెబుతున్నారు. ఇందులో సీపీఐ, సీపీఎం తోపాటు సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మినారాయణ ఏర్పాటు చేసిన జై భారత్ నేషనల్ పార్టీ కూడా ఇందులో చేరబోతున్నట్టు చెబుతున్నారు. దీనికి సంబంధించిన గ్రౌండ్ ప్రిపేర్ చేసే పనిలో కాంగ్రెస్‌కు చెందిన కీలక నేతలు పని చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.
కాంగ్రెస్ పార్టీలో షర్మిల చేరిన తరువాత జోష్ పెరిగింది. షర్మిల పార్టీలో చేరకముందు నిస్తేజంలో కూరుకుపోయిన కేడర్ ఒక్కసారిగా యాక్టివ్ అయింది. అధికార, ప్రతిపక్షాలపై తనదైన శైలిలో షర్మిల పదునైన విమర్శనాస్త్రాలు సంధిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీ వాదులుగా ఉన్న ఎంతో మంది మళ్లీ షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీ వైపు వచ్చేందుకు సిద్ధపడుతున్నారు. గడిచిన ఎన్నికల్లో రెండు శాతం కంటే తక్కువ ఓట్లను సాధించిన కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో మెరుగైన ఓటు బ్యాంకును సాధించేందుకు అవకాశముందని పార్టీ విశ్లేషకులు చెబుతున్నారు. వైసీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు పూర్తిస్థాయిలో అభ్యర్థులను ప్రకటించిన తరువాత.. సీట్లు రాని ఎంతో మంది నేతలు కాంగ్రెస్‌లో చేరతారని అంచనా వేస్తున్నారు. అందుకు అనుగుణంగానే అసంతృప్త నేతలకు తలుపులు తెరిచే కాంగ్రెస్ పార్టీ ఉంచింది. ఇది కూడా పార్టీకి అడ్వాంటేజ్‌గా మారుతుందని పలువురు చెబుతున్నారు.

కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేందుకు సీపీఐ, సీపీఎం సిద్ధమవుతున్నారు. టీడీపీ, జనసేన ఏర్పాటు చేసే కూటమిలో ఈ రెండు పార్టీలు చేరాలని తొలుత భావించాయి. అందుకు అనుగుణంగా ఈ రెండు పార్టీలకు చెందిన అగ్ర నాయకులు అధికార పార్టీపై విమర్శలు గుప్పించారు. చంద్రబాబు అరెస్ట్ అయిన తరువాత ఈ రెండు పార్టీల కీలక నేతలు లోకేశ్‌తోపాటు ఆ పార్టీ నేతలకు అండగా నిలబడ్డారు. ఒకానొక దశలో ఈ నాలుగు పార్టీలు కూటమిగా ఏర్పాటు అవుతాయని ప్రచారం జరిగింది. అనూహ్యంగా బీజేపీ కూటమిలో చేరడంతో ఈ రెండు కమ్యూనిస్ట్ పార్టీలు టీడీపీ, జనసేనకు దూరంగా కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రత్యామ్నాయంగా మరో కూటమికి ఏర్పాటుకు సిద్ధపడుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ మూడు పార్టీలు కలిసి ఏర్పాటు చేయబోయే కూటమిలో జేడీ లక్ష్మినారాయణ పార్టీ కూడా చేరుతుందంటూ ప్రచారం జరుగుతోంది. అది ఎంత వరకు సాధ్యపడుతుందో చూడాలి.
మరోవైపు రాష్ట్రానికి రాజధాని లేకపోవడం, అభివృద్ధి నిలిచిపోవడం వంటి అంశాలు విద్యావం తులలోనూ, మేథావుల్లోనూ వైసీపీపై తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయి. అదే సమయంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత సైతం వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉంది. తాము అధికారం లోకి వస్తే మెగా డీఎస్సీ వేస్తామన్న వైసిపి చివరకు ఎన్నికలు రెండు నెలలు ఉందనగా.. కేవలం ఆరువేల పోస్టులతో డీఎస్సీ ప్రకటించింది. ఈ ప్రకటన పై యువత నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. మరోవైపు రైతుల పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, రైతు భరోసా పేరిట ఇస్తున్న నిధులు బ్యాంకు వడ్డీలకు కూడా సరిపోక పోవడంతో రైతాంగం సైతం వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంగా ఉంది.
రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా పెరిగిన నిత్యవసర ధరలు, పన్నులు, పెరిగిన కరెంట్ బిల్లులు, పెట్రోల్ డీజిల్ ధరల వంటి విషయాల్లోనూ సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం సైతం అసంతృప్తిగా ఉంది. ఈ పరిణామాల నేపథ్యం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ రోజుకి తగ్గిపోతుందనే వాదన పార్టీ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇస్తామన్న చాలామంది నేతలు వైసీపీలో తమకు టికెట్లు వద్దంటూ టిడిపి- జనసేన పార్టీలో చేరుతున్నారు. ఆయా పార్టీల్లో టిక్కెట్లు దక్కని వారు మాత్రమే వైసీపీలో కొనసాగుతున్న పరిస్థితి. వచ్చే ఎన్నికల్లో టిడిపి- జనసేన కూటమి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతోంది.

ముఖ్యంగా అభివృద్ధి విషయంలో జగన్ కంటే చంద్రబాబు పనితీరు బాగుంటుందనే అభిప్రాయం తాజాగా వస్తున్న సర్వేల్లో వెల్లడవుతుంది. అదే సమయంలో జనసేన సైతం గతంతో పోలిస్తే భారీగా పుంజుకోవడంతో పలువురు వైసీపీ నేతలు ఆ పార్టీ వైపు కూడా చూస్తున్నారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ వైసిపి అధికారంలోకి వచ్చే అవకాశం లేకపోగా టిడిపి- జనసేన కూటమి అధికారం దక్కించుకునే అవకాశం ఉండటంతో ముందుగానే అధికార పార్టీ నేతలు ఆ కూటమిలో తమ సీట్లను కన్ఫామ్ చేసుకుంటున్నారు.
ఎన్నికల ముందు జగన్ చేపట్టిన మార్పులు, చేర్పులు ప్రయోగం పెద్ద గందరగోళానికి దారితీసింది. మార్పులు చేర్పుల పేరుతో ఎమ్మెల్యేలను ఇష్టానుసారంగా మారుస్తూ, కొత్త అభ్యర్థులను ఎంపిక చేయడంతో వైసీపీ నేతలు అంతర్గతంగా రగిలిపోతున్నారు. మార్పులు, చేర్పుల పేరుతో 30 మందికి కి పైగా సిట్టింగ్ ఎమ్మెల్యేలను జగన్ పక్కన పెట్టారు. అలాగే మరికొన్ని నియోజకవర్గాలకు పక్క నియోజ కవర్గ నేతలను పంపించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థు లను మార్చే విషయంలో సరైన కసరత్తు చేయ కుండా సర్వేల పేరుతో మార్చడంపై సొంత పార్టీ నేతల్లోనే తీవ్ర వ్యతిరే కత వ్యక్తం అవుతుంది. సీఎం జగన్మోహన్ రెడ్డి ఏకపక్ష ధోరణికి ఇది ఉదాహరణని ఆ పార్టీ నేతలు అభిప్రా యపడుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ చాలా మంది నాయకులు పార్టీలు మారడంతో కార్యకర్తలు గందరగోళంలో పడిపో యారు. తమ అభిమాన నాయకుల వెంట తామూ పార్టీ మారడమా.. నమ్మిన పార్టీలోనే కొనసాగ డమా అన్న అయోమ యంలో ఉన్నారు. వైసీపీ అభ్యర్థిని మార్చిన చోట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలకు కొత్త నాయకులకూ సమన్వయం కుదరడం లేదు. దీంతో కార్యకర్తల్లోనూ అసంతృప్తి వ్యక్తమవుతోంది. మొత్తం మీద పార్టీ గ్రాఫ్ పడిపోయిందనే చెప్పాలి.
ఏది ఏమైనా రాష్ట్రంలో తెలుగుదేశం- జనసేన కూటమికి ధీటుటుగా మరో కూటమి ఏర్పాటు అవుతుందన్న వార్తలు ప్రస్తుతం జోరుగా షికారు చేస్తున్నాయి. ఇది ఎంత వరకు వాస్తవ రూపం దాల్చుతుందో చూడాలి.

# దక్షిణాదిలో కమలనాథుల పాగా?

■ వై నాట్ 370 నినాదంతో బిజేపి ప్రచారం ■ అయోధ్య రామాలయం తో దేశ వ్యాప్తంగా బీజేపీకి సానుకూల పరిస్థితులు ■ దక్షిణాదిపై స్పెషల్ ఫోకస్ పెట్టిన కాషాయ పార్టీ అగ్రనేతలు ■ దక్షిణాదిలోని 129 ఎంపీ సీట్లులో కనీసం సగం గెలవాలన్న లక్ష్యం ■ అందివచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే వ్యూహం



- బత్తుల వెంకటరమణ
94407 40015

కేంద్రంలో హ్యాట్రిక్‌పై కన్నేసిన కమలనాథులు అందివచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విషయంపై సీరియస్‌గా దృష్టి సారించారు. ప్రస్తుతం బీజేపీ నినాదం వై నాట్ 370. రామమందిర జోష్లో ఉన్న కమలనాథులు ఈ సార్వత్రిక ఎన్నికల్లో గతంలో సాధించిన 304 సీట్ల కంటే అధిక స్థానాలు గెలవాలని టార్గెట్ పెట్టుకున్నారు. ప్రధాని మోదీ తాము తప్పకుండా 370 సీట్లలో విజయబావుటా ఎగురవేస్తామని గంటాపథంగా చెబుతు న్నారు . 370 స్థానాలను కేవలం భారతీయ జనతా పార్టీ ఒంటరి గానే గెలుస్తుందని స్వయంగా ప్రధాని మోడీయే ధీమా వ్యక్తం చేసిన నేపథ్యంలో ప్రతి ఒక్కసీటూ ఎంతో విలువైనదిగా భావిస్తున్నారు. ఈ క్రమంలో దక్షిణాదిపై స్పెషల్ ఫోకస్ పెట్టారు కాషాయ పార్టీ అగ్రనేతలు. అందులోనూ తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లు సాధించి రెట్టించిన ఉత్సాహంతో ఉంది కమలం పార్టీ. దీంతో.. మెజార్టీ లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించి తిరుగులేని శక్తిగా ఎదగాలని యోచిస్తోంది బీజేపీ. మరి.. వారి ప్లాన్లు తెలంగాణ గడ్డపై ఎంత మేరకు వర్కవుటవుతాయి ?
లోక్‌సభ ఎన్నికల్లో మరోసారి విజయ కేతనం ఎగురవేసి కేంద్రంలో హ్యాట్రిక్ సాధించాలని భావిస్తున్నారు కమలనాథులు. ఇప్పటికే ఆ దిశగా తమ వ్యూహాలు అమలు చేయడం ప్రారంభించారు. ఇటీవలె అయోధ్య రామాల యం ప్రారంభించడంతో దేశ వ్యాప్తంగా బీజేపీకి సానుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని అంచనా వేస్తున్నారు కాషాయ పార్టీ నేతలు. అటు%ొా% విపక్షాలు సైతం ఇదే అభిప్రాయంతో ఉన్నాయంటున్నారు ప్రధాని మోడీ. అంతేకాదు.. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే 370 సీట్లు సాధిస్తుందని%ొా% ఎన్డీఏ కూటమి అయితే.. 400 సీట్లతో తిరుగులేని విధంగా అధికారంలోకి వస్తుందని ఘంటా పథంగా చెప్పుకొస్తున్నారు ప్రధాని నరేంద్రమోడీ.
కేంద్రం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల సంగతి కాస్త పక్కన పెడితే%ొా% కేవలం ప్రధాని మోడీ కేంద్రం గా ఎన్నికలకు వెళ్లనుంది బీజేపీ. ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహాలు అవసరం లేదనే చెప్పాలి. మోడీ చెప్పారంటే చేస్తారనే నినాదాన్ని ప్రధానంగా విన్పిస్తున్నారు బీజేపీ నేతలు. ఈ క్రమంలోనే కేంద్రంలో మరోసారి అధికా రంలో రావాలంటే ప్రతి లోక్‌సభ స్థానంలోనూ సత్తా చాటాలని భావిస్తున్నారు. ఉత్తరాదిలో గత ఎన్ని కలతో పోలిస్తే ఇప్పటికి కమలం పార్టీ మరింత బలంగా ఉందనే వాదన విన్పిస్తోంది. దీంతో దక్షిణాదిపైనే ప్రధానంగా ఫోకస్ పెట్టారు కాషాయ పార్టీ నేతలు.
దక్షిణ భారత దేశంలో ఏపీ, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో 129 ఎంపీ సీట్లున్నాయి. ఇందులో తమిళనాడు 39, కేరళలో 20 సీట్లలో ఒక్కటి కూడా బీజేపీ గెలుచుకునే అవకాశాలు లేవన్న వాదనలున్నాయి. ఇక్కడ బీజేపీ ఒక్క సీటు గెలిచినా అద్భుతమే అని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఇక.. కర్నాటకలో 2019లో గెలిచిన అత్యధిక సీట్లను ఈసారి బీజేపీ నిలబెట్టుకుంటుందా అనేది కూడా అనుమానమే. ఎందుకంటే అక్కడ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఈ ఎన్నికల్లో అది పెద్ద ఎఫెక్టా ఉంటుందనే ప్రచారం ఉంది. అలా కర్నాటకలో బీజేపీ 20 దాకా సీట్లు తెచ్చుకుని, తెలంగాణలో గతసారి నాలుగు సీట్లు గెలుచుకున్నట్టే.. ఈసారి కూడా వాటిని నిలబెట్టుకుంటే పర్వాలేదనే అంచనాలున్నాయి.
అయితే.. సౌత్‌లో మెజార్టీ సీట్లు సాధించేందుకు అవకాశమున్న రాష్ట్రాలుగా కర్నాటక, తెలంగాణ ప్రధానంగా కన్పిస్తున్నాయి. అయితే.. కర్ణాటక విషయం కాస్త పక్కన పెడితే.. తెలంగాణపై బీజేపీ నేతలు ఫోకస్ మరింత పెంచారు. ప్రధానంగా ఇటీవలె జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఎనిమిది స్థానాల్లో విజయం సాధించారు కమలం పార్టీ ఎమ్మెల్యేలు. దీంతో.. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలుపొందాలని వ్యూహాలు రచిస్తున్నారు. సౌత్ లో బలం పెంచుకోవడానికి ప్లాన్ చేస్ఉతన్న బిజేపి తొలుత ఏపిలో వేళలూరుకునే ప్రయత్నాలు ఆరంభించినా ఫలితం నానాటికి తీసుకట్టుగా మారుతోంది. పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చే అవకాశాలు సన్నగిల్లాయి. యిటీవలి అక్కడ మూడు పట్ట భద్రుల రిజల్ట్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేదు అనుభవం మిగిల్చింది. అక్కడ టీడీపీ విజయకేతనం అన్ని పార్టీల్లో గుబులు పుట్టించింది. ఈ క్రమంలోనే సౌత్ లో తన బలం పెంచుకోవాలంటే తెలుగు దేశంతో పొత్తు పెట్టుకోవాలని చూస్తోంది.
ఇందులో భాగంగా పార్టీ అగ్రనేతలతో ప్రచారాన్నిహోరెత్తించనున్నారు. ఇందుకు సంబంధించి ఏయే నేతలు, ఎప్పుడు, ఎక్కడ ప్రచారం నిర్వహించాలనే దానిపై రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు రాష్ట్ర నేతలు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్, గడ్కరీ సహా ఇతర మంత్రులు, పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతోపాటు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రధాన కార్యదర్శులు, సీనియర్లు తెలంగాణ ఎన్నికల ప్రచార పర్వంలో పాలుపంచుకోనున్నారు. అయితే పార్టీకి చెందిన అగ్రనేతలు ప్రచార పర్వంలోకి దిగేందుకు మరికొంత సమయం ఉన్నా..ఈలోగా రాష్ట్ర నేతలు ఆ దిశగా ముందుకు కదిలారు. ప్రధానంగా పది ఎంపీ సీట్లు లక్ష్యంగా పెట్టు కున్న బీజేపీ నేతలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయా నియోజకవర్గాల్లో విజయం సాధించాలని స్కెచ్చులేస్తున్నారు. వాస్త వానికి 2019 ఎన్నికల్లో బీజేపీ సికింద్రాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పార్లమెంటు స్థానాల్లో విజయం సాధించింది. ఈసారి వాటితోపాటు వరంగల్, మహబూబ్‌నగర్, పెద్దపల్లి, మల్కాజ్‌గిరి, మహబూబాబాద్‌లో విజయం సాధించడంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో విజయ సంకల్ప యాత్రలు ప్రారంభమయ్యాయి. తెలంగాణను ఐదు క్లస్టర్లుగా విభజించి.. ప్రచారాన్ని ఒకేసారి ప్రారంభించింది కాషాయదండు. అంతేకాదు.. ఆదివాసీ లు, ఎస్సీ సామాజిక వర్గం ఓటర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను టార్గెట్ చేసి ఆయా ప్రాంతాల్లో కమలం జెండా ఎగుర వేయాలన్న లక్ష్యంతో వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు బీజేపీ నేతలు.
ఏపీలో టీడీపీతో పొత్తులతో ఒకటి రెండు స్థానాలు వచ్చినా ఓవరాల్‌గా చూస్తే 129 నుంచి బీజేపీకి దక్కేవి పాతికకు మించి ఉండవనే చర్చ జరుగుతోంది. అలాగే.. మహారాష్ట్రలో శివసేనతో కలసి గతసారి బీజేపీ బాగానే పెర్ఫార్మ్ చేసింది. ఈసారి సీట్లు తగ్గవచ్చనే వాదనలున్నాయి. పశ్చిమ బెంగాల్లో కూడా బీజేపీకి గతసారి వచ్చిన 18 సీట్ల కంటే పెరిగినా ఒకటి రెండు అదనం అవుతాయే తప్ప పెను ప్రభంజనం అయితే ఉండదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇక.. బీహార్ లో గతసారి బీజేపీ స్వీప్ చేసి పారేసింది. ఈసారి అలా కాదు.. లాలూ నాయకత్వంలోని ఆర్జేడీ, కాంగ్రెస్ కమ్యూనిస్టుల కూటమి నుంచి గట్టి పోటీ ఉండే అవకాశాలున్నాయి. అయినా.. మెజారిటీ సీట్లు గెలుచుకుంటే ఓకే అని చెప్పాలి. ఇలా చూసుకుంటే పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ వంటి చోట్ల సీట్లు బాగా తగ్గుతాయి. ఓవరాల్గా చూస్తే బీజేపీకి రామ మందిరం ద్వారా కానీ ఇండియా కూటమి పటిష్టం కాకపోవడం వల్ల కానీ మరోసారి విజయం సాధించేందుకు చాన్స్ ఉండవచ్చు.. కానీ 370 ఎంపీ సీట్లు సొంతంగా ఎలా వస్తాయన్నది మాత్రం విశ్లేషకులకే అర్థం కాని పరిస్థితి ఉంది.
ఓటర్లను ఆకట్టుకోవడమే కాదు%ొా% ప్రత్యర్థి పార్టీలపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ ముందుకు సాగుతున్నారు కమలం నేతలు. తాము అధికారంలోకి వస్తే మోడీ నేతృత్వంలో ఏం చేస్తామో చెప్పడమే కాదు.. గత ప్రభుత్వంతోపాటు ప్రస్తుత సర్కారు ఏం చేస్తున్నాయి.. ఎలా చేస్తున్నాయి అనే అంశాలపై ఫోకస్ చేసి మరీ విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు బీజేపీ నేతలు. ఆర్టికల్ 370 రద్దు చేసినందుకు%ొా% బీజేపీకి 370 సీట్లు ఇవ్వాలంటూ సరికొత్త నినాదం విన్పిస్తున్నారు మరి కొందరు కమలం నేతలు.
అయితే.. బీజేపీకి 2019లో వచ్చిన 304 ఎంపీ సీట్ల కంటే కొంచెం తగ్గినా సొంత మెజారిటీతో మూడోసారి అధికారంలోకి వస్తే అది అతి పెద్ద విజయంగానే చూడాలని అనలిస్టులు చెబుతున్నారు. బీజేపీ మాత్రం వై నాట్ 370 సీట్స్ అంటోంది.. ఇక తన మిత్రపక్షాలతో కలిపి ఏకంగా 400 స్థానాల్లో పాగా వేయడం పక్కా అని మోదీ ధీమా వ్యక్తం చేస్తున్నారు
అంతేకాదు.. ప్రజల కోసం పాటు పడే ప్రధాని మోదీని మరోసారి గద్దెనెక్కించేందుకు వీలుగా తెలంగాణలోని అన్ని పార్లమెంటు స్థానాల్లో కమలాన్ని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్. తెలంగాణ బీజేపీ చేపడుతున్న ఈ ప్రచార యాత్రలు మొత్తం 17 పార్లమెంటు పరిధిలోని 114 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాగుతాయి.అలాగే ఏది ఏమైనా మొత్తం ఐదువేల కిలోమీటర్ల మీర యాత్ర నిర్వహించనున్నారు బీజేపీ నేతలు. మరి.. బీజేపీ నేతలు చేపడుతున్న ఈ యాత్రలు ఎంత మేరకు ఓట్లు రాలుస్తాయి.. సీట్లు తీసుకొస్తాయి అన్నది తేలాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. .

# అన్యాయ మార్గాల నివారణ బిల్లు నిలువరిస్తుందా ?

ప్రభుత్వ రిక్రూట్‌మెంట్ పరీక్షల్లో మోసాలను అరికట్టేందుకు, ఫిబ్రవరి 9న పార్లమెంటు పబ్లిక్ ఎగ్జామినేషన్స్ బిల్లు, 2024 ను ఆమోదించింది, ఇది "అత్యంత పారదర్శకతను తీసుకురావడానికి పబ్లిక్ పరీక్షల్లో "అన్యాయమైన మార్గాలను" ఉపయోగించకుండా నిరోధించడం లక్ష్యంగా పెట్టుకుంది. సరసత విశ్వసనీయత. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ బిల్లు 2024 ప్రత్యేకత అని కేంద్రం జబ్బలు చరుచు కుంటున్నది. శతకోటి దరిద్రులకు అనంతకోటి ఉపాయాలు, ఉత్తరప్రదేశ్ కానిస్టేబుల్ పరీక్ష 2024 ప్రశ్నపత్రం లీక్ అయిందనే వాదనలతో సోషల్ మీడియా ఇటీవల సంచలనం సృష్టించింది. శనివారం సాయంత్రం నుంచి, అనేక మంది సోషల్ మీడియా ద్వారా యూపీ పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్ష పేపర్ లీక్ అయినట్లు పేర్కొన్నారు. అదనంగా, ఈ క్లెయిమ్‌లకు మద్దతు ఇచ్చే అనేక స్క్రీన్‌షాట్‌లు ప్రచారం చేయబడ్డాయి. యూపీ లో 2017 నుండి నిన్నటి పోలీసు నియామక పరీక్షలు కలిపి 18 సార్లు పేపర్ లీక్ అయ్యింది. ఆచారం చెప్పిన హరిదాసు అదే కూటికి ఎగబడినట్లు, చట్టం చేసిన బీజేపీ పరీక్షల్లో అన్యాయ మార్గాలను నిలువరించలేక పోయింది.

**పరీక్షలో "అన్యాయమైన మార్గాలను" ఉపయోగించడం అంటే ఏమిటి?**

బిల్లులోని సెక్షన్ 3 పబ్లిక్ పరీక్షల్లో "ద్రవ్య లేదా తప్పుడు లాభం కోసం" అన్యాయమైన మార్గాలను ఉపయోగించిన కనీసం 15 చర్యలు విశదీకరించబడింది. "ప్రశ్నపత్రం లీకేజీ లేదా ఆన్సర్ కీ లేదా దానిలో కొంత భాగం" అలాంటి లీకేజీకి సహకరించడంబీ "అధికారం లేకుండా ప్రశ్నపత్రం లేదా ఆప్టికల్ మార్క్ రికగ్నిషన్ రెస్పాన్స్ షీట్ యాక్సెస్ చేయడం లేదా స్వాధీనం చేసుకోవడం"బీ "ఆప్టికల్ మార్క్ రికగ్నిషన్ రెస్పాన్స్ షీట్ తో సహా ఆన్సర్ షీట్లను ట్యాంపరింగ్ చేయడం"బీ "పబ్లిక్ పరీక్షల సమయంలో ఏదైనా అనధికార వ్యక్తి ద్వారా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ప్రశ్నలకు పరిష్కారం అందించడం" మరియు పబ్లిక్ పరీక్షలో "అభ్యర్థికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహాయం చేయడం". ఈ విభాగం "అభ్యర్థుల షార్ట్-లిస్టింగ్ కోసం అవసరమైన ఏదైనా పత్రాన్ని ట్యాంపరింగ్ చేయడం లేదా అభ్యర్థి యొక్క మెరిట్ లేదా ర్యాంక్‌ను ఖరారు చేయడం" కూడా జాబితా చేస్తుందిబీ "కంప్యూటర్ నెట్‌వర్క్ లేదా కంప్యూటర్ వనరు లేదా కంప్యూటర్ సిస్టమ్‌తో ట్యాంపరింగ్"బీ "నకిలీ వెబ్‌సైట్‌ని సృష్టించడం" మరియు "నకిలీ పరీక్ష నిర్వహించడం, నకిలీ అడ్మిట్ కార్డులు లేదా ఆఫర్ లెటర్‌లను మోసం చేయడానికి లేదా ద్రవ్య లాభం కోసం" చట్టవిరుద్ధమైన చర్యలు.

**"పబ్లిక్ పరీక్షలు" అంటే ఏవి?**

సెక్షన్ 2(కె) ప్రకారం, బిల్లు యొక్క షెడ్యూల్‌లో జాబితా చేయబడిన "పబ్లిక్ ఎగ్జామినేషన్ అథారిటీ" లేదా "కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేయబడిన ఏదైనా ఇతర అధికారం" ద్వారా నిర్వహించబడే ఏదైనా పరీక్షగా "పబ్లిక్ ఎగ్జామినేషన్" నిర్వచించబడుతుంది. షెడ్యూల్‌లో ఐదు పబ్లిక్ పరీక్షల అధికారాలు ఉన్నాయి: (1) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇది సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్‌లు, కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్, ఇంజినీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ మొదలైనవిబీ (2) కేంద్ర ప్రభుత్వంలో గ్రూప్ సి (నాన్ టెక్నికల్) మరియు గ్రూప్ బి (నాన్ గెజిటెడ్) ఉద్యోగాల కోసం రిక్రూట్ చేసే స్టాఫ్ సెలక్షన్ కమిషన్ )బీ (3) రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు, భారతీయ రైల్వేలలో గ్రూప్‌లు సి మరియు డి సిబ్బందిని నియమించడంబీ (4) జాతీయం చేయబడిన బ్యాంకులు మరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల కోసం అన్ని స్థాయిలలో నియామకం చేసే ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ మరియు (5) నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, ఇది జేఈఈ (మెయిన్), నీట్, యుజిసి నెట్ కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ మొదలైన వాటిని నిర్వహిస్తుంది.

**ప్రతిపాదిత చట్టం ఉల్లంఘనలకు ఏ శిక్షను అందిస్తుంది?**

బిల్లులోని సెక్షన్ 9 అన్ని నేరాలు గుర్తించదగినవి, నాన్-బెయిలబుల్ మరియు నాన్-కాంపౌండబుల్ అని పేర్కొంది - అంటే వారెంట్ లేకుండా అరెస్టు చేయవచ్చు మరియు బెయిల్ సరైనది కాదుబీ బదులుగా, నిందితుడు బెయిల్‌పై విడుదల చేయడానికి తగినవాడో కాదో మేజిస్ట్రేట్ నిర్ణయిస్తారు. నాన్-కాంపౌండబుల్ నేరం అంటే ఫిర్యాదుదారు మరియు నిందితులు రాజీ కుదుర్చుకున్నప్పుడు కూడా ఫిర్యాదుదారు కేసును ఉపసంహరించుకోలేదు మరియు విచారణ తప్పనిసరిగా అనుసరించాలి."అన్యాయమైన మార్గాలు మరియు నేరాలను ఆశ్రయించే ఏ వ్యక్తి లేదా వ్యక్తులకు" శిక్ష మూడు నుండి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు రూ. 10 లక్షల వరకు జరిమానా విధించబడుతుంది. దోషి జరిమానా చెల్లించడంలో విఫలమైతే, "భారతీయ న్యాయ సంహిత, 2023లో నిబంధనల ప్రకారం అదనపు జైలు శిక్ష విధించబడుతుంది" అని బిల్లులోని సెక్షన్ 10(1) పేర్కొంది. సెక్షన్ 10(2) ప్రకారం, పరీక్ష నిర్వహణ కోసం "ఏదైనా కంప్యూటర్ రిసోర్స్ లేదా ఏదైనా మెటీరియల్‌ని, దానిని ఏ పేరుతో పిలవవచ్చు" అనే సపోర్టును అందించడానికి నిమగ్నమై ఉన్న సర్వీస్ ప్రొవైడర్‌కు రూ. 1 కోటి వరకు జరిమానా విధించబడుతుంది. ఇతర జరిమానాలు. వ్యవస్థీకృత పేపర్ లీక్‌ల కేసుల్లో కఠినమైన శిక్షను బిల్ అంది స్తుంది, ఇక్కడ "వ్యవస్థీకృత నేరం" అనేది "పబ్లిక్ పరీక్షలకు సంబంధించి తప్పుడు లాభం కోసం భాగస్వామ్య ఆసక్తి కొనసాగించడానికి లేదా ప్రోత్సహించడానికి" కుట్రలో వ్యక్తుల సమూహం చట్టవిరుద్ధమైన చర్యగా నిర్వచించబడింది. సెక్షన్ 11(1) ప్రకారం వ్యవస్థీకృత నేరానికి శిక్ష "ఐదేళ్ల కంటే తక్కువ కాకుండా పదేళ్ల వరకు పొడిగించవచ్చు" మరియు "కోటి రూపాయల జరిమానా కంటే తక్కువ ఉండకూడదు".

**ప్రభుత్వం ఈ బిల్లు ఎందుకు తెచ్చింది?**

ఇటీవలి సంవత్సరాలలో దేశవ్యాప్తంగా రిక్రూట్‌మెంట్ పరీక్షలలో ప్రశ్నపత్రం లీక్ అయిన కేసులు చాలా పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఇటీవల జరిపిన పరిశోధనలో గత ఐదేళ్లలో 16 రాష్ట్రాల్లో కనీసం 48 పేపర్ లీక్‌లు జరిగాయి, ఇందులో ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియకు అంతరాయం కలిగింది. దాదాపు 1.2 లక్షల పోస్టులకు కనీసం 1.51 కోట్ల మంది దరఖాస్తుదారుల జీవితాలను లీక్‌లు ప్రభావితం చేస్తాయి. బిల్లు యొక్క ఆబ్జెక్ట్స్ మరియు కారణాల స్టేట్‌మెంట్ ఇలా చెబుతోంది: "పబ్లిక్ పరీక్షల్లో అవకతవకలు పరీక్షల జాప్యానికి రద్దుకు దారితీస్తాయి, లక్షలాది మంది యువత అవకాశాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. ప్రస్తుతం, అన్యాయమైన మార్గాలను అవలంబించే లేదా పాల్పడిన నేరాలను ఎదుర్కోవడానికి నిర్దిష్ట ముఖ్యమైన చట్టం ఏదీ లేదు. పరీక్షా విధానంలో దుర్బలత్వాన్ని ఉపయోగించుకునే అంశాలను సమగ్ర కేంద్ర చట్టం ద్వారా గుర్తించి సమర్థవంతంగా పరిష్కరించడం అత్యవసరం.

- డా. యం. సురేష్ బాబు, 99899 88912

సూర్య
విజయవాడ
శుక్రవారం
23 ఫిబ్రవరి 2024


# మేడారం జాతరకు జాతీయ పంట గుర్తింపు సాధ్యం కాదు

● మేడారం జాతరకు వచ్చిన కిషన్ రెడ్డి ● సమ్మక్క-సారలమ్మల దర్శనం ● నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పణ ● జాతీయ పండుగ విధానం ఎక్కడా లేదని వెల్లడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి మేడారం జాతరకు విచ్చేశారు. ఇక్కడ కొలువు దీరిన సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్నారు. వనదేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. కాగా, మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలంటూ ఇటీవల వస్తున్న ప్రతిపాదనలపై కిషన్ రెడ్డి స్పందించారు. మేడారం జాతరకు జాతీయ పండుగ హోదా కల్పించాలని చాలామంది అడుగుతున్నారని, అయితే, జాతీయ పండుగ అనే విధానం ఎక్కడా లేదని, అందువల్ల మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు.

మేడారం జాతరకు అంతర్జాతీయ గుర్తింపు లభించేందుకు కృషి చేస్తానని కిషన్ రెడ్డి చెప్పారు. ఇక, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం టెంపరరీ క్యాంపస్ ఏర్పాటు చేస్తున్నామని, ఇది అమ్మవార్ల దయగానే భావిస్తామని తెలిపారు. ఈ ట్రైబల్ వర్సిటీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఉంటుందని కిషన్ రెడ్డి వివరించారు. వర్సిటీ భవనాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారని, ఈ ఏడాదే ప్రవేశాలు ఉంటాయని వెల్లడించారు. వర్సిటీలో అధిక భాగం సీట్లు తెలంగాణ విద్యార్థులకే కేటాయిస్తారని స్పష్టం చేశారు.

# రైతు సంక్షేమమే మా లక్ష్యం

● చెరుకు కొనుగోలు ధరల పెంపు ● కేంద్ర మంత్రి వర్గం ఆమోదం ● వ్యవసాయం కర్షకులకు లాభసాటిగా మారాలి ● దేశ వ్యాప్త అన్నదాతల డిమాండ్లను పరిష్కరిస్తాం ● కేంద్ర నిర్ణయంతో కోట్లాది మంది రైతులకు ప్రయోజనం ● ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



న్యూఢిల్లీ... దేశంలోని రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. చెరకు కొనుగోలు ధరల పెంపుదలకు కేంద్ర మంత్రివర్గం నుంచి ఆమోదం లభించిన నేపథ్యంలో మోదీ ఈ విధంగా వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్నదాతలకు సంబంధించి ప్రతి డిమాండ్ను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ నేపథ్యంలోనే చరిత్రాత్మక నిర్ణయం వెలువడింది. చెరకు కొనుగోలు ధర పెంపునకు ఆమోదం లభించింది. దీంతో కోట్లాది మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది అని మోదీ పోస్టు చేశారు ఈ పెంపుదలతో కోట్లాది మంది చెరకు రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం సహా పలు డిమాండ్లతో దిల్లీ చలో ఆందోళనను తలపెట్టిన అన్నదాతలు ఈ నెల 13 నుంచి పంజాబ్-హరియాణా రాష్ట్రాల సరిహద్దుల్లోని శంభు, ఖనౌరీల వద్ద వేల సంఖ్యలో గుమిగూడి ఉన్న సంగతి తెలిసిందే. వారు నిన్న దిల్లీ దిశగా తమ నిరసనను ఉధ్ధృతం చేసేందుకు యత్నించారు. ఇప్పటికే నాలుగు దఫాలుగా కేంద్రం, రైతుల సంఘాల మధ్య చర్చలు జరిగినప్పటికీ పురోగతి కన్పించలేదు. ఐదో రౌండ్ చర్చలకు రైతు నేతలను కేంద్రం ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర నిర్ణయం వెలువడింది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ చెరకు గిట్టుబాటు ధరను పెంచింది. గతంతో పోలిస్తే క్వింటాల్కు రూ.25 పెంచింది.దీంతో మద్దతు ధర రూ.340కు చేరింది. 2023-24తో పోలిస్తే ఇది 8శాతం అధికం. ఈ సవరించిన ధర 2024 అక్టోబరు 1 నుంచి అమల్లోకి వస్తుంది. చక్కెర సీజన్ 2024-25 (అక్టోబర్-సెప్టెంబర్) కోసం చక్కెర మిల్లులు చెల్లించాల్సిన చెరకు న్యాయమైన, లాభదాయక ధర (ఎఫ్ఆర్పీ)కి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో చెరకు ఎఫ్ఆర్పీ క్వింటాల్కు రూ. 340 ప్రాథమిక రికవరీ రేటు 10.25 శాతంగా నిర్ణయించారు. 10.25% కంటే ఎక్కువ రికవరీలో ప్రతి 0.1% పెరుగుదలకు, క్వింటాల్కు రూ. 3.32 ప్రీమియం అందించనున్నారు. ఇదేకాకుండా 9.5 శాతం లేదా అంతకంటే తక్కువ రికవరీ కలిగిన చక్కెర మిల్లులకు ఎఫ్ఆర్పీ క్వింటాల్కు రూ.315.10గా నిర్ణయించారు. కొత్త రేట్లు 2024, అక్టోబర్ 1 నుండి వర్తించనున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ కొత్త రేట్లకు ఆమోదముద్ర వేసింది. ప్రస్తుత సీజన్ 2023-24లో చెరకు ఎఫ్ఆర్పీ కంటే ఇది 8 శాతం ఎక్కువ అని తెలుస్తోంది. ఈ నిర్ణయంతో ఐదు కోట్ల మందికి పైగా చెరకు రైతులకు లబ్ధి చేకూరనుంది.

# కరెంట్ కట్ చేస్తే వేటే

● సస్పెన్షన్ సైతం వెనుకాడం ● విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంపై సీఎం ఆగ్రహం ● ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే కుట్రలను సహించేది లేదని హెచ్చరిక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో ఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పుడున్న అవసరాలకు సరిపడేంత విద్యుత్తును ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ప్రభుత్వం తరవున ఎక్కడా విద్యుత్తు కోతలను విధించటం లేదని సీఎం స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా పెరిగిందని చెప్పారు. ఇటీవల పలు చోట్ల విద్యుత్తు సరఫరా నిలిపేసిన సంఘటనలపై ముఖ్యమంత్రి విద్యుత్తు శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు, విద్యుత్తుపై దుష్ప్రచారం చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అటువంటి అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. గతంతో పోల్చితే విద్యుత్ సరఫరా పెంచినప్పటికీ, కోతలు పెడుతున్నారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీదేనని విద్యుత్తు శాఖ అధికారులను ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు. సచివాలయంలో గృహజ్యోతి, రూ.500కే సిలిండర్ పథకాలపై సమీక్షకు ముందు ముఖ్యమంత్రి విద్యుత్ కోతలపై సాగుతున్న ప్రచారంపై అధికారులను ప్రశ్నించారు. గతేడాదితో పోల్చితే గత రెండు నెలల్లో విద్యుత్ సరఫరా ఎక్కువగా చేసినట్లు ట్రాన్స్ కో జెన్ కో సీఎండీ రిజ్వీ సమాధానమిచ్చారు. ఇటీవల రాష్ట్రంలో మూడు సబ్ స్టేషన్ల పరిధిలో కొంత సేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని తెలిపారు. దానికి కారణాలు ఏమిటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సబ్ స్టేషన్లలో లోడ్ హెచ్చుతగ్గులను డీఈలు సరి చూసుకుంటూ ఉండాలని, అలా చూసుకోకపోవడంతో సమస్య తలెత్తిందని అధికారులు తెలియజేశారు. అలా నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏవైనా మరమ్మతులు, ఇతర అంశాలకు సరఫరా నిలిపివేయాల్సి వస్తే ముందుగానే ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నియమితులైన కొందరు క్షేత్రస్థాయి సిబ్బంది అత్యుత్సాహంతో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు ఉద్దేశ్యపూర్వకంగా కోతలు పెడుతున్నారనే సమాచారం తమకు ఉందని సీఎం హెచ్చరించారు. ఎక్కడైనా అయిదు నిమిషాలకు మించి విద్యుత్ సరఫరా నిలిచిపోతే అందుకు గల కారణాలపై వెంటనే సమీక్షించుకోవాలని చెప్పారు. సాంకేతిక, ప్రకృతిపరమైన కారణాలు మినహా ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కోతలకు కారణమైతే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో డిమాండ్ కు అనుగుణంగా సరిపడేంత విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. విద్యుత్తు అవసరం ఎక్కువగా ఉండే ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ పీక్ సీజన్కు సరిపడేంత విద్యుత్తును అందించే కార్యాచరణను ఇప్పటికే సిద్ధం చేసుకుంది. ఫిబ్రవరిలో ఒకటో తేదీ నుంచి 13వ తేదీ వరకు రోజుకు 264.95 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా అయింది. గత ఏడాది అదే వ్యవధిలో 242.44 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా జరిగింది. నిరుడు జనవరిలో 230.54 మిలియన్ యూనిట్లు సరఫరా కాగా, ఈ ఏడాది జనవరిలో అంతకంటే ఎక్కువగా 243.12 మిలియన్ యూనిట్లు సరఫరా అయింది.

## తెలంగాణ టిడిపి రాష్ట్ర
# వాణిజ్య విభాగం నియామకం

● ఆదేశాలు జారీ చేసిన హైకమాడ్ ● రాష్ట్ర అధ్యక్షులుగా దుర్గారావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మరియు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం మేరకు గురువారం ప్రకటించారు. టిడిపి తెలంగాణ విభాగం అధ్యక్షుడిగా వెలివెల దుర్గా రావు నియమితులయ్యారు. అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏచూరి అనంత రాములు( మిర్యాలగూడ), కుందారపు ప్రవీణ్ ,జాలయ్య గౌడ్, తిరుమల శెట్టి గిరిబాబు ,బోనాల ప్రసాద్, నాలం రాంబాబు ,అక్కినేపల్లి కాశీనాథం, కలమల మహేందర్, కడియాల రమేష్ నియమితులయ్యారు .అదేవిధంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలుగా కోడె వాసుదేవరావు, అలిశెట్టి నారాయణ, బచ్చు బాల ప్రభు, కందిబండ నరసింహారావు, మహేష్ బలుమూరి, అనిశెట్టి సతీష్ , నగేష్ గుప్తా, వల్లకొండ శ్యాంసుందర్, కిషోర్ అగర్వాల్ నియమితులయ్యారు. అలాగే రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిదులుగా దిలీప్ కుమార్ మొవ్వ, అంగోతు నాగేశ్వరరావు, రాములు మాడుగుల, మల్లికార్జునరావు, ఉదయ్ కుమార్ గుప్తా నియమితులయ్యారు.

రాష్ట్ర కోశాధికారిగా కే. మధుబాబు ను నియమించారు. అదేవిధంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మోత్కూరి రాజేందర్ గౌడ్, దయానంద్ ,అక్కినేపల్లి శ్రీనివాస్, కే.డి. దినేష్, అలిమిల్ల కిషన్, అయితా మల్లేశం, దామ శ్రీనివాసరావు ,తుమ్మలపల్లి నరసింహారావు, బత్తిని దుర్గారావు గౌడ్ , మారంపూడి రవికుమార్, చాటపల్లి రాజేష్ ,శేషం రామకృష్ణ గౌడ్, అల్లావుల ఉపేందర్ యాదవ్, బోడ సోమయ్య, సంతోష్ గుప్తా , గారేపల్లి నవీన్ ,విజయ రాటి, శివశంకర్, గరిపెల్లి శ్రావణ్ కుమార్ లను నియమించినట్లు చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శులుగా జూలూరి శ్రీధర్, నరసింహారావు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, మాదా రాము,

తౌటం సంపత్ ,బైరి శేషాద్రి, కాశ్యప్ కుమార్, ఉదీప్త, నైనాల శివరామకృష్ణ, గుడిపూడి సీతారామారావు, ఎర్రగుంట వెంకటసూర్య తేజ, హనుమాన్ల శ్రీనివాస్ ,నువ్వుల సీతారాం కుమార్, గద్దె హేమంత్ సాయికుమార్, నిమ్మరబోయిన గంగయ్య, కొర్ర ప్రసాద్, ఈ పూరి సందీప్, మైదాల సుధాకర్, కంటిపూడి రాజేష్ నియమితులయ్యారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు వి. దుర్గారావు తెలియజేశారు.

చంద్రబాబుకు కృతజ్ఞతలు

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులుగా నియమితులైన దుర్గారావు మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి అధ్యక్ష పదవిలో నియమించిన నేపథ్యంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ,నారా భువనేశ్వరి, జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు తన శాయ శక్తులు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా పార్టీ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని , మొత్తం 63 మందికి అన్ని జిల్లాల నుంచి ప్రాతినిధ్యం కల్పించే విధంగా కూర్పు జరిగినట్టు దుర్గారావు తెలియజేశారు. త్వరలోనే ప్రమాణ స్వీకారం ఉంటుందని ఆయన అన్నారు.

# వన దేవతలకు వందనం

● మేడారంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం ● సమ్మక్క-సారలమ్మ తల్లులకు ప్రణమిల్లిన భక్తజనం ● జన వనంగా మారిన మేడారం ● సమ్మక్క తల్లి గద్దెకు చేరడంతో ప్రధాన ఘట్టం ఆవిష్కరణ ● సమ్మక్క నామస్మరణతో మారుమ్రోగిన మేడారం

మేడారం సూర్య బ్యూరో, ఫిబ్రవరి 24 (మేజర్ న్యూస్) : మేడారంలో గురువారం అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. పౌర్ణమి వెలుగుల్లో భక్తులను ఆశీర్వదించేందుకు మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులు మేడారం గద్దెల కు వచ్చి సమ్మక్క రాకతో నలుగురు వనదేవతలు మేడారం చేరుకొని మేడారం జాతరకు పరిపూర్ణతను తీసుకు వచ్చారు. శుక్రవారం భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తూ శనివారం రాత్రి తిరిగి వన దేవతలు జనం నుండి తిరిగి వనప్రవేశం చేస్తారు. రెండు సంవత్సరాలపాటు భక్తజనకోటి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అవురూప క్షణాలను ఆస్వాదించేందుకు భక్తులు గురువారం రాత్రి ఆరాటపడ్డారు. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లులుగా ప్రసిద్ధికెక్కిన మేడారం జాతరలో గురువారం ప్రధాన ఘట్టం ఆవిష్కృతమైంది. చిలకలగుట్ట నుండి సమ్మక్క తల్లి మేడారం గద్దె పైకి వచ్చి చేరే అవురూప క్షణాలను వీక్షించేందుకు కోటి కనులు ఎదురుచూశాయి. ఈ సందర్భంగా జయహో సమ్మక్క నినాదాలతో జయ జయ ధ్వానాలతో మేడారం పరిసర గ్రామాలను మారు మ్రోగిపోయాయి. సమ్మక్క తల్లి ఆగమనానికి ముందే మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శబరిష్ పలుడు అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రధాన పూజారులు సిద్ధబోయిన మునిందర్, కొక్కెర కృష్ణయ్య, చంద బాబురావు, సిద్ధబోయిన మహేష్, సిద్దబోయిన లక్ష్మణరావు పూజారులు చిలకలగుట్ట ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడి నుండి సమ్మక్క కొలువైన ప్రాంతంలో గుట్టమీద పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్క తల్లిని చిలకలగుట్ట నుండి మేడారం చర్చే అద్భుత సన్నివేశం వర్ణనాయితీతం. సమ్మక్క తల్లి ఆగమనానికి ముందు జిల్లా ఎస్పీ సమ్మక్క వస్తుందని నిదర్శనంగా ఏకే 47 ఆయుధంతో గాలిలో మూడు రౌండ్లు కాలుస్తూ తల్లికి స్వాగతం పలుకుతారు. సమ్మక్క తల్లిని ప్రధాన పూజారి ఇతర పూజారులు అత్యంత





భక్తిశ్రద్ధలతో అత్యంత జాగ్రత్తగా చిలకల గట్టునుండి నేరుగా మేడారం సమ్మక్క ఆలయానికి పూజారులు తీసుకొని వస్తారు. సమ్మక్క ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం అక్కడి నుండి సమ్మక్క తల్లి కుంకుమ భరిన రూపంలో మేడారం గద్దెలపైకి వచ్చి చేరుతుంది. సమ్మక్క తల్లి గద్దెలకు చేరే ముందు సారలమ్మ, పడిగిద్దరాజు, గోవిందరాజుల గద్దెలకు చేరుకొని తిరిగి సమ్మక్క గద్దె పైకి వచ్చి చేరుతుంది. ఈ సమయంలో గద్దెల ప్రాంగణంలో విద్యుత్ సరఫరాను కొన్ని క్షణాలపాటు అధికారులు పూర్తిగా నిలిపివేస్తారు. ఈ అవురూప సుందర దృశ్యాలను వీక్షించేందుకు, మొక్కులు చెల్లించేందుకు కోట్లాదిమంది భక్తజనం ఎదురుచూపులు గురువారం ఫలించాయి. తల్లి రాకతో వరాలు పట్టేవాళ్ళు పూలకాలతో ఊగిపోవడం కనిపించింది. సమ్మక్క నడిచే దారి వెంట అందమైన ముగ్గులతో నీళ్లు ఆరబోసి స్వాగతం పలికారు. దారి పొడవున అద్భుతమైన ముగ్గులు సమ్మక్క తల్లికి స్వాగతం పలుకుతూ భక్తులు ఏర్పాటు చేశారు.

## పుతిన్ లాంటి అధ్యక్షులతో
# అణుయుద్ధం ముప్పు

● అమెరికా అధ్యక్షుడు బైడెన్ తీవ్ర వ్యాఖ్యలు ● ప్రతిపక్ష నాయకుడు నావల్నీ నన్ను బాధ్యుడిని చేయటమేంటి ● అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ భగ్గుమన్న బైడెన్



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి నోరు జారారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ( ను అసభ్య పదజాలంతో దూషించారు. ఆయన వల్ల అణుయుద్ధం రూపంలో మానవాళి మనుగడకు ముప్పు పొంచి ఉందన్నారు. బుధవారం శాన్ఫ్రాన్సిస్కోలో విలేకరుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. పుతిన్ లాంటి వెర్రి వ్యక్తులు అధ్యక్షులుగా ఉన్నంతకాలం అణుయుద్ధం గురించి ఆందోళన చెందాల్సిందే. అలాంటి వ్యక్తులతో మానవాళి మనుగడకు ప్రమాదం. శుక్రవారం నుంచి రష్యాపై కొత్త ఆంక్షలు విధిస్తాం అని బైడెన్ తెలిపారు. ఈ సమావేశంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పైనా విమర్శలు చేశారు. రష్యా ప్రతిపక్ష నాయకుడు నావల్నీ మృతికి, తాను ఎదుర్కొంటున్న న్యాయపరమైన సమస్యలకు ముడిపెడుతూ ట్రంప్ మాట్లాడటాన్ని బైడెన్ తప్పుబట్టారు.

**అంతరిక్షంలో మా అణ్వాస్త్రాలు లేవు: పుతిన్**

పుతిన్పై బైడెన్ విమర్శలు చేయడం ఇదే తొలిసారి కాదు. ఉక్రెయిన్పై రష్యా సైనిక చర్య ప్రారంభమైన నాటినుంచి పుతిన్ విధానాలపై బైడెన్ తీవ్ర విమర్శలు చేస్తునే ఉన్నారు. పలు సందర్భాల్లో ఆయనను కసాయి, యుద్ధ నేరస్థుడిగా పేర్కొన్నారు. ఇటీవల అనుమానాస్పద రీతిలో జైల్లో మృతి చెందిన రష్యా ప్రతిపక్ష నాయకుడు నావల్నీ మృతికి పుతినే కారణమని ఆరోపించారు. మరోవైపు ట్రంప్ కంటే బైడెన్ ఎంతో మేలని రష్యా అధ్యక్షుడు ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది నవంబర్లో జరగబోయే అధ్యక్ష ఎన్నికల్లో బైడెన్ గెలవాలని మాస్కో కోరుకుంటున్నట్లు తెలిపారు.

# మోడీ రైతులను కాల్చి చంపుతున్నారు

**ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ సుజాత పాల్**




తెలంగాణ బ్యూరో', ప్రతినిధి: గాంధీ భవన్లో రైతులు వారి న్యాయమైన డిమాండ్ సాధన కోసం ఢిల్లీకి వెళ్తే వారిపై ఉక్కుపాదం మోపిన మోడీ ప్రభుత్వ తీరుపై జరిగిన పత్రికా, విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ సుజాత పాల్, టీపీసీసీ అధికార ప్రతినిది డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సుజాత పాల్ మాట్లాడుతూ రైతులు వారి న్యాయమైన డిమాండ్ సాధన కోసం ఢిల్లీకి వస్తే, మోడీ రైతులకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని, రైతులు పంటలకు కనీస మద్దతు ధరలను చట్టబద్ధం చేయాలని మోడీని కలవడానికి వస్తే ఒక యువ 20 ఏళ్ల రైతును మోడీ ప్రభుత్వం కాల్చి చంపిందని, న్యాయం కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తుంటే, మోడీ రైతులను కాల్చు చంపుతున్నారని అన్నారు. ఇది భారత్ పాక్ సరిహద్దులో జరుగుతున్న యుద్ధం కాదని, ఢిల్లీ-హరియాణా సరిహద్దులో అన్నదాతలు చేస్తున్న ఆందోళనల్లో రైతులపై మోడీ సర్కారు చేస్తున్న యుద్ధం అని అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మళ్ళీ రైతులు ఉద్యమం చేస్తున్నారని, రైతు వ్యతిరేక ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అని, గతంలో కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న నిరంకుశ మోడీ ప్రభుత్వం ఉత్తర్ ప్రదేశ్ లో అధికార మదంతో రైతులని కారుతో తొక్కించి అనేక మంది రైతులు ప్రాణాలు కోల్పోవడానికి కారణమయిందని, రైతన్నలకు కాంగ్రెస్ పార్టీ ఆసరాగా నిలుస్తుందని, మోడీ ప్రజా వ్యతిరేకంగా పాలన చేస్తున్నారని, ప్రజలు తిరగబడే రోజులు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు భవానీ రెడ్డి, వచన్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ సంకల్పయాత్రకు అనూహ్య స్పందన

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీజేపీ చేపట్టిన విజయసంకల్ప యాత్రలో భాగంగా ప్రతి నియోజకవర్గం, ప్రతి గ్రామానికి బీజేపీ శ్రేణులు ఉత్సాహంగా పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారని ఏపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయసంకల్ప యాత్ర విజయవంతంగా జరుగుతుండటంతో కాంగ్రెస్ నాయకులు వణికిపోతున్నారన్నారు. బీజేపీ తో పొత్తు పెట్టుకోవడ కోసమే ఫిబ్రవరి 22వ తేదీన మాజీ సీఎం కేసీఆర్ ఢిల్లీకి వెళ్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపణలు చేశారు. బిజెపి ఇమేజ్ ను తగ్గించాలనే ఉద్దేశంతో మ్యానుఫ్యాక్చరింగ్ వార్తలు సృష్టించారు.మాజీ ముఖ్యమంత్రికి ఫ్లైట్ బుకింగ్ నుంచి మొదలు ప్రధాని అపాయింట్ మెంట్ వరకు వార్తలు సృష్టించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పై, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బడి సంజయ్ కుమార్ పై విచక్షణ మరిచి మాట్లాడటాన్ని ఖండిస్తున్నామన్నారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ మాట్లాడుతూ పదేపదే కాంగ్రెస్ నేతలు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై చేస్తున్న వ్యాఖ్యలను ఖండిస్తున్నామనిఇచ్చిన బూటకపు హామీలను నెరవేర్చలేకనే, వాటి నుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు బీజేపీ నేతలపై విమర్శలు చేస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీతో కాంగ్రెస్ పార్టీకి లోపాయికారీ ఒప్పందం ఉంది. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 75 రోజులు గడిచిపోయిందన్నారు. కాళేశ్వరం కేసీఆర్ కుటుంబం ఏటీఎంగా మార్చుకుని వేలకోట్లు నిధులు కాజేసిందని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల వేల ప్రచారం చేశారు. మరి అధికారంలోకి వచ్చాక అవినీతి నాయకులపై ఎందుకు కేసులు నమోదు చేయడంలేదు..? లోక్సభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా విపక్ష పార్టీలకు అయ్యే ఎన్నికల ఖర్చును మొత్తం తానే భరించేందుకు సిద్ధమని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గతంలో చెప్పారు. అన్ని డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు.

# నేషనల్ పవర్ లిఫ్టర్‌కు అండగా ఉంటా

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అమెరికాలో జరిగే వరల్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ కు సెలెక్ట్ అయిన తెలంగాణ బిడ్డ తేజావత్ సుకన్యకు ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. గురువారం సచివాలయంలో మంత్రిని కలిసిన సుకన్య.. మే 17 నుంచి జూన్ 3 వరకు అమెరికాలోని హస్టిన్, టెక్సాస్ లో జరిగే అంతర్జాతీయ పోటీలకు సెలెక్ట్ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకు రావడం జరిగింది.వెంటనే స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి.. తెలంగాణలో ఎందరో మట్టిలో మాణిక్యాలు ఉన్నారని, అండగా నిలిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు.

# ప్రపంచ వేదికపై ప్రపంచ చేనేత దినోత్సవం

**● వరల్డ్ వీవర్స్ కాన్ఫరెన్స్ అభినందనీయం ● నిర్వాహకులు ఎర్రమాద వెంకన్న నేత సేవలు ప్రశంసనీయం ● లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచ వేదికపై ప్రపంచ చేనేత దినోత్సవం యొక్క భావజాలాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రపంచ చేనేత కళాకారుల సదస్సు 18 ఫిబ్రవరి, 2024న ఇండోనేషియాలోని బాలి లో నిర్వహించబడుతుందని తెలిసి నేను సంతోషిస్తున్నాని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. చేనేత అనేది సుస్థిరత మరియు సాధికారత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జీవం పోస్తూ, ప్రాచీన హస్తకళల పవిత్రతను కాపాడుతుందని, చేనేత అనేక సమాజాలకు జీవనాధారంగా పనిచేస్తు, జీవనోపాధిని కొనసాగించడం మరియు ఎప్పటికప్పుడు అభివృాఎద్ధి చెందుతున్న ప్రపంచం మధ్య పురాతన పద్ధతులను పాటిస్తుందని ఆయన అన్నారు. భారతదేశంలో చేనేత కేవలం సంప్రదాయమేకాదు, ఇది స్వావలంబన, సరళత మరియు స్థిరత్వానికి చిహ్నం. నేటి భారతదేశం లోకల్ ఫర్ వోకల్ అనే సిద్ధాంతాన్ని మాత్రమే కాకుండా, అందమైన ఇంద్రధనస్సుతో సమానమైన చేనేత యొక్క గొప్ప వారసత్వాన్ని ప్రదర్శించడానికి ప్రపంచ వేదికను కూడా విస్తరించింది. చేనేత యొక్క కళాత్మకతను జరుపుకోవడానికి, సాంప్రదాయ వస్త్ర పరిశ్రమల ప్రాముఖ్యతను తెలియచేయడానికి మరియు వాటి ఆర్థిక, సామాజిక మరియు పర్యావరణ ప్రాముఖ్యతను హైలైట్ చేయడానికి ఈ సదస్సు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఔత్సాహికులు మరియు నిపుణులను ఒకచోట చేర్చుతుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నానని ఓం బిర్లా అభిప్రాయపడ్డారు. వరల్డ్ వీవర్స్ కాన్ఫరెన్స్ అఖండ విజయాన్ని అందించినందుకు నిర్వాహకులకు వెంకన్న నేత ను ఓం బిర్లా శుభాకాంక్షలు తెలియజేశారు.







## మెగా డీఎస్సీ పేరుతో

# సీఎం జగన్ దగా

**● ముఖ్యమంత్రి, మంత్రులు సచివాలయానికి ఎందుకు రారు ● జగన్.. వైఎస్ఆర్ వారసుడినని ఎలా ప్రకటించుకుంటారు? ● వైఎస్ వారసత్వం అంటే ఇదేనా ● ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ● కాంగ్రెస్ ఛలో సెక్రటేరియట్‌లో ఉద్రిక్తత ● వైఎస్ షర్మిల అరెస్టు ● మెగా డీఎస్సీకి మద్దతుగా ఛలో సెక్రటేరియట్ చేపట్టిన ఏపీ కాంగ్రెస్ ● కరకట్ట వద్ద షర్మిలను అదుపులోకి తీసుకున్న పోలీసులు ● మిగతా టీచర్ పోస్టులు భర్తీ చేసేంత వరకు తమ పోరాటం ఆగదన్న షర్మిల**

గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వాన్ని అడిగితే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని నిలదీశారు. పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా నోటిఫికేషన్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రభుత్వాన్ని కడిగిపారేశారు. మెగా డీఎస్సీ పేరుతో సీఎం జగన్ దగా డీఎస్సీ ఇచ్చారని మండిపడ్డారు. గురువారం షర్మిల మీడియాతో మాట్లాడుతూ వైఎస్ వారసత్వం అంటే ఇదేనా అని సూటిగా ప్రశ్నించారు. మహిళనని కూడా చూడకుండా తనను రాత్ర సమయంలో పోలీసు స్టేషన్లో ఉంచారని విరుచుకుపడ్డారు. పోలీసులు అరెస్ట్ చేసే సమయంలో తన చేతికి గాయమైందని షర్మిల ఆందోళన వ్యక్తం చేశారు. నన్నే అరెస్ట్ చేపిస్తావా.. జగన్ నీ అంతు చూస్తా అంటూ సొంత అన్న, సీఎం జగన్కి షర్మిల మాస్ వార్నింగ్ ఇచ్చారు. నేడు తన పరిస్థితిని చూసి తన తండ్రి దివంగత మాజీ సీఎం రాజశేఖర్రెడ్డి ఆత్మ క్షోభిస్తుందని, తన తల్లి ఎంతో బాధపడుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయంలో వినతి పత్రం ఇద్దామని వస్తే ఎవ్వరూ అందుబాటులో లేని పరిస్థితి ఉందని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు సచివాలయానికి ఎందుకు రారని ప్రశ్నించారు. చివరకు సీఎస్ కూడా సచివాలయంలో ఉండరన్నారు. ప్రజా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని నిలదీశారు. ఏపీలో అసలు పరిపాలన లేదన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ను రాష్ట్ర ప్రభుత్వం కాపాడట్లేదని మండిపడ్డారు. పోలవరం ఇంకా పూర్తి చేయలేకపోయారని చెప్పారు. రైతులకు పంట బీమా కూడా ఇవ్వలేదని షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ చలో సెక్రటేరియట్‌లో ఉద్రిక్తత : మెగా డీఎస్సీ ప్రకటించాలనే డిమాండ్తో ఏపీ కాంగ్రెస్ పిలువునిచ్చిన చలో సెక్రటేరియట్ కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్ నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ర్యాలీగా సచివాలయానికి బయలుదేరారు. పలుచోట్ల పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో షర్మిల రోడ్డుపై బైఠాయించారు. అనంతరం అమరావతి కరకట్టపై భారీగా మోహరించిన పోలీసులు తొలుత కార్యకర్తలు, నాయకులను బలవంతంగా వాహనాల్లో తరలించారు. గిడుగు రుద్రరాజు, సుంకర పద్మశ్రీ తదితరులను అదుపులోకి తీసుకున్నారు. షర్మిల కారు దిగగానే చుట్టుముట్టి బలవంతంగా అరెస్టు చేసి పోలీసు వాహనం ఎక్కించారు.

ఈ క్రమంలో కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సీఎం డౌన్ డౌన్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. షర్మిలతో పాటు కార్యకర్తలు, నాయకులను దుగ్గిరాల పోలీస్స్టేషన్కు తరలించారు. జగన్ వైఎస్ఆర్ వారసుడినని ఎలా ప్రకటించుకుంటారు? : తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని సీఎం జగన్ మడత పెట్టేశారని షర్మిల ఆరోపించారు. 151 సెక్షన్ కింద సంతకాలు తీసుకొని మంగళగిరి పోలీస్ స్టేషన్ నుంచి ఆమెను పంపించేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయిన జగన్ వైఎస్ఆర్ వారసుడినని ఎలా ప్రకటించుకుంటారని ప్రశ్నించారు. ప్రభుత్వ శాఖలలోని ఖాళీలను భర్తీ చేసేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మంగళగిరి ఎమ్మెల్యే తిరిగి సొంతగూటికి చేరుకోవడంపై శుక్రవారం స్పందిస్తానని చెప్పారు.

**పోలీసులు అరెస్ట్ చేసే సమయంలో నా చేతికి గాయమైంది : పీసీసీ చీఫ్ షర్మిల**

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : నిరుద్యోగ సమస్యలు, మెగా డీఎస్సీ అంశంలో ఏపీ కాంగ్రెస్ నేతలు నేడు ఛలో సెక్రటేరియట్ కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. మెగా డీఎస్సీకి మద్దతుగా కదం తొక్కిన పీసీసీ చీఫ్ షర్మిలను కరకట్ట వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కారులో ఉన్న షర్మిలను కిందికి దించగా అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది. రోడ్డుపైనే బైఠాయించి ధర్నా తెలిపేందుకు షర్మిల, ఇతర కాంగ్రెస్ నేతలు ప్రయత్నించగా పోలీసులు వారిని అక్కడ్నించి బలవంతంగా తరలించారు. పోలీసులు తనను అరెస్ట్ చేసే సమయంలో తన చేతికి స్వల్ప గాయమైందని షర్మిల వెల్లడించారు.



జగన్ అధికారంలోకి వచ్చాక హామీలను మరిచారని విమర్శించారు. మిగతా టీచర్ పోస్టులను కూడా భర్తీ చేసేంతవరకు తమ పోరాటం ఆగదని షర్మిల స్పష్టం చేశారు. కాగా పోలీసులు 151 నోటీసులు ఇచ్చి షర్మిలను పంపించి వేశారు.



## విశాఖలో ఘనంగా మిలాన్ వేడుకలు

**● హాజరైన భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్**
**● స్వాగతం పలికిన గవర్నర్ అబ్దుల్ నజీర్**

విశాఖపట్నం... విశాఖ నగరంలో జరుగుతున్న మిలాన్ – 2024 వేడుకల్లో భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్గ పాల్గొన్నారు వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో వచ్చిన ఆయనకు ఐఎన్ఎస్ డేగాలో ఘన స్వాగతం లభించింది. మిలాన్ – 2024 వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రత్యేక విమానంలో ఐఎన్ఎస్ డేగాకు చేరుకున్న సమయంలో. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జ్ఞాపికను, పుష్ప గుచ్ఛాన్ని అందజేసి, దుస్సాలువతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, తూర్పు నావికాదళ అధికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్కర్, అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున, అడిషనల్ డీజీ (గ్రేహౌండ్స్) ఆర్కె మీనా, పోలీస్ కమిషనర్ ఏ రవిశంకర్, నేవీ కమోడోర్ దిలీప్ సింగ్ తదితరులు ఉప రాష్ట్రపతికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

**ఇంటర్నేషనల్ మెరీ టైమ్ సదస్సులో పాల్గొన్న ఉపరాష్ట్రపతి**

ఐఎన్ఎస్ డేగా నుంచి చోళాకు ప్రత్యేక వాహనంలో బయలుదేరిన ఉపరాష్ట్రపతి జగదీప్ దన్కర్ సముద్రిక ఆడిటోరియంలో జరిగిన ఇంటర్నేషనల్ మెరీ టైమ్ సదస్సులో పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు

**అలరించనున్న విన్యాసాలు:** గురువారం సాయంత్రం కూడా బీచ్ రోడ్ లో నేవీ విన్యాసాలు జరిగాయి. మిలాన్–2024 లో భాగంగా భారత్ నేవీతోపాటు వివిధ దేశాలకు చెందిన నేవీ అధికారులు సిబ్బంది ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విన్యాసాలను వీక్షించేందుకు భారీ ఎత్తున సందర్శకులు హాజరకాయ్యారు. గడచిన మూడు రోజుల నుంచి రిహార్సల్స్ బీచ్ రోడ్ లో జరుగుతున్న విషయం విదితమే.

## త్వరలోనే జనసేనలో చేరుతున్నా

**మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు**

నరసాపురం, సూర్య బ్యూరో ప్రతినిధి : త్వరలోనే తాను జనసేన పార్టీలో చేరుతున్నట్లు మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు ప్రకటించారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో ఆయన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. మంచి ఆశయాలు, సిద్ధాంతాలు, కమిట్మెంట్ ఉన్న గొప్ప నాయకుడని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ను ఆయన ఈ సందర్భంగా కొనియాడారు.

## సొంత చెల్లిని కూడా అరెస్ట్ చేయించేంత వరకు వెళ్లావు

**సీఎం జగన్‌పై ధూళిపాళ్ల విమర్శలు**

విజయవాడ సూర్య బ్యూరో ప్రతినిధి : మెగా డీఎస్సీ కోరుతూ ఏపీ కాంగ్రెస్ నేతలు చేపట్టిన ఛలో సెక్రటేరియట్ ను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను అరెస్ట్ చేశారు. దీనిపై టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ స్పందించారు. సీఎం జగన్ తీరును తప్పుబట్టారు. నిన్ను ప్రశ్నించిన వాళ్లందరినీ అరెస్ట్ చేయించుకుంటూ పోతున్న నువ్వు చివరికి నీ సొంత చెల్లిని కూడా అరెస్ట్ చేయించావు అంటూ ధ్వజమెత్తారు. అధికారం కోసం ఈ రాష్ట్రానికి, నీ కుటుంబానికి ఎంతటి నమ్మకద్రోహం చేశావో దీన్ని బట్టే అర్థమవుతోందని ధూళిపాళ్ల విమర్శించారు. నిన్ను, నీ నయవంచక పాలనను బంగాళాఖాతంలో కలిపేందుకు జనం సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ మేరకు షర్మిల అరెస్ట్ వీడియోను కూడా ధూళిపాళ్ల సోషల్ మీడియాలో పంచుకున్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి రండి

**● అబ్దుల్ అజీజ్ నేతృత్వంలో వేమిరెడ్డితో టీడీపీ అగ్ర నేతల భేటీ**
**● వేమిరెడ్డి దంపతులను తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించిన నేతలు**

నెల్లూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : వైసిపి కి రాజీనామా చేసిన రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నేతృాఎత్వంలో జిల్లా టీడీపి అగ్రనేతలు మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పొంగురు నారాయణ లు, టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపి నియోజకవర్గ ఇన్చార్జి లు మాగుంట లే అవుట్ లోని వీపీఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ను శాలువా, బొకే తో సత్కరించి, వేమిరెడ్డి దంపతులను తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన వీపీఆర్ చేరిక తేదీను వెల్లడిస్తామని తెలిపారు. టీడీపీ లో వీపీఆర్ కు తగిన గౌరవం ఉంటుందని నేతలు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవ చేసేవారన్నారు.గత నాలుగేళ్లలో ఎలాంటి వ్యక్తిగత విమర్శలు చేయకుండా హుందా రాజకీయాలు చేశారన్నారు. ఇలాంటి మంచి వ్యక్తిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడానికి మేమంతా తరలివచ్చామన్నారు. ఆయనకు తెలుగుదేశం పార్టీలో ఉన్నత స్థానం దక్కుతుందన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి మాట్లాడుతూ సంపాదించిన సొమ్మును ప్రజా సేవకు వినియోగిస్తారని, రాజకీయాల నుంచి ప్రతిఫలం ఆశించని వ్యక్తి వేమిరెడ్డి అని అన్నారు. ఆయన్ను మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు.

జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలు అరాచకంగా మారారని వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా ముఖ్య నాయకులందరం కలిసి వీపీఆర్ గారిని ఆహ్వానించామన్నారు. దీనికి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. టీడీపీలో ఆయనకు సరైన గౌరవం దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి వైసీపీకి రాజీనామా చేసిన తరుణంలో మేమంతా ఆయనకు మద్దతు ఇచ్చేందుకు వచ్చామన్నారు. త్వరలోనే ఆయన టీడీపీలో చేరే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట, వెంకటగిరి, గూడూరు, కందుకూరు, కోవూరు, కావలి నియోజకవర్గాల ఇంఛార్జి లు నెలవెల సుబ్రహ్మణ్యం, కురుగొండ్ల రామకృాఎష్ణ, పాసిం సునీల్ కుమార్, ఇంటూరి నాగేశ్వర రావు, పోలంరెడ్డి దినేష్ రెడ్డి, కావ్య కృాఎష్ణా రెడ్డి లు, టీడీపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, తాళ్లపాక రమేష్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పమ్మిడి రవికుమార్ చౌదరి, రాజా నాయుడు, నన్నే సాహెబ్, మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు.



## ఆద్యంతం.. అద్వితీయం...

**● సారలమ్మ ఆగమన వేళ పులకించిన మేడారం**
**● జయ జయ నినాదాలతో మారుమోగిన మేడారం**



మేడారం సూర్య బృాందం, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్): భక్తజనకోటి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అవురూప క్షణాల్లో మొదటి ఘట్టం ఆరంభమైంది. కన్నెపల్లి నుండి సారలమ్మ తల్లి మేడారం వేంచేసి తన తల్లి సమ్మక్క రాక కోసం మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేసినట్టు స్వాగతిస్తుంది. మరోవైపు సమ్మక్క భర్త పడిగిద్ద రాజు, సారలమ్మ భర్త గోవిందరాజులు సైతం మేడారం గద్దెలను అధిష్ఠించి అమ్మలగన్న అమ్మ మేడారం సమ్మక్క ఆగమనం కోసం కుటుంబ సమేతంగా ఎదురుచూపులు భక్తజన కోటికి అవురూప ఘట్టాలు. కన్నెపల్లి సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య అత్యంత నిష్ఠతో గత వారం రోజులుగా భక్తిశ్రద్ధలతో కన్నెపల్లి ఆలయంలోని అమ్మ అడియారాలను (పూజా సామాగ్రిని) శుభ్రం చేసి సారలమ్మ తల్లిని మేడారం గద్దెలకు చేర్చే అవురూప ఘట్టం అందరి మదిలో భక్తి తన్మయత్వం ఆరంభమైంది. సారలమ్మను పూజారులు కన్నెపల్లి నుండి జంపన్న వాగు మీదుగా మేడారం సమ్మక్క ఆలయానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేడారం సారలమ్మ తల్లి గద్దెను ఆదేశించడం ఆనవాయితీగా వస్తుంది.

## రెండేళ్ళలో 3.60 లక్షల మందికి నైపుణ్య శిక్షణ

**● 1.81 లక్షల మంది యువతకు ఉపాధి**
**● నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు**
**● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి**



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో నైపుణ్య శిక్ష ణాభివృాఎద్ధి సంస్థ ద్వారా 2022–23, 2023–24 ఏడాదిల్లో మొత్తం 3లక్షల 60వేల మంది యువతకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి లక్షా 81 మందికి ఉపాధి కల్పించడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి వెల్లడించారు.నైపుణ్య శిక్షణా సంస్థపై గురువారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో నైపుణ్య శిక్షణా సంస్థ ద్వారా చేపట్టిన వివిధ శిక్షణా కార్యక్రమాలు ఇప్పటి వరకూ నిరుద్యోగ యువతకు కల్పించిన ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ రెండేళ్ళ కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3లక్షల 60 వేల మందికి వివిధ రంగాల్లో ప్రముఖ విశ్వవిద్యాలయాలు, శిక్షణా సంస్థల ద్వారా శిక్షణ ఇవ్వగా వారిలో ఇప్పటికే లక్షా 81 వేల మందికి పలు కంపెనీలు, సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఇంకా పెద్దఎత్తున ఉపాధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి నిరుద్యోగ యువతకు వివిధ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని సిఎస్ జవహర్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని నైపుణ్య శిక్షణా సంస్థ అధికారులను ఆదేశించారు.ఇంకా ఈసమావేశంలో నైపుణ్య శిక్షణకు సంబంధించి పలు అంశాలపై అధికారులతో సిఎస్ జవహర్ రెడ్డి సమీక్షించారు. అనంతరం ఎపి నైపుణ్య శిక్షణా సంస్థ, జియువిఐ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే వైబ్ సైట్ ను సిఎస్ జవహర్ రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. అంతకు ముందు రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ రాష్ట్రంలో నైపుణ్య శిక్షణా సంస్థ ద్వారా చేపట్టిన వివిధ శిక్షణా కార్యక్రమాలు యువతకు కల్పించిన ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ముఖ్యంగా జాతీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో పాటు పలు శిక్షణా సంస్థలతో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకుని నిర్వహించిన పలు శిక్షణా కార్యక్రమాలు తదితర అంశాలను వివరించారు. ఈసమావేశంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి డా.వినోద్ కుమార్,బాబు ఏ,ఎంఎం నాయక్,వర్చువల్ గా ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామల రావు, సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ సి.నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ పవర్ లిఫ్టర్‌కు అండగా ఉంటా

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అమెరికాలో జరిగే వరల్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ కు సెలెక్ట్ అయిన తెలంగాణ బిడ్డ తేజావత్ సుకన్యకు ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. గురువారం సచివాలయంలో మంత్రిని కలిసిన సుకన్య.. మే 17 నుంచి జూన్ 3 వరకు అమెరికాలోని హస్టిన్, టెక్సాస్ లో జరిగే అంతర్జాతీయ పోటీలకు సెలెక్ట్ విషయాన్ని మంత్రి దృాఎష్టికి తీసుకు రావడం జరిగింది.వెంటనే స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి.. తెలంగాణలో ఎందరో మట్టిలో మాణిక్యాలు ఉన్నారని, అండగా నిలిస్తే అద్భుతాలు సృాఎష్టిస్తారని తెలిపారు.



## పాఠ్య ప్రణాళికలు కలిగి ఉంటే బోధనలో నూతనత్వం

**● రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ● సీబీఎస్ఈ పాఠ్యప్రణాళిక మాడ్యూళ్లు ఆవిష్కరణ ● నిర్దిష్ట అభ్యసన వైకల్యం కోసం ఛేంజ్ ఇంక్ సంస్థతో ఒప్పందం**

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని 1000 ప్రభుత్వ పాఠశాలలల్లో సీబీఎస్ఈ అమలు అవుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గురువారం సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయంలో సీబీఎస్ఈ పదో తరగతి పాఠ్య ప్రణాళిక మాడ్యూళ్లు (కరదీపికలు) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ సీబీఎస్ఈ నిబంధనల ప్రకారం రూపొందించిన పాఠ్యప్రణాళికలు కలిగి ఉంటే బోధనలో నూతనత్వం సంతరించుకుంటుందన్నారు.

ఈ పాఠ్య ప్రణాళికలు 2020 నాటి జాతీయ విద్యా విధానంని సమర్థవంతంగా అమలు చేయడానికి నిర్మాణాత్మక బోధనా సూత్రాల ఆధారంగా రూపొందించారని అన్నారు. జాతీయ పాఠ్యప్రణాళిక ఫ్రేమ్వర్క్ పాఠశాల విద్యలో వివరించిన పాఠ్య లక్ష్యాలు, సామర్థ్యాలు, అభ్యాసన ఫలితాలను ప్రతిబింబించేలా ఈ పాఠ్యప్రణాళికలు ఉన్నాయన్నారు.

ఈ మాడ్యూళ్లను అభివృాఎద్ధి చేయడానికి (సెంటర్ ఫర్ రిసెర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీస్) సహకారమందించినందుకు ఆ బృాఎందానికి అభినందనలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్, ఇంటర్మీడియెట్ కమీషనర్ సెక్రటరీ సౌరభ్ గౌర్ , సెంటర్ ఫర్ రిసెర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీస్ స్టేట్ లీడ్ ఉషాకుమారి, మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ మార్తాల వెంకటకృాఎష్ణారెడ్డి, పాఠశాల విద్య డైరెక్టర్ పి.పార్వతి, సమగ్ర శిక్షా ఏఎస్పీడీ డా. కె.వి శ్రీనివాసులురెడ్డి, ఏపీఆర్ఈఐ సొసైటీ కార్యదర్శి నరసింహారావు, పదో తరగతి పరీక్షల విభాగం సంచాలకులు దేవానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Repco Home Finance

**REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**తిరుపతి బ్రాంచ్ :** నెం. 25, 2వ అంతస్తు, జి. కార్ స్ట్రీట్, తిరుపతి - 517 501.

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్థి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాల వినియోగంలో రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి కింద సంతకం చేయబడినవారు భద్రతా ఆసక్తి (అమలు)లోని 9వ నిబంధనతో చదవండి. రూల్స్, 2002 రుణగ్రహీతను పిలుస్తూ 23-11-2023 తేదీన **డిమాండ్ నోటీసు** జారీ చేసింది: **హామీదారు:** శ్రీ P. **బాల కృష్ణ,** S/o. P. చెంగయ్య, డొ.నెం. 2-1A, హరికనవాడ, నల్లమణి కెల్వ (V), కుంట్రపాకం (P), తనపల్లి గ్రామ పంచాయితీ తిరుపతి రూరల్ - 517 561. **ఇంకా ఇక్కడ: చవాన్ సాయి కన్‌స్ట్రక్షన్** D.No. 19-8-122/B6, ఎయిర్ బై పాస్ రోడ్, తిరుపతి - 517 501. **సహ-రుణగ్రహీత: శ్రీమతి P. సిరి,** W/o. పి.బాల కృష్ణ, డి.నెం. 2-1A, హరికనవాడ, నల్లమణి కెల్వ (V), కుంట్రపాకం (P), థానపల్లి గ్రామ పంచాయితీ తిరుపతి రూరల్ - 517 561 **హామీదారు :** శ్రీ K. **జీవన్ బాబు,** S/o. ఎం. చెంగల్రాయులు, డి.నెం. 1-881A, శేషాద్రి నగర్, M.R. పల్లి, తిరుపతి - 517 502 **ఇంకా ఇక్కడ:** హెడ్ డ్రాఫ్ట్ మ్యాన్ తిరుమల తిరుపతి దేవస్థానం, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, 2వ అంతస్తు, EE సెక్షన్, తిరుపతి - 517 501 నోటీసులో పేర్కొన్న మొత్తాలను **రుణ ఖాతా నం. 1201820001508 ద్వారా రూ.7,11,105/- 23-11-2023** నుండి తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులు పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించాలని కోరడమైనది.

**రుణగ్రహీత, సహ-రుణగ్రహీత మరియు హామీదారులు** మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, దిగువ సంతకం చేసిన వారు అధికారాలను ఉపయోగించి ఇక్కడ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారులు మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. ఈ చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి ప్రదానం చేయబడింది, ఈ **ఫిబ్రవరి 19, 2024**న పేర్కొన్న నిబంధనలలోని 8వ నిబంధనతో చదవబడింది.

**రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు** మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్,** D.No. 25, **2వ అంతస్తు,** G. **కార్ స్ట్రీట్, తిరుపతి - 517 501 లోన్ ఖాతా నంబర్ 1201820001508 ద్వారా రూ.7,46,484/-** మొత్తాలకు **14-02-2024** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.


సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13 (8)కి మేము మీ దృష్టిని అందిస్తున్నాము, దీని ప్రకారం, సురక్షిత రుణదాత యొక్క బకాయిలు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి ఉంటే, సురక్షితమైన ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు. సురక్షితమైన ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా సురక్షిత రుణదాత మీరు టెండర్ చేస్తారు.

**ఆస్తి వివరణ:** చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి, తిరుపతి రూరల్ సబ్ డిస్ట్రిక్ట్, తిరుపతి రూరల్ మండలం, నం. 12, వేమూరు గ్రూప్, నల్లమణి కాల్వ గ్రామ ఖాతాలు, ఎస్. నం. 25/7 ఇంటి స్థలం తూర్పు నుండి పడమర 30 అడుగులు, మరియు ఉత్తరం నుండి దక్షిణం 72 అడుగులు, 2160 చదరపు అడుగులు లేదా 240 చ.అ. గజాలు మరియు సరిహద్దులు: తూర్పు: స్థలం సి. గంగయ్యకు చెందినది, పశ్చిమం: పి. ప్రభావతి ఇల్లు, ఉత్తరం: రోడ్డు / రాజా వీధి, దక్షిణం: రోడ్డు. ఈ కొలతలలో ఒక R.C.C. రూఫ్డ్ గ్రౌండ్ ఫ్లోర్ హౌస్ 696 చ.అ., డి.నెం. 2-1 A, తలుపుల ఫ్రేమ్‌లు, విద్యుత్ కనెక్షన్ మొదలైనవి,

**తేది: 19-02-2024**

**అధీకృత అధికారి,**
**రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,**

ప్రపంచంలోనే పెద్దదైన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ వ్యవహారం ప్రకపనలు సృష్టిస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అవినీతి పెచ్చరిల్లిందని కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అభిప్రాయ పడింది. కానీ ఆ దిశగా సీబిఐ చేత విచారణకు మీనమేషాలు లెక్కిస్తోంది. ఫలితంగా దీనికి సంబంధించిన వివాదం మరింత జటిలంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ బ్యారేజ్ వద్ద నీటిని పూర్తిగా ఖాళీ చేశారు. దీని ప్రభావం మిగిలిన నిర్మాణాలపై పడే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని ఇంజనీరింగ్ నిపుణులు ఇప్పటికే అభిప్రాయపడ్డారు. ఫలితంగానే ఈ ప్రాజెక్టును సమీప భవిష్యత్తులో కొనసాగించాలా వద్దా అనే ప్రతిష్టంభన కొనసాగుతున్నది. దీనికి సంబంధించిన వివాదం మరోవైపు ఇంకా కొనసాగుతున్నది. ప్రాజెక్టును నిలుపుదల చేసిన పక్షంలో ఇంతవరకు వెచ్చించిన నిధులు వృధా అవుతాయనే ఆలోచన కూడా లేకపోలేదు. అయితే మేడిగడ్డ మరియు అన్నంపల్లి బ్యారేజీల వద్ద మరమ్మతులు చేపట్టిన పక్షంలో నిధుల అన్వేషణ అనివార్యమని అభిప్రాయం కూడా ప్రభుత్వంలో లేకపోలేదు. కథానా ఖాళీ అయినా ప్రస్తుత పరిస్థితుల్లో బడ్జెట్ సమస్య కూడా ఉండడం సర్కార్‌లో ఆందోళన కలిగిస్తున్నది. ఫలితంగానే కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వానికి చిక్కుముడిగా పరిణమించింది. ప్రభుత్వం వెనక్కి తగ్గలేక, ముందుకు వెళ్లలేక రోజు రోజుకు మారుతున్న తాజా పరిణామాల నేపథ్యంలో త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నది. ఈ పరిణామాలు ఇలా ఉండగానే మళ్లీ డ్యా సేఫ్టి అధికార బృందం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో పర్యటించడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆ నివేదిక ఆధారంగా ముందుకు వెళ్లాలా, వద్దా అనే విషయమై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. లేదా మరమ్మతలపై కూడా అనివార్యమైన పరిస్థితుల్లో ప్రభుత్వం మరింత ముందుకే ఉపక్రమించవచ్చని భావిస్తున్నారు. ఈ పరిణామాలను కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త ,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జాగ్రత్తగా గమనిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ రాజకీయాలలో కాళేశ్వరం ప్రాజెక్టు చర్చనీయాశంగా మారడం విశేషం.




# ముంచుకొస్తున్న ముప్పు

## వరదలొస్తే అధోగతే

- యుద్ధ ప్రాతిపదికన నిర్ణయం అనివార్యమా
- మల్లగుల్లాలు పడుతున్న సర్కారు
- మరమ్మతులా... సాగదీతా
- క్షేత్రస్థాయికి నిపుణుల బృందం
- కాళేశ్వరంను కమ్ముకున్న కారుచీకట్లు
- నిన్న మేడిగడ్డ, నేడు అన్నారం, రేపు?
- కాళేశ్వరం కహానీ-6

కాళేశ్వరం భారీ ప్రాజెక్టును వివాదాలు చుట్టుముడుతూనే ఉన్నాయి. సమస్య మరింతగా జటిలంగా మారిన నేపథ్యంలో కొత్తగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తాజా పరిణామాలు సవాల్ గా పరిణమిస్తున్నాయి. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ముందుకు వెళ్లాలా, వద్దా అనే సందిగ్ధతలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొట్టుమిట్టాడుతున్నది. వాస్తవానికి కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైనింగ్ అత్యంత వివాదాస్పదమైన అంశంగా మారింది. రాజకీయ రాద్ధాంతం నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం గందరగోళంగా పరిణమించింది. వాస్తవానికి ప్రాజెక్టు ప్రారంభం నుంచే రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో కూడా విమర్శలు పెద్ద ఎత్తున వెల్లువెత్తాయి. ఎన్నికల ప్రచారంలో కాళేశ్వరం పతాక శీర్షికన చేరింది. ఇప్పటికే ప్రకంపనలు సృష్టిస్తున్న మేడిగడ్డ బ్యారేజ్ వివాదం కొనసాగుతుండగానే, మరోవైపు అన్నారం బ్యారేజ్ వద్ద కూడా లీకేజీలు కలవరం సృష్టిస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ వివాదాలు చుట్టుముట్టడం, కాగ్ నివేదిక సైతం గత ప్రభుత్వాన్ని తప్పు పట్టడం, నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రధాన అస్త్రాలుగా మారాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పై తీవ్రమైన ఆరోపణలు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం, మరోవైపు కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని అభియోగం మోపుతున్న నేపథ్యంలో సిబిఐ విచారణకు కోరకపోవడం విడ్డూరం. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు దాటినప్పటికీ మేడిగడ్డ బ్యారేజీ పగుళ్ల విషయంలో అడుగు ముందుకు పడకపోవడం అనేక విమర్శల కు తావిస్తున్నదని ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు వర్షాకాలం సైతం ముంచుకొస్తున్న పరిస్థితుల్లో మరమ్మతులకు సంబంధించి కానీ, లేదా ఇతర్రతా ప్రత్యామ్నాయ మార్గాల వైపు యుద్ధ ప్రాతిపదికన దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. వాస్తవిక దృక్పథం లోకి రాకుండా, సాకేతిక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించకుండా కాలయాపన చేస్తే ప్రమాదగంటి కళ్ళు తప్పవు అనే ఆందోళనను సాంకేతిక నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు, రాష్ట్ర ఇరిగేషన్ అధికారులు మేడిగడ్డ బ్యారేజ్ ని మరియు అన్నారం బ్యారేజ్ ని సందర్శించి, తక్షణ చర్యలు వైపు దృష్టి సారించే దిశగా ప్రభుత్వానికి సూచనలిస్తేనే అడుగు ముందుకు పడుతుంది. లేనట్లయితే కాళేశ్వరం భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతుందని నిపుణులు అంటున్నారు. రెండు ప్రధానమైన బ్యారేజ్‌ల వద్ద ఇబ్బందికర పరిణామాలు ఏర్పడడంతో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నేతృత్వంలోని నిపుణుల బృందం దృష్టి సారించడం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం(సరస్వతీ) బ్యారేజీలను ఎన్డీఎస్ఏ అధికారులు పరిశీలించారు. అన్నారం బ్యారేజీలోని 39వ పియర్ వద్ద ఏర్పడిన సీపేజీ పరిశీలించారు. మేడిగడ్డ బ్యారేజ్ బ్లాక్ 7లో కుంగిన ప్రాంతాన్ని వీక్షించారు. నది గర్భంలో బ్యారేజీ కింద ఇరువైపులా ఏర్పడిన పగుళ్లను పరిశీలించారు.

### ఇరిగేషన్ మంత్రి నిరంతర సమీక్ష



ఇదిలా ఉండగా ఒకవైపు మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో ఆందోళన చెందుతున్న ప్రభుత్వానికి తాజాగా అన్నారం ఘటన బిత్తరపోయేలా చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతర సమీక్షలకు శ్రీకారం చుట్టారు. నిత్యం జలసౌధ కు వచ్చి సమీక్షలు జరువుతున్నారు. అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులపై దృష్టి సారించారు. అవినీతి రహిత ప్రాజెక్టుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టాలని దిశా నిర్దేశం చేశారు. ప్రత్యేకంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ఫోకస్ చేశారు. ఎంతో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ కూడా జలసౌధకు క్రమం తప్పకుండా వస్తున్నారు. వర్షాలు, వరదలు ముంచుకురానున్న నేపథ్యంలో తక్షణ పరిష్కారం దిశగా నిరంతరం చర్చలు నిర్వహిస్తున్నారు. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అనుసరించే వ్యూహాలు ఉత్కంఠ గా మారనున్నాయి.

ఇప్పటికే బ్యారేజీలో వాటర్ లీకేజీ విషయాన్ని ఇంజనీర్లు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది . మూడు బ్యారేజిల్లో నీళ్ల స్టోరేజి అంశాన్ని ఎన్డీఎస్ఏకు ప్రభుత్వం అప్పగించింది. ఎన్డీఎస్ఏ ఇచ్చే నివేదికతోనే మరమ్మత్తులు చేయాలా వద్దా అనే అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. మరమత్తుల కోసం అన్నారం బ్యారేజీలో ఇప్పటికే స్టోరేజ్ నీళ్లను విడుదల చేయాలని ఎన్డీఎస్ఏ సూచించింది. ఈ క్రమంలో రాతక్రి రాత గేట్లు తెరిచి నీటిని పూర్తిగా విడుదల చేశారు. బ్యారేజీలో నిల్వ ఉన్న మొత్తం 2.5 టీఎంసీల నీటిని కిందికి వదిలారు. అన్నారం నీళ్లు వదలడంతో మేడిగడ్డ దగ్గర పనులు ఆగిపోయాయి. ఈ బ్యారేజీలోపలుమార్లు సీపేజ్లు ఏర్పడ్డాయి.

ఆప్కాన్స్ సంస్థ ఇప్పటికే కెమికల్ గ్రౌటింగ్ చేసి ది. అయినప్పటికీ మరోచోట చిన్న చిన్న సీపేజ్లు కనిపిస్తున్నాయి. దీంతో సీపేజ్లకు పూర్తిస్థాయి ట్రీట్మెంట్ చేయడంతోపాటు బ్యారేజీలోని లోపాలను కనుగొనేందుకు ప్రభుత్వం పార్సన్ సంస్థకు ఇన్వెస్టిగేషన్ బాధ్యతలను అప్పగించింది.అయితే నీటిని పూర్తిగా ఖాళీ చేయడంతో బ్యారేజీ పొడవునా 1.6 కిలోమీటర్ల దూరం వరకు లక్ష క్యూబిక్ మీటర్ల మేర గేట్ల వద్ద అర మీటరు ఎత్తులో ఇసుక పేరుకుంది. దీంతో బ్యారేజీలో సమగ్ర సర్వే చేసేందుకు వీలవుతుందా అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ఇసుక తీయకపోతే ఫౌండేషన్, పియర్, ర్యాఫ్ట కింద ఖాళీ ప్రాంతం ఎక్కడ ఎంత మేర ఉందనేది తెలియదని ఇంజనీర్ల విశ్లేషణ. ఇసుక తొలగించిన తరువాతనే సీపేజీ లీకేజీపై విశ్లేషణ సాధ్యం అవుతుందని అంటున్నారు. పలుచోట్ల ఇప్పటికే గేట్లు కూడా పాడై పోయినట్లు సమాచారం. అయితే ఆ దిశగా కూడా సేఫ్టీ అథారిటీ అధికారుల బృందం దృష్టి పెట్టింది.

### మళ్ళీ ప్రచార అస్త్రంగా...

తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు మరొకకసారిప్రధాన , ప్రచార అస్త్రంగా మారింది. వాస్తవానికి ఈ ప్రాజెక్టుపై భారీ ఎత్తున కెసిఆర్ ప్రభుత్వం ఖర్చు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం. దీనిని జాతీయ సంపదగా సైతం పేర్కొనడం జరిగింది. మాజీ సీఎం కేసీఆర్ అయితే తన జీవితంలో సంతృప్తికరమైనవి రెండే రెండు ఉన్నాయని చెప్పారు. ఒకటి తెలంగాణ సాకారం, రెండు కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయడం. ఈ పరిస్థితులు ఇలా ఉండగానే ఈ ప్రాజెక్టుపై వచ్చినన్ని ఆరోపణలు, విమర్శలు ఇంకే ప్రాజెక్టుపై రాకపోవడం చెప్పుకోదగ్గ అంశం. కారణం ప్రజలకు చెందిన ఖజానా మొత్తాన్ని కాళేశ్వరం ప్రాజెక్టు కోసం కేసీఆర్ ఖర్చు చేశారు. చివరకు తానే ప్రాజెక్టును డిజైన్ చేశానని ప్రకటించారు. ప్రపంచ వ్యాప్తంగా మీడియా సంస్థలు దీనిని కీర్తించాయి. చివరకు ఉన్నట్టుండి ఈ ప్రాజెక్టుకు సంబంధించి నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు పూర్తిగా ఒంగి పోయాయి. ఇది బయటకు పొక్కింది. చివరకు సర్కార్ పై నీలి నీడలు కమ్ముకున్నాయి. సీఎం హోదాలో కెసిఆర్ చెప్పింది ఏమైందనే అనుమానం నెలకొంది. దీని గురించి ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున ప్రశ్నించడం ప్రారంభించాయి. ఏకంగా కాళేశ్వరం ప్రచార అస్త్రంగా మారింది. లక్షా 20 వేల కోట్లకు పైగానే దీని కోసం ఖర్చు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది.

### భారీ వర్షాలు వస్తే అంతే సంగతులు

వివాదాల సుడిగుండంలో చిక్కు కున్న కాళేశ్వరం ప్రాజెక్టుకు మరో ప్రమాదం పొంచి ఉండడం ఆందో ళన ఆందోళనకరంగా మారింది. ఈ విషయం సాంకేతిక ఇరిగేషన్ నిపుణులతో పాటు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూడా ఇరకాటంలో పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏ మాత్రం భారీ వర్షాలు, వరదలు వస్తే మాత్రం కాళేశ్వరం కష్టంగానే ఉంటుందని తాజాగా కేంద్ర స పరిధిలోని డ్యాం సేఫ్టీ అధికారులు విడుదల చేసిన నివేదికలో ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇది మరింత అగ్గిని రాజేసే అవకాశాలు ఉన్నాయన్నది సుస్పష్టం. ఇప్పటి వరకు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీతో పాటు పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు సైతం కాళేశ్వరం ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో సందర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతితో కూరుకు పోయిందని, ఇది కల్వకుంట్ల కుటుంబానికి ఏటీఎం లాగా మారిందని సంచలన ఆరోపణలు చేశారు. విచిత్రం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ ఏకంగా కాళేశ్వరం ఏటీఎంను ఏర్పాటు చేసింది. ఇది తెలంగాణ రాష్ట్రం లో వైరల్ గా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో డొల్లతనం స్పష్టంగా కనిపిస్తోందని, మేడిగడ్డ బ్యారేజ్ కు నీళ్లు నింప వద్దంటూ డ్యామ్ సేఫ్టీ నివేదిక స్పష్టం చేయడం జరిగింది.



### గుండెకాయ మేడిగడ్డ



కాళేశ్వరం ప్రాజెక్టులో సాంకేతిక డొల్లతనం బయటపడిన నేపథ్యంలో సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ వ్యవస్థాపక చైర్మన్ మరియు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి స్పందించారు. మేడిగడ్డ వద్ద లీకేజీల వ్యవహారాన్ని చిన్న విషయంగా గత సర్కార్ పెద్దలు పేర్కొనడాన్ని తిప్పికొట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మాణమైన ఇతర అన్ని బ్యారేజ్ లకు, కట్టడాలకు మేడిగడ్డ గుండెకాయ లాంటిదని చెప్పారు. అలాంటిది అక్కడ పగుళ్లు సంభవిస్తే చిన్న విషయం ఎలా అవుతుందని, మేడిగడ్డ అనంతరం ఉన్న కట్టడాలు వ్యవస్థలు ఎలా పనిచేస్తాయని ఆయన నిలదీశారు. వేలాది కోట్ల అవినీతికి పాల్పడ్డారని, అబద్ధాలు చెప్పకుండా ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర సమాజానికి క్షమాపణలు చెప్పాలని ఆకునూరి మురళి డిమాండ్ చేశారు. వాస్తవానికి మేడిగడ్డ బ్యారేజీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోకి వస్తుంది. అదే జిల్లాకు ఆకునూరు మురళి కలెక్టర్ గా సైతం పని చేశారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై మురళికి సమగ్రమైన అవగాహన ఉంది.



### భిన్న ధ్రువాలుగా ప్రణాళిక, డిజైన్

ఇదిలా ఉండగా పునాది కింద ఇసుక పూర్తిగా కొట్టుకు పోయిందని, దీని కారణంగానే పిల్లర్లు బలహీన పడ్డాయని నేషనల్ డ్యా సేఫ్టీ అధికారుల బృందం హెచ్చరించింది. ఇందుకు వాడిన మెటీరియల్ పూర్తిగా నాణ్యత లోపించిందని పేర్కొంది. మరోవైపు బ్యారేజ్ ప్రణాళిక , డిజైన్ కు పూర్తిగా తేడా ఉందంటూ స్పష్టం చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్లానింగ్ కు తగినట్టుగా దీని నిర్మాణం జరగలేదంటూ తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. 2019లో ప్రారంభించిన ఈ బ్యారేజ్ ఆనాటి నుంచి ఇప్పటి వరకు సరిగా పర్యవేక్షణ జరగలేదని కుండ బద్దలు కొట్టింది. బ్లాక్ 7 ను పునాది నుంచి తొలగించాలని స్పష్టం చేసింది.ఇతర బ్లాక్‌లు కూడా ఇదే రీతిలో కుంగే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది. మరో సంచలన కామెంట్ చేసింది .. మేడిగడ్డ తరహా లోనే అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ లు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని తెలిపింది. డ్యామ్ సేఫ్టీ అధికారులు ఇచ్చిన నివేదిక ఇప్పుడు కలకలం రేవుతోంది. ఇదే ప్రాతిపదికన గత ప్రభుత్వంపై ప్రస్తుత ప్రభుత్వం నిప్పులు చెరుగుతోంది.

### ప్రత్యేక రసాయనాలతో మరమ్మతులు తప్పవా?

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధి అన్నారం(సరస్వతీ) బ్యారేజీలో మరమ్మతుల కోసం ఇంజనీరింగ్ అధికారులు గేట్లు ఎత్తి నీటిని ఖాళీ చేశారు. బ్యారేజీ సమగ్ర సర్వే కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ దేశంగా సన్నాహాలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. నీటిని పూర్తిగా తొలగించిన అధికారులు బ్యారేజీ దిగువన తడి ఇసుక, రేగడి మట్టితో దిగబడుతున్న పరిస్థితుల్లో పూర్తిగా ఎండిన తరువాతనే సర్వే చేసేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం బ్యారేజీలోని 2.01 టీఎంసీలు నీటి నుంచి 1015 గేట్లు ఎత్తగా 2వేల క్యూసెక్కుల నీరు దిగువకు తరలించారు.నీరు ఖాళీ కావడంతో ర్యాఫ్ట, పియర్లు దిగువ వేసిన సీకెంట్ ఫైల్స్ కింది భాగంలో ఏమైనా లీకేజీలు ఉన్నాయా, ఫౌండేషన్ ఎగువ నుంచి ప్రారంభమై దిగువన ఎక్కడకు వెళ్తుంది, కింద ఖాళీ ఉందా, అనే అంశాలను తెలుసుకోవడానికి సర్వే చేపట్టనున్నారు. ఒప్పందం మేరకు పార్సన్ అనే సంస్థ గ్రౌండ్ పెనట్రేషన్టెస్ట్ కోసం సర్వే చేయనుంది. ఈ సర్వే పూర్తయ్యాక ప్రత్యేక రసాయనాలతో తిరిగి మరమ్మతులు చేపట్టనున్నారు.

*వి. వీరాంజనేయులు, తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్.*

### కాగ్ రిపోర్టు ఆధారంగా విచారణ



అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీఆంఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు, నిధుల దుర్వినియోగంపై కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలు వాస్తవమని తేలాయని, ఇందుకు రాజ్యాంగబద్ధమైన సంస్థ కాగ్ ఇచ్చిన నివేదిక నిదర్శమని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో జరిగిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో అవకతవకలను కాగ్ ఎత్తిచూపిందని తెలిపారు. ప్రాజెక్టు లక్ష్యాన్ని చేరుకోకపోగా, ఖజానాపై పెనుభారం మోపిందని కాగ్ ఆక్షేపించిన విషయాన్ని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో ప్రయోజనాలు ఎక్కువ చేసి చూపి, ఖర్చులేమో తక్కువ చూపారని, కానీ వాస్తవంగా రూపాయి వ్యయంపై వచ్చే ఆదాయం 52 పైసలు మాత్రమేనని కాగ్ స్పష్టం చేసిందన్నారు. సమగ్ర ప్రాజెక్టు నివేదికలో ధరల పెరుగుదల వర్తింపు సహా పలు అంశాలను చూపకుండా ఆ తర్వాత పెంచారని కాగ్ ఎత్త చూపిన విషయాన్ని ప్రస్తావించారు. అంతేకాకుండా గుత్తేదారులకు ప్రయోజనం చేకూరేలా వ్యవహరించారని అన్నారు.

## బ్యాట్ హ్యాండిల్‌తో సచిన్ కవర్ డ్రైవ్.. ఫిదా అయిన కశ్మీర్ కుర్రాళ్లు



దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ అంతర్జాతీయ క్రికెట్కు దూరమై దశాబ్దం దాటినా బ్యాటింగ్లో అదరగొడుతున్నాడు. బ్యాటును తలకిందులుగా పట్టుకుని హ్యాండిల్తో కూడా కచ్చితత్వమైన షాట్లు ఆడుతున్నాడు. 50 ఏళ్లలో కూడా సచిన్ బ్యాటింగ్ స్కిల్స్ను చూసి కశ్మీర్ కుర్రాళ్లు ఫిదా అయ్యారు. ప్రస్తుతం సచిన్ తన కుటుంబంతో కలిసి విహారయాత్రకు కశ్మీర్కు వెళ్లాడు. కశ్మీర్లోని ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నాడు. ఈ క్రమంలో పయనిస్తున్న సచిన్ను కశ్మీర్ కుర్రాళ్లు గల్లీ క్రికెట్ ఆడటాన్ని చూశాడు. వెంటనే వాళ్ల దగ్గరికి వెళ్లి బంతుల్ని ఎదుర్కొన్నాడు. డ్రైవ్, లాఫ్టెడ్ షాట్లు ఆడాడు. చివరి బంతిని ఎదుర్కొంటున్నాని ముందే చెప్పి.. బ్యాటును రివర్స్లో పట్టుకున్నాడు. హ్యాండిల్తో కవర్ డ్రైవ్ షాట్ ఆడాడు. దీనికి సంబంధించిన వీడియోను తన ట్విటర్లో సచిన్ పోస్ట్ చేశాడు. 'క్రికెట్ కశ్మీర్- స్వర్గంలో ఓ మ్యాచ్' అని దానికి క్యాప్షన్ రాసుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట్లో వైరల్గా మారింది. అంతకుముందు అక్కడ బ్యాట్ల తయారీ ఫ్యాక్టరీకి సచిన్ వెళ్లాడు. విల్లో టేకుతో చేసే ఆ బ్యాట్లను పరిశీలించాడు. ఫ్యాక్టరీ నిర్వాహకులతో ముచ్చటించాడు. తన తొలి బ్యాట్ కశ్మీర్ విల్లోతో చేసిందేనని, తన సోదరి ఆ బ్యాట్ను బహుమతిగా ఇచ్చిందని సచిన్ గుర్తుచేసుకున్నాడు. అయితే కశ్మీర్కు వస్తున్న సచిన్కు విమానంలో ఘన స్వాగతం లభించింది. సచిన్ విమానంలోకి రాగానే.. అక్కడ ఉన్న వారంతా సచిన్.. సచిన్.. అంటూ నినాదాలు చేశారు. వాళ్ల ప్రేమకు సచిన్ ధన్యావాదాలు చెప్పి తన సీటుతో కూర్చున్నాడు. ఆటకు వీడ్కోలు పలికిన పదేళ్లు దాటినా సచిన్ క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కాగా, సచిన్ తన కెరీర్లో 200 టెస్టులు, 463 వన్డేలు, ఒక టీ20 ఆడాడు. సుదీర్ఘ ఫార్మాట్లో 51 సెంచరీలు చేసిన సచిన్ 53 సగటుతో 15921 పరుగులు చేశాడు. 2013లో వెస్టిండీస్పై తన చివరి టెస్టు ఆడాడు.

# ఐపీఎల్ షెడ్యూల్ విడుదల!



క్రికెట్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐపీఎల్ షెడ్యూల్ ఇవాళ రిలీజ్ కానుంది. సాయంత్రం 5 గంటలకు స్టార్ స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రస్తార కార్యక్రమంలో షెడ్యూల్ విడుదల చేయనున్నారు. మార్చి 22వ తేదీ నుంచి ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభం కానుందని తెలుస్తోంది.
చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరగనున్న తొలి మ్యాచ్లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్తో గుజరాత్ టైటాన్స్ తలపడనుంది. ఫైనల్ను మే 26న నిర్వహించాలని షెడ్యూల్ చేస్తున్నారు. అయితే ఇవాళ ఐపీఎల్ పూర్తి షెడ్యూల్ విడుదల చేసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో 15 రోజుల వరకు తొలుత షెడ్యూల్ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల షెడ్యూల్ ఖరారైన తర్వాత ఐపీఎల్ మ్యాచ్ల పూర్తి షెడ్యూల్ ప్రకటించాలని లీగ్ నిర్వాహకులు భావిస్తున్నారు. అయితే లీగ్ మొత్తం భారత్లోనే జరుగుతుందని, విదేశాల్లో జరిగే అవకాశం లేదని ఐపీఎల్ అధికారులు తెలువుతున్నారు. మరోవైపు మార్చి 22వ తేదీన ధోనీ బరిలోకి దిగుతాడని తెలియడంతో సీఎస్కే ఫ్యాన్స్ ఫుల్ హ్యాపీలో ఉన్నారు. గత ఐపీఎల్ సీజన్ ఫైనల్ మ్యాచ్ అనంతరం ధోనీ ఎల్లో జెర్సీని ధరించని విషయం తెలిసిందే.
ఐపీఎల్-2024కు అంగరంగ వైభవంగా ప్రారంభ వేడుక నిర్వహించాలని లీగ్ నిర్వాహకులు ప్లాన్ చేస్తున్నారు. అయితే బీసీసీఐ ఐపీఎల్ షెడ్యూల్పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ లీగ్ బ్రాడ్కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ 'ఇవాళ సాయంత్రం 5 గంటలకు ఐపీఎల్ షెడ్యూల్ రిలీజ్ కానుంది. తొలిమ్యాచ్లో సీఎస్కే తమ సొంతగడ్డపై ఆడనుంది. అయితే చెన్నై ప్రత్యర్థి ఎవరో మీరే చెప్పండి' అంటూ ముంబయి ఇండియన్స్, గుజరాత్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్కతా నైట్ రైడర్స్ జట్లను ఆప్షన్గా ఇచ్చి ట్విటర్లో ఓటింగ్ పెట్టింది. గత సీజన్ ఫైనల్ జట్లతోనే కొత్త సీజన్లో తొలి మ్యాచ్ ప్రారంభించడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే.

### గుజరాత్ టైటాన్స్‌కు బిగ్ షాక్

## ఐపీఎల్‌కు స్టార్ పేసర్ దూరం



గుజరాత్ టైటాన్స్కు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ పేసర్ మహ్మద్ షమి వచ్చే సీజన్కు అందుబాటులో ఉండట్లేదు. మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న ఐపీఎల్ 17వ సీజన్ మొత్తానికి దూరం కానున్నాడు. ప్రస్తుతం చీలమండల గాయంతో బాధపడుతున్న షమి లండన్లో శస్త్రచికిత్స చేయించుకోనున్నాడని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. సర్జరీ అనంతరం షమి పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ఐపీఎల్తో పాటు టీ20 ప్రపంచకప్తో సహా స్వదేశంలో జరగనున్న న్యూజిలాడ్, బంగ్లాదేశ్ పర్యటనలకు కూడా షమి అందుబాటులో ఉండకపోవచ్చని పరోక్షంగా తెలిపాయి. ఈ ఏడాది చివర్లో ఆస్ట్రేలియా పర్యటనకు అతడు రీఎంట్ర ఉండే అవకాశాలు ఉన్నాయని వివరించాయి. "జనవరి చివరి వారంలో తన చీలమండ గాయానికి చికిత్స కోసం లండన్కు వెళ్లాడు. అక్కడ ప్రత్యేకమైన ఇంజెక్షన్లను తీసుకున్నాడు. మూడు వారాల తర్వాత గాయం తగ్గిపోతుందని, నెమ్మదిగా పరుగులు మొదలుపెట్టవచ్చని భావించారు. కానీ ఇంజెక్షన్లు పనిచేయలేదు. దీంతో ఇప్పుడు శస్త్రచికిత్స అనివార్యమైంది. సర్జరీ కోసం షమి త్వరలోనే యూకేకు వెళ్లనున్నాడు. అతడు ఐపీఎల్కు అందుబాటులో ఉండడు""అసలు షమి నేరుగా శస్త్రచికిత్స చేయించుకోవాల్సింది. ఎన్సీఏ అదే సూచించాల్సింది. రెండు నెలల విశ్రాంతి, ఇంజెక్షన్లు సరిపోలేదు. టీమిండియాకు అతడో గొప్ప ఆస్తి. ఆస్ట్రేలియా పర్యటనకు అతడు భారత జట్టుకు కావాలి" అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇటీవల జరిగిన వన్డే వరల్డ్ కప్ అనంతరం షమి టీమిండియాకు దూరమైన సంగతి తెలిసిందే. ప్రపంచకప్లో 24 వికెట్లతో సత్తాచాటాడు.
కాగా, ఐపీఎల్లో గుజరాత్ టైటాన్స్ షమి ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. గత రెండు సీజన్లలో గుజరాత్ ఫైనల్కు చేర్చడంలో షమి కీలక పాత్ర పోషించాడు. ఇవాళ సాయంత్రం ఐపీఎల్ షెడ్యూల్ రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో షమి 17వ సీజన్కు దూరమైన వార్త.. గుజరాత్ టైటాన్స్ అభిమానులకే షాక్గా మిగిలింది.

## యశస్వి జైస్వాల్ ఇల్లు ఖరీదు రూ. 5.38 కోట్లు



టీమిండియా డైనమిక్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఓ ఇంటివాడయ్యాడు. ఎవరికీ తెలియకుండా పెళ్లెప్పుడు చేసుకున్నాడబ్బా అని పొరపాటుగా భావించొద్దు. ముంబైలోని ఖరీదైన బాంద్రాలో రూ. 5.38 కోట్లు పెట్టి ఓ ఇంటిని కొనుగోలు చేసి దానికి యజమాని అయ్యాడు. నిర్మాణంలో ఉన్న టెన్ బీకేసీ ప్రాజెక్ట్లో 1100 చదరపు అడుగుల ఫ్లాట్ను జైస్వాల్ కొనుగోలు చేసినట్టు మనీ కంట్రోల్ పేర్కొంది. గత నెల 7న అది బ్యాటర్ పేరున రిజిస్టర్ అయినట్టు తెలిపింది. 22 ఏళ్ల జైస్వాల్ గతేడాది జులైలో టెస్టు క్రికెట్లో అడుగుపెట్టి అద్భుతమైన ప్రదర్శనతో జట్టులో కీలక ఆటగాడిగా మారాడు.
ఇంగ్లండ్తో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్లో జైస్వాల్ చెలరేగి ఆడుతున్నాడు. ఇప్పటికే రెండు డబుల్ సెంచరీలు బాదాడు. ఆరు ఇన్నింగ్స్లో 109.00 సగటుతో 545 పరుగులు సాధించి ఈ సిరీస్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కొనసాగుతున్నాడు.

# రోహిత్ శర్మను ఊరిస్తున్న వరల్డ్ రికార్డ్!



ఇంగ్లండ్తో నాలుగో టెస్టు ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను వరల్డ్ రికార్డ్ ఊరిస్తోంది. రాంచీ వేదికగా శుక్రవారం నుంచి ఈ మ్యాచ్ ప్రారంభం కానుండగా.. ఈ మ్యాచ్లో రోహిత్ మరో ఏడు సిక్సర్లు బాదితే అంతర్జాతీయ క్రికెట్లో 600 సిక్స్ల మైలురాయిని అందుకుంటాడు. తద్వారా ఈ ఫీట్ సాధించిన తొలి ఆటగాడిగా చరిత్రకెక్కుతాడు. ఇప్పటి వరకు మూడు ఫార్మాట్లలో కలిపి రోహిత్ శర్మ 470 మ్యాచ్లో 593 సిక్సర్లు బాదాడు. ఇందులో టెస్టో 80, వన్డేల్లో 323, టీ20ల్లో 190 సిక్స్లున్నాయి. ఇక ఈ మ్యాచ్లో మరో 23 పరుగులు చేస్తే టెస్టో 4000 పరుగులు మైలురాయిని అందుకుంటాడు. తద్వారా ఈ ఘనతను అదుకున్న 17వ భారత క్రికెటర్గా గుర్తింపు పొందుతాడు. ఇప్పటి వరకు 57 టెస్ట్ మ్యాచ్లు ఆడిన రోహిత్ 45.2 సగటుతో 3978 పరుగులు చేశాడు. ఇందులో 11 సెంచరీలతో పాటు 16 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. మరో 13 పరుగులు చేస్తే ఇంగ్లండ్పై టెస్టో 1000 పరుగులు పూర్తి చేసుకుంటాడు. తద్వారా ఈ ఫీట్ సాధించిన 16వ భారత బ్యాటర్గా గుర్తింపు పొందుతాడు. ప్రస్తుతం అతను ఇంగ్లండ్తో 12 మ్యాచ్లు ఆడి 987 రన్స్ చేశాడు. ఇందులో మూడు శతకాలతో పాటు మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇంగ్లండ్తో జరుగుతున్న ఐదు టెస్ట సిరీస్లో టీమిండియా 2-1తో ఆధిక్యంలో నిలిచింది. తొలి మ్యాచ్లో ఓడిన రోహిత్ సేన.. తర్వాతి రెండు మ్యాచ్లో భారీ విజయాలు అందుకుంది. ఈ క్రమంలోనే నాలుగో టెస్ట్ కూడా గెలిచి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టెస్ట్ సిరీస్ కైవసం చేసుకోవాలనుకుంటోంది.
భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్, రజత్ పటిదార్, సర్ఫరాజ్ ఖాన్, దేవదత్ పడిక్కల్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, ధృవెవ్ జురెల్ (వికెట్ ), కేఎస్ భరత్ ( కీపర్), మహ్మద్ సిరాజ్, ముకేష్ కుమార్, ఆకాశ్ దీప్
ఇంగ్లండ్ జట్టు: జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఒలీ పోప్, జో రూట్, జానీ బెయిర్స్టో, బెన్ స్టోక్స్(కెప్టెన్), బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), రెహాన్ అహ్మద్, టామ్ హర్ట్లీ, మార్క్ వుడ్, జేమ్స్ ఆండర్సన్, ఒలీ రాబిన్సన్, డేనియల్ లారెన్స్, గుస్ అట్కిన్సన్ , షోయబ్ బషీర్

## ధ్రువ్ జురెల్‌కే సూర్యకుమార్ సపోర్ట్.. భరత్‌కు బైబై?



రోడ్డు ప్రమాదంతో రిషభ్ పంత్ టీమిండియాకు దూరమవ్వడంతో అతడి స్థానాన్ని భర్తీచేసేందకు సెలక్టర్లు తీవ్రంగా ప్రయత్నిస్తూనే ఉన్నారు. మూడు ఫార్మాట్లలో దూకుడుగా ఆడే పంత్కు ప్రత్యామ్నాయంగా ప్రధాన వికెట్ కీపర్ను వెతకడంలో ఇప్పటికే పూర్తిగా విజయవంతం కాలేకపోయారు. వన్డే, టీ20 ఫార్మాట్లో ఇషాన్ కిషన్, కేఎల్ రాహుల్, సంజు శాంసన్ ఉన్నప్పటికీ టెస్టుల్లో వచ్చేసరికి ఆ స్థానానికి ఎవరూ న్యాయం చేయలేకపోతున్నారు. వికెట్ల వెనుక గ్లవ్స్తో మెరిస్తే బ్యాటుతో విఫలమవుతున్నారు. బ్యాటుతో సత్తాచాటితే స్పిన్ పిచ్లపై వికెట్ కీపింగ్లో తడబడుతున్నారు. అందుకే కేఎల్ రాహుల్ను భారత్ పిచ్లపై స్పెషలిస్ట్ బ్యాటర్గానే పరిగణిస్తున్నారు. ఈ నేపథ్యంలో వైజాగ్కు చెందిన తెలుగు కుర్రాడు కేఎస్ భరత్ మంచి అవకాశాలను దక్కించుకున్నాడు. కానీ అతడు సద్వినియోగం చేసుకోలేకపోయాడు. దేశవాళీ క్రికెట్, భారత్-ఎ తరఫున సత్తాచాటుతున్న భరత్.. టీమిండియాలో మాత్రం చెప్పుకొదగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. బ్యాటింగ్లో తీవ్ర నిరాశకు గురిచేశాడు. దీంతో మరో యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్కు అవకాశం వచ్చింది. ధ్రువ్ జురెల్ సంచలన ప్రదర్శన చేయనప్పటికీ ఆకట్టుకునే ప్రదర్శన చేశాడు. 146 వేగంతో వచ్చిన బౌన్సర్ను సమయస్ఫూర్తితో సిక్సర్గా మలిచాడు. అంతేకాకుండా వికెట్ల వెనుక అదరగొడుతున్నాడు. బ్యాట్కు ఎడ్జ్ తీసుకోవడం, స్పిన్ వల్ల రిఫ్లెక్ట్ అయిన బంతులను కూడా గొప్పగా అందుకున్నాడు. అంతేగాక సూపర్ మ్యాన్లా డైవ్ చేస్తూ మెరుపు రనౌట్ చేశాడు. రాజ్కోట్ టెస్టులో తొలి ఇన్నింగ్స్లో మాత్రమే బ్యాటింగ్కు అవకాశం వచ్చిన ధ్రువ్ 104 బంతుల్లో 46 పరుగులు చేశాడు. అయితే ధ్రువ్కు టీమిండియా టీ20 స్టార్ క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ ప్రత్యేక మద్దతు ఇస్తున్నాడు. వికెట్ల వెనుక 'వావ్' అనేలా ధ్రువ్ జురెల్ ప్రదర్శన చేస్తున్నాడని సూర్య ట్వీట్ చేశాడు. వైజాగ్ టెస్టులో కేఎస్ భరత్ కూడా మెరుపు క్యాచ్ అందుకున్నాడు. ఒకట్రెండు సందర్భాల్లో తడబడినప్పటికీ వికెట్ల వెనుక క్లాసిక్ వికెట్ కీపింగ్తో ఆకట్టుకున్నాడు. కానీ భరత్కు హర్షా భోగ్లే మినహా ఎవరూ సోషల్ మీడియాలో మద్దతు ఇవ్వలేదు. ఇప్పటివరకు ఏడు టెస్టులు ఆడిన భరత్ 12 ఇన్నింగ్స్లో 221 పరుగులు చేశాడు. ఒక్కసారి నాటౌట్గా నిలిచాడు. అత్యధిక స్కోరు 44. రేపటి నుంచి రాంచీ వేదికగా జరగనున్న నాలుగో టెస్టులోనే భరత్కు బదులుగా ధ్రువ్ జురెల్ ఎంపికయ్యా అవకాశాలు ఎక్కువ.

## అంపైరింగ్ చేతకాకపోతే వేరే పని చూస్కోండి



శ్రీలంక - అఫ్గానిస్థాన్ మధ్య జరిగిన ఆఖరి టీ20 వివాదాస్పదంగా ముగిసింది. అంపైర్ తప్పిదంతో మ్యాచ్ ఫలితం మారిందని శ్రీలంక టీ20 జట్టు కెప్టెన్ హసరంగ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. అంతేగాక అంపైర్పై ఘూటు విమర్శలు చేశాడు. అసలేం జరిగిదంటే.. బుధవారం ఉత్కంఠభరితంగా సాగిన మూడో టీ20లో అఫ్గానిస్థాన్ మూడు పరుగుల తేడాతో విజయం సాధించింది.
తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లకు అయిదు వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేసింది. ఓపెనర్లు గుర్బాజ్ (70; 43 బంతుల్లో), హజ్రతుల్లా (45; 22 బంతుల్లో) సత్తాచాటారు. అనంతరం ఛేదనలో లంక 20 ఓవర్లకు ఆరు వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. నిస్సాంక (60; 30 బంతుల్లో), కామిందు మెండిస్ (65★; 39 బంతుల్లో) పోరాడారు.
అయితే శ్రీలంక విజయానికి ఆఖరి ఆరు బంతుల్లో 19 పరుగులు అవసరమయ్యాయి. వఫదర్ తొలి మూడు బంతుల్లో 8 పరుగులు ఇచ్చాడు. అయితే నాలుగో బంతిని హై ఫుల్టాస్ వేశాడు. మెండిస్ నడుమ కంటే ఎత్తులో స్పష్టంగా వెళ్లింది. కానీ అంపైర్ దాన్ని నో బాల్గా ప్రకటించలేదు. చివరి రెండు బంతులకు మెండిస్ ఆరు పరుగులే చేయడంతో లంక మూడు పరుగుల తేడాతో ఓటమిపాలైంది. నో బాల్ వివాదంపై లంక కెప్టెన్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గెలుచుకున్న హసరంగ స్పందిస్తూ.. "అంతర్జాతీయ మ్యాచ్లో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవద్దు. నడుమ ఎత్తు వరకు వచ్చి, స్పష్టంగా నిర్ణయాలు వెల్లడించలేని పరిస్థితుల్లో ఇలాంటి నిర్ణయాలు వెల్లడిస్తే ఓ అర్థం ఉంటుంది. కానీ అది చాలా ఎత్తులో వచ్చింది. కాస్త ఎత్తులో వస్తే బ్యాటర్ తలకు బంతి కూడా తగిలేది. ఇది కూడా గమనించలేకపోతే అంతర్జాతీయ క్రికెట్లో అంపైరింగ్ చేయడం అనవసరం. వేరే పని ఏదైనా చూసుకుంటే మంచిది" అని అన్నాడు. "గతంలో ఇలాంటి నిర్ణయాలపై సమీక్ష కోరే అవకాశం ఉంది. కానీ ఇప్పుడు ఐసీసీ దాన్ని తొలగించింది. దీనిపై మా బ్యాటర్ రివ్యూను కోరడానికి ప్రయత్నించాడు. అయితే ఫ్రంట్ ఫుట్ నో బాల్ను తనిఖీ చేసినట్లుగానే థర్డ్ అంపైర్కు ఈ రకమైన నో బాల్స్ గురించి నిర్ణయించేలా బాధ్యతలు ఇవ్వాలి" అని హసరంగ పేర్కొన్నాడు.

### ఇదేందెయ్యా ఇది..

## ఇలాంటి పిచ్ ఎప్పుడూ చూడలే!



అయిదు టెస్టుల సిరీస్లో మరో సమరానికి భారత్, ఇంగ్లండ్ సిద్ధమయ్యాయి. రాంచీ వేదికగా రేపటి నుంచి నాలుగో టెస్టు ప్రారంభం కానుంది. ఇప్పటికే 2-1తో సిరీస్లో ఆధిక్యంలో నిలిచిన టీమిండియానే రాంచీ టెస్టులో ఫేవరేట్గా బరిలోకి దిగుతుంది. అయితే నాలుగో టెస్టు ప్రారంభానికి ముందే ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ పిచ్ గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇలాంటి పిచ్ను తానెప్పుడూ చూడలేదని పేర్కొన్నాడు. రాంచీ పిచ్ గురించి ఎలాంటి అభిప్రాయానికి రాలేకపోతున్నామని బెన్ స్టోక్స్ వాపోయాడు. ఈ వికెట్పై ఎలా ఆడాలో తెలియట్లేదని, పిచ్పై పచ్చికతో పాటు పగుళ్లు కూడా ఉన్నాయని అన్నాడు. "ఈ వికెట్ మీకు ఆసక్తిగా అనిపిస్తుందా? నాకైతే ఏం తెలియట్లేదు. దీని గురించి ఎక్కువగా మాట్లాడలేకపోతున్నా. ఇంతకుముందు ఇలాంటి పిచ్ను ఎప్పుడూ చూడలేదు" "ఓ ఎండ్లో ఒకలా, మరో ఎండ్లో భిన్నంగా ఉంది. భారత్ వెలుపల మైదానాల్లో ఒక అంచనాకు రావచ్చు. కానీ, ఇక్కడ మాత్రం ఏం అర్థం కావట్లేదు. ఇప్పుడు పిచ్పై పచ్చిక ఉంది. కానీ లోతుగా పరిశీలిస్తే.. డిఫ్రెంట్గా ఉంది. చాలా డార్క్గా, కొన్నిచోట్ల పగుళ్లు కనిపిస్తున్నాయి" అని బెన్ స్టోక్స్ తెలిపాడు. ఇంగ్లండ్ ఆటగాడు ఒలీ పోప్ కూడా రాంచీ పిచ్ స్వభావాన్ని అంచనా వేయలేకపోతున్నామని తెలిపాడు. కుడి చేతి ఆఫ్ స్టంప్ వైపు బ్యాటింగ్కు అనుకూలిస్తున్నట్లుగా ఉందని, కానీ ఎడమచేతి వాటం ఆఫ్ స్టంప్ వైపు పిచ్ భిన్నంగా ఉందని పోప్ తెలిపాడు. పిచ్పై చాలా పగుళ్లు ఉన్నాయని, అలాగే ఫ్లాట్గా కూడా కనిపిస్తుందని పేర్కొన్నాడు. రేపు పిచ్ ఎలా ఉంటుందో మరోసారి పరిశీలిస్తామని, దీనిపై టీమిండియా ఎలా స్పందిస్తుందని ఎదురుచూస్తున్నామని పోప్ వెల్లడించాడు. కాగా, తొలి టెస్టులో గెలిచిన ఇంగ్లండ్ తర్వాత రెండు టెస్టుల్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. రాజ్కోట్ వేదికగా జరిగిన మూడో టెస్టులో భారత్ రికార్డు విజయాన్ని నమోదుచేసింది.


# సిద్ధార్థ్‌రాయ్ సూపర్‌హిట్ అవుతుంది



టాలీవుడ్లోని దాదావు అందరు స్టార్ హీరోలతో పనిచేసిన పావు లర్ చైల్డ్ ఆర్టిస్ట్, యంగ్ హీరో దీపక్ సరోజ్ సిద్ధార్థ్ రాయ్‌తో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల వద్ద పనిచేసిన వి యశస్వీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ విహిన్ క్రియే షన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెం1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయినలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. టీజర్, ట్రైలర్, పాటలు హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేశాయి. ఫిబ్రవరి 23న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ని నిర్వహిం చారు. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథ రావు నక్కిన, స్టార్ రైటర్ కోన వెంకట్ ముఖ్యఅతిధులుగా పాల్గొన్న ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది.

ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ..సిద్ధార్థ్ రాయ్ మూవీ గురించి చాలా మంచి విషయాలు విన్నాను. దర్శకుడు యశస్వీ గారు, సినిమా టీం అంతా చాలా కష్టపడి పాషన్ ఈ సినిమా చేశారు. చాలా ఇంటెన్స్ పాయింట్ తో సినిమా తీశారు. చూసిన వారు చాలా అద్భుతంగా వుందని చెప్పారు. తప్పకుండా ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి. హిట్ అవుతుందనే నమ్మకం వుంది. ఈ చిత్ర నిర్మాతలు మరిన్ని గొప్ప సినిమాలు చేయాలి. దీపక్ చాలా ఇంటెన్స్ వున్న రోల్ ని చాలా అద్భుతంగా చేశారు. మొదటి సినిమాకే అన్ని ఎమోషన్స్ ని ప్రదర్శించడం మామూలు విషయం కాదు. తొలి సినిమాకే ఇంత వైవిధ్యమైన పాత్ర దక్కడం చాలా అరుదు. అదే తన తొలి విజయం. సినిమా యూనిట్ అందరికీ ఆల్ ది బెస్ట్. టీజర్ ట్రైలర్ చాలా బావున్నాయి. సినిమా కూడా మీ అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది. అందరూ థియేటర్స్ లో సినిమా చూసి సపోర్ట్ చేయండి" అని కోరారు.

## షోటైం మానసికంగా ఒత్తిడికి గురయ్యాను



కొన్ని షూటింగ్ లకు అండర్ కరెంట్ కొన్ని సంఘటనలు జరుగుతుంటాయి. అలా తనకు జరిగిందని శ్రీయా శరణ్ చెప్పుకొ చ్చింది. తాజాగా ఆమె షోటైం అనే వెబ్ సిరీస్ చేసింది. దీని గురించి ఆమె అనుభవాలు చెబుతూ, మేము ఈ షోటైం షూటింగ్ చేస్తున్నప్పుడు, నా కుమార్తె తన చేతిని ప్రమాదవ శాత్తూ కాల్చుకుంది. నేను నిర్లక్ష్యంగా ఉన్నందున ఇది జరిగిందనీ, అది వ్యక్తిగతంగా నాకు చాలా కఠినమైన సమయం. కానీ ఏదో ఒకవిధంగా దాని నుంచి బయటపడాలంటే నటించాలి. అందుకే సెట్కి తిరిగి రావడం నన్ను శాంతింపజేసింది ఎందుకంటే ఆ టైంలో నేను మానసికంగా చాలా ఒత్తిడికి గురయ్యాను. షూటింగ్‌లో పాల్గొన్నాక మనసు కుదుపడింది. ఇలాంటివి కొన్ని సార్లు జరుగుతుంటాయి. చాలా అండర్ కరెంట్స్ విషయాలుంటాయి. ఇలా ప్రతి సన్నివేశానికి బ్యాక్‌స్టోరీ ఉంటుంది అని అన్నారు. డబ్బు, వ్యాపారం, గ్లామర్, సంబంధాలు, జీవనశైలి, బాలీవుడ్‌లో అత్యంత రహస్యంగా ఉంచబడిన అన్ని రహస్యాలు, షోటైమ్ ప్రత్యేకంగా మార్చి 8న డిస్నీ+ హాట్‌స్టార్‌లో విడుదలవుతోంది. షోటైమ్‌కి ఇమ్రాన్ హ్ష్మి, మహిమా మక్వానా హెల్మ్ చేసారు, ఇందులో మౌని రాయ్, రాజీవ్ ఖండేల్వాల్, శ్రీయా శరణ్, విశాల్ వశిష్ఠ, నీరజ్ మాధవ్, విజయ్ రాజ్, నసీరుద్దీన్ షా కీలక పాత్రల్లో నటించారు.

## ఓం భీమ్ బుష్ ఫస్ట్ లుక్



హుషారు ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వంలో అప్ కమింగ్ ఫిల్మ్‌లో బ్యాంగ్ బ్రదర్స్‌లా శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ఒక క్రేజీ ఫన్ రైడ్ అందించడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ చిత్రానికి 'ఓం భీమ్ బుష్' అనే ఆసక్తికరమైన టైటిల్ ని ఖరారు చేశారు. వి సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుండగా, యువి క్రియేషన్స్ సమర్పిస్తుంది. ప్రీ-లుక్ గ్లింప్స్‌తో దృష్టిని ఆకర్షించిన మేకర్స్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో ముందుకు వచ్చారు. ముగ్గురు వ్యోమగాములు తమ చేతుల్లో పేలుడు పరికరాలతో అంతరిక్ష నౌకలో భూమిలోకి ప్రవేశిస్తున్నట్లు గ్లింప్స్ చూపించింది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ముగ్గురూ రూరల్ ఏరియాలో చేతిలో కొన్ని పామ్ ప్లేట్స్ తో స్టైలిష్‌గా నడుచుకుంటూ వస్తున్నారు. వీరంతా వ్యోమగామి దుస్తులను ధరించారు. ఫస్ట్ లుక్ క్రేజీగా అందరినీ అలరిచింది. శ్రీ విష్ణు కామెడీ యూనిక్ టైమింగ్‌లో దిట్ట, అతని గత చిత్రం సామజవరగమన విజయంతో ఉన్నత స్థాయికి దూసుకెళ్తున్న శ్రీవిష్ణు మరొక హిలేరియస్ పాత్రలో అలరించనున్నారు. ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ కాంబో కామిక్ రిలీఫ్ను అందిస్తుంది. 'ఓం భీమ్ బుష్' అనేది తాంత్రిక విద్యలో జపించే మంత్రం, పిల్లలు ఆడుకునేటప్పుడు కూడా సరదా చెబుతుంటారు. నో లాజిక్ ఓన్లీ మ్యాజిక్ అనే క్యాప్షన్ ఈ సినిమా క్యాప్షన్. హిలేరియస్ కాంబో వున్న ఈ చిత్రం క్రేజీ ఎంటర్‌టైమెంట్ అందిస్తుందని భరోసా ఇస్తోంది.

## సి 202 ట్రైలర్ విడుదల



మైటీ ఒక్ పిక్చర్స్ పతాకం పై తనికెళ్ళ భరణి, శుభలేఖ సుధాకర్, సత్య ప్రకాష్, షఫీ, చిత్రం శీను, వై విజయ ప్రధాన పాత్రలో మనోహరి కె ఎ నిర్మాతగా మున్నా కాశి హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న హర్రర్ థ్రిల్లర్ చిత్రం 'సి 202'. ఈ చిత్రం ఆద్యంతం రాత్రి వూట చిత్రీకరించబడింది. షూటింగ్ అంత వూర్తి చేసుకుని నిర్మాణాంతర కార్యక్రమాలలో బిజీగా ఉంది. అయితే ఒక డైలాగ్ కూడా లేకుండా ముఖ్య తారాగణాన్ని చూపిస్తూ అదిరిపోయే సౌండ్ ఎఫెక్ట్స్ తో రెండు నిమిషాల ఎనిమిది సెకెన్ల ట్రైలర్‌ను విడుదల చేశారు చిత్ర యూనిట్. ఈ ట్రైలర్‌ను సొంత బ్యానర్ మైటీ ఒక్ పిక్చర్స్ యూట్యూబ్ ఛానల్‌లో ప్రేక్షకులకి అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా దర్శకుడు, హీరో మున్నా కాశి మాట్లాడుతూ సి 202 చిత్రం యొక్క ట్రైలర్ ను విడుదల చేసాం. ఒక డైలాగ్ కూడా లేకుండా క్యారెక్టర్‌లను చూపిస్తూ మంచి సౌండ్ ఎఫెక్ట్స్‌తో మంచి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో ప్రేక్షకులకు మా సినిమా మీద అంచనాలు పెంచేలా రూపొందించాము. మా ట్రైలర్‌కి సౌండ్ ఆఫ్ సి 202 అని పిలుచుకుంటున్నాము. మా ట్రైలర్‌ని మంచి సౌండ్ సిస్టమ్‌తో చూడండి, ఖచ్చితంగా మా సి 202 చిత్రం మీద మీ అంచనాలు పెరుగుతాయి. మా 'సి 202' చిత్రం ఆద్యంతం రాత్రవూట చిత్రీకరించబడింది. కథ స్క్రీన్ ప్లే చాలా ఇంట్రెస్టింగ్‌గా అద్భుతమైన సస్పెన్స్‌తో భయపడే హారర్ సన్నివేశాలతో మంచి థ్రిల్లింగ్ ఎపిసోడ్స్‌తో సినిమాని చిత్రకరించాము. షూటింగ్ అంత వూర్తి అయింది.

## గీతాంజలి మళ్ళీ వచ్చింది టీజర్ లాంచ్



అద్భుతమైన అభినయంతో ఆకట్టుకునే అందాల ముద్దుగుమ్మ అంజలి టైటిల్ పాత్రలో నటిస్తోన్న హారర్ ఎంటర్‌టైనర్ గీతాంజలి మళ్ళీ వచ్చింది. 2014లో తక్కువ బడ్జెట్తో రూపొంది బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన గీతాంజలి సినిమాకు ఇది సీక్వెల్. గీతాంజలి సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాన్ని సాధించటమే కాదు ఓ ట్రెండ్ సెట్టర్గా నిలిచి మరెన్నో సినిమాలకు దారి చూపించింది. ఇప్పుడు దీనికి సీక్వెల్గా గీతాంజలి మళ్ళీ వచ్చింది త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రావటానికి సన్నద్ధమవుతోంది. కోన ఫిల్మ్ కార్పొరేషన్, ఎం.వి.వి.సినిమాస్ బ్యానర్స్పై కోన వెంకట్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గీతాంజలి మళ్ళీ వచ్చిందిలో హీరోయిన్ అంజలికి ఎంతో ప్రత్యేకమై నదనే చెప్పాలి. ఎందుకంటే ఆమె ఆ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తుండటమే కాదు, ఆమె కెరీర్ మైల్ స్టోన్ మూవీ 50వ చిత్రంగా అలరించనుంది. హారర్ కామెడీ జోనర్ చిత్రాల్లో భారీ బడ్జెట్తో దీన్ని తెరకెక్కిస్తున్నారు. రీసెంట్గా విడుదలైన ఫస్ట్ లుక్కి అద్భుతమైన స్పందన రావటమే కాదు అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ క్రమంలో మేకర్స్ ఈ సినిమాకు సంబంధించి టీజర్ను విడుదల చేయటానికి సిద్ధమయ్యారు. ఇప్పటి వరకు ఎవరూ ఊహించని విధంగా ఈ కార్యక్రమాన్ని ప్లాన్ చేయటం అందరినీ ఆశ్చర్యపరు స్తుంది. ఫిబ్రవరి 24 రాత్రి 7 గంటలకు బేగంపేట శ్మశానంలో గీతాంజలి మళ్ళీ వచ్చింది టీజర్ను విడుదల చేయబోతున్నారు.హారర్ చిత్రం కావటంతో చిత్ర యూనిట్ టీజర్ లాంచ్ను ఇలా ప్లాన్ చేసింది. ఇండియన్ సినిమా చరిత్రలోనే ఇలాంటి వేడుక జరగటం ఇదే తొలిసారి. యువ ప్రతిభను ప్రోత్సహించటంలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ ఎప్పుడూ ముందుంటుంది.

## భామా కలాపం 2 సంచలనం..



దిగ్గజ నటి, జాతీయ అవార్డు గ్రహీత ప్రియమణి ప్రధాన పాత్రలో నటించిన 'భామాకలాపం 2' ఇప్పుడు ఆహాలో ప్రసారం అవుతోంది. ఈ చిత్రంలో సీరత్ కపూర్, శరణ్య ప్రదీప్ కీలక పాత్రలు పోషించారు. మీడియా, పబ్లిక్కి వేసిన ప్రీమియర్లకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ప్రియమణి నటనకు ప్రత్యేక విమర్శకుల ప్రశంసలతో పాటు మంచి రివ్యూలు కూడా వచ్చాయి. మొదటి పార్ట్ బ్లాక్ బస్టర్ అవ్వడంతో ఈ రెండో పార్ట్ మీద భారీ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఇప్పుడు భామా కలాపం 2 ప్రపంచవ్యాప్తంగా ఆదరణను దక్కించుకుంటోంది. ఈ డైనమిక్ సీక్వెల్ ఇప్పుడు ప్రపంచ స్థాయిలో ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ప్రతి ఒక్కరి హృదయాలను గెలుచుకుంటోంది. భామా కలాపం 2 ఎక్కువగా ఫ్యామిలీ ఆడియెన్స్, మరీ ముఖ్యంగా గృహిణులు ఎక్కువగా వీక్షిస్తున్నారు. ఇప్పుడు ఈ బ్లాక్ బస్టర్ సినిమా ఫ్యామిలీ ఆడియెన్స్కు ఫేవరెట్గా మారింది. ఆహాలో భామాకలాపం 2 రికార్డులను బద్దలు కొట్టేస్తోంది. కేవలం ఐదు రోజుల్లోనే 100 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాలను సొంతం చేసుకుంది. 5 రోజుల్లోనే 10 లక్షల మంది వీక్షించారు. ఇక ముమ్ముందు కూడా భామా కలాపం హాట్ ఫేవరేట్గా మారి టాప్లో ట్రెండ్ కానుంది.

భామాకలాపం 2కి వచ్చిన స్పందన, ప్రేక్షకుల ప్రేమను చూసిన తర్వాత.. భామాకలాపం 3 త్వరలో రాబోతోందని మేకర్స్ ప్రకటించారు. భామాకలాపం తదుపరి భాగం కోసం ప్రేక్షకులు ఇప్పటికే ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

## యముడిగా నటించే అవకాశం రావడం నా అదృష్టం



సురేష్ కొండేటి ప్రధాన పాత్రలో అభిమాని అనే వెబ్ ఫిలిం చేస్తున్నారు. 2024 కొత్త సంవత్సరం సందర్భంగా ఆ సినిమా పోస్టర్ను రిలీజ్ చేసి సినిమాను సోషల్ మీడియాలో సురేష్ కొండేటి అనౌన్స్ చేశారు . ది డిజైర్ ఆఫ్ ఏ ఫ్యాన్ అనేది ట్యాగ్లైన్. ఈ పోస్టర్లో యమధర్మ రాజుకు సురేష్ కొండేటి మోకాళ్లపై నిల్చుని ఏదో వేడుకుంటున్నట్లు ఉంది. అభిమాని పోస్టర్ చూస్తుంటే.. భూలోకం, యమలోకం చుట్టూ తిరిగే కథగా ఈ సినిమా రానుందని అర్థమవుతోంది. ఈ చిత్రానికి రాంబాబు దోమకొండ దర్శకత్వం వహిస్తుండగా, ఎస్కే రహ్మాన్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. డ్రమ్స్ రాము మ్యూజిక్ డైరెక్టర్గా వ్యవహరిస్తున్న ఈ సినిమాను బషీరమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్ లో నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమాలో యముడిగా నటించిన అజయ్ ఘోష్ తాజాగా ప్రసాద్ ల్యాబ్ లో తన డబ్బింగ్ వర్క్ పూర్తి చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ యముడు పాత్ర అనగానే తెలుగు వారికి కైకాల సత్యనారాయణ గారు గుర్తుకు వస్తారు. అలాంటి మహానుభావులు పోషించిన పాత్ర నాకు దొరకడం నా అదృష్టం. ఈ పాత్రలో నా నటన మీ అందరినీ కట్టిపడేస్తుంది. నాకు ఈ పాత్ర ఇచ్చిన డైరెక్టర్ కి థాంక్స్. సురేష్ కొండేటి గారిని ప్రెస్ మీట్స్ లో చూసి ఇప్పుడు ఆయన హీరోగా నేను యముడిగా చేయడం చాలా బాగుంది. ఖచ్చితంగా అందరినీ అలరించే సబ్జెక్ట్ ఇది అన్నారు.

దర్శకుడు రాంబాబు దోమకొండ మాట్లాడుతూ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతన్నాయి, త్వరలో సినిమా ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తాము అన్నారు. అనుకున్నదానికంటే అవుట్ ఫుట్ చాలా బాగా వచ్చింది. ముఖ్యంగా సురేష్ కొండేటిగారు, అజయ్ ఘోష్‌గారు అద్భుతంగా నటించి ఆ పాత్రలకు ప్రాణం పోశారు. అలాగే మరొక ముఖ్య పాత్ర లో అన్నపూర్ణమ్మ గారి సహకారం మరువలేనిది అన్నారు.



## గామి నుంచి జాహ్నవిగా చాందిని చౌదరి ఫస్ట్ లుక్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మోస్ట్ ఎవైటెడ్ అడ్వెంచర్ డ్రామా 'గామి' థియేట్రికల్ ట్రైలర్ మరో వారంలో ఫిబ్రవరి 29న విడుదల కానుంది. వెరీ టాలెంటెడ్ చాందినీ చౌదరి ఈ సినిమాలో కథానాయిక.

పోస్టర్ ద్వారా చాందిని పాత్రను జాహ్నవిగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు. చాందిని కళ్లజోడుతో పెక్యులర్ గా వున్న ఫస్ట్ లుక్ ఆకట్టుకుంది. ఫస్ట్ లుక్ పోస్టర్లో ఆమె వీధుల్లో నడుస్తూ కనిపించింది. చాందినితో పాటు విశ్వక్ చేసిన సాహస యాత్రను సినిమాలో అద్భుతంగా చూపించనున్నారు.

మానవ స్పర్శను అనుభవించలేని అరుదైన వ్యాధితో బాధపడే అఘోరా పాత్రలో విశ్వక్ సేన్ నటించారు. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రానికి క్రౌడ్ ఫండ్ చేశారు. వి సెల్యులాయిడ్ సమర్పిస్తుంది. హారిక పెడాడ, మహ్మద్ సమద్ ముఖ్య తారాగణం. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ విశ్వనాథ్ రెడ్డి, రాంపీ నందిగాం అందిస్తున్నారు. నరేష్ కుమారన్ మ్యూజిక్. విద్యాధర్ కాగిత, ప్రత్యూష్ వత్యం స్క్రీన్ ప్లే సమకూరుస్తున్నారు.



## దేవర పై జాన్వి హింట్

బాలీవుడ్ ట్రెండింగ్ బ్యూటిఫుల్ హీరోయిన్ జాన్వి కపూర్ కెరీర్ మలుపు తిరిగే దశ ప్రారంభమైంది. ఆమె జూనియర్ ఎన్టీఆర్ దేవర సినిమాలో కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా అమ్మడికి చాలా ప్రత్యేకమైనదే. ఇప్పటివరకు వచ్చిన సినిమాలు ఒక లెక్క అయితే ఇప్పుడు దేవరతో ఆమె అందుకునే ఫలితం మరొక లెక్క అనే విధంగా ఉంది. ఎందుకంటే ఈ సినిమా భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా రూపొందుతోంది. దర్శకుడు కొరటాల శివ మునుపెన్నడు లేని గ్రాంథియర్ కథను ఈ సినిమాలో చూపించబోతున్నాడు. దాదావు 300 కోట్లకు పైగా భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇక సినిమాకు సంబంధించిన అప్డేట్స్ విషయంలో మళ్ళీ ఇటీవల బ్రేకులు పడ్డాయి.

సినిమాను మొదట అనుకున్న ప్లాన్ ప్రకారం ఏప్రిల్ 5వ తేదీన విడుదల చేయాలని అనుకున్నారు. అయితే హఠాత్తుగా మళ్ళీ మధ్యలో బ్రేకులు పడ్డాయి. అంతేకాకుండా సినిమాలో విలన్ పాత్రలో నటిస్తున్న సైఫ్ అలీ ఖాన్ గాయపడ్డాడు. అతను నెలరోజుల వరకు రెస్టు తీసుకోవాల్సిన అవసరం ఉంది. దీంతో సినిమాలోని కొన్ని కీలకమైన సన్నివేశాలు సైఫ్ వచ్చిన తర్వాత షూట్ చేయబోతున్నారు. ఇక సినిమాను అక్టోబర్ 10 న రిలీజ్ చేయనున్నట్లు మరో క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక సినిమా ఎంత ఫినిష్ అయిందన్న విషయంలో మాత్రం చిత్ర నిర్మాత దర్శకుడు ఎవరు కూడా పెద్దగా క్లారిటీ అయితే ఇవ్వలేదు. రీసెంట్ గా హీరోయిన్ జాన్వీ కపూర్ బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒక చిన్న అప్డేట్ అయితే ఇచ్చింది. సినిమా షూటింగ్ కొనసాగుతోంది అని అలాగే సినిమాలోని సాంగ్స్ కూడా షూటింగ్ చేయాల్సి ఉంది అని వివరణ ఇచ్చింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044